TARAJYOTHI TELUGU DAILY

# తారాజ్యోతి

తెలుగుదిన పత్రిక

చీఫ్ ఎడిటర్ : డాక్టర్ జె.బి.ఎల్

గురువారం, సెప్టెంబర్ 03, 2026 | సంపుటి - 20 | సంచిక 335 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ



న్యూఢిల్లీ : రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ భేటీ అయ్యారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమావే శంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ మర్యాద పూర్వకంగా రాష్ట్రపతిని కలిసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను నితిన్ నబిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

తరువాయి 2లో



## పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీరు

**ఏరియల్ వ్యూ ద్వారా పోలవరం ఎడమ కాల్వ పరిశీలన**

**జలహారతి ఇచ్చి నీరు విడుదల చేసిన చంద్రబాబు**

అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేటలో పర్యటించారు. ఏరియల్ వ్యూ ద్వారా పోలవరం ఎడమ కాల్వను పరిశీలించి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను విడుదల చేసి జలహారతి ఇచ్చారు. ముఖ్యమంత్రికి సంప్రదాయ కోలాటంతో స్వాగతం పలికారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు నీరు ఇస్తున్నందుకు సూచికగా పాయకరావుపేట వద్ద

## వైఎస్ వర్ధంతి సందర్భంగా నివాళులు

**తండ్రితో అనుబంధం తలచుకుంటూ జగన్ భావోద్వేగ పోస్ట్**



అమరావతి : డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా.. తెలుగు రాష్ట్రాల్లో ఆయన అభిమానులు, పలువురు నేతలు ఆయన్ని స్మరించుకున్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగ సందేశాన్ని పోస్టు చేశారు. 'మిస్ యూ ఆల్వేస్, డాడ్! యూ విల్ ఫరెవర్ బీ మై ఇన్‌స్పిరేషన్' అంటూ తండ్రిని తలచుకున్నారు. వైఎస్సార్ తనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని జగన్ పేర్కొన్నారు. తండ్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ.. ఆయన జ్ఞాపకాలను స్మరించారు. అంతకు ముందు.. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ జగన్ కుటుంబ సభ్యులతో, పార్టీ కేడర్‌తో కలిసి నివాళు లర్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి

తరువాయి 2లో



## ఇన్వెస్ట్ తెలంగాణలో
## రక్షణ ఎక్స్‌పో ప్రారంభించండి

**కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం రేవంత్ వినతి**

న్యూఢిల్లీ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పో - 2026ను ప్రారంభించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రక్షణ శాఖ మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వీరు చర్చించారు. రక్షణ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సుతో పాటు ప్రతిష్టాత్మక ఎయిర్ షో, పారిశ్రామిక ప్రదర్శన, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించ నున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ÷శివ్యాప్తంగా రక్షణ రంగంలోని పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు పాల్గొనే రక్షణ ఎక్స్‌పోకు హాజరై మార్గనిర్దేశర చేస్తే, వారికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని రాజ్‌నాథ్‌సింగ్‌తో సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే రక్షణ ఎక్స్‌పో - 2026కు స్వాగతం పలికేందుకు తమ ప్రభుత్వం ఎదురుచూస్తోందని అన్నారు. రక్షణ ఎక్స్‌పో-2026ను అంతర్జాతీయ ప్రమాణాలతో విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ సీఎం విజ్ఞప్తి చేశారు.

తరువాయి 2లో

## నాపై చర్యలుతీసుకునే ముందు
## రేవంత్ సంగతి చూడండి

**పదేళ్ళు నేనే ముఖ్యమంత్రి అని ఎలా అంటారు**

**రెడ్లకో న్యాయం..బిసిలకో న్యాయమా**

**ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలతో కొండా సురేఖ భేటీ**

**మీడియా ముందు సంచల వ్యాఖ్యలు**



హైదరాబాద్ : నాపై చర్యలు తీసుకునే ముందు సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌పై సురేఖ డైరెక్ట్ అటాక్ చేశారు. ఢిల్లీలో హైకమాండ్‌ను కలిసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదేళ్ల సీఎం అని తనే చెప్పుకుంటున్నాడు. అది ఎంత వరకు సమంజసమన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో ఇతర శాఖ మంత్రులపై అనేక ఆరోపణలు ఉన్నాయి. సీఎంపై మంత్రులు, నేతలు కూడా తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు తనని రాజీనామా చేయమని, మరొకటిగాని నాకు ఎవరు చెప్పలేదు. హైకమాండ్‌కు రాతపూర్వకంగా అన్ని వివరాలు తెలియజేశానని తెలిపారు. నా బిడ్డ మాట్లాడితే నాకెందుకు శిక్ష వేస్తారు. రెడ్లలో ఎంతో మంది అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారిపై ఎందుకు చర్యలు తీసుకోరని ప్రశ్నించారు.

2లో

## అంతుచిక్కని ప్రకృతి విలయం

**1127కి చేరిన వరద మృతుల సంఖ్య**

**4858 మంది కోసం ఇంకా గాలింపు**

**డీఎన్‌ఏ టెస్టుల ద్వారా శవాల గుర్తింపు**

న్యూఢిల్లీ : ప్రళయంలా విరుచుకుపడిన వరదలతో నేపాల్‌లో మరణమృదంగం కొనసాగుతోంది. ఊహించని విధంగా సంభవించిన ప్రకృతి విలయానికి అక్కడి ప్రజలు వేల సంఖ్యలో ప్రాణాలు వదిలారు. తాజా లెక్కల ప్రకారం వరద మృతుల సంఖ్య 1127కి చేరిందని అక్కడి అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇప్పటి వరకూ ఆచూకి దొరకని వారి సంఖ్య కూడా సుమారు 5 వేల మందిపైగా ఉంటుందని అంచనా వేశారు.

తరువాయి 2లో

## కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశాం



**రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉన్న అభివృద్ధి వైపుకు**

**అప్పుల భారం ఉన్నప్పటికీ ముందుకు వెళుతున్నాం**

**వెయ్యి రోజుల పాలన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్ : తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ,

2లో



## తెలంగాణ చరిత్రను తుడిచేస్తున్నారు

**కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్‌పై బీజేపీ ఫైర్..!**

**సెప్టెంబర్ 17ను పాఠ్యపుస్తకాల్లో చేర్చుతాం**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**

హైదరాబాద్ : కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ మూడు పార్టీలు కలిసి హైదరాబాద్, తెలంగాణ అస్తిత్వాన్ని, నిజాం వ్యతిరేక పోరాట చరిత్రను తుడిచివేసే ప్రయత్నం చేస్తున్నాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా పరకాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఉన్నంతకాలం తెలంగాణ ప్రజలకు పోరాట చరిత్రను వివరిస్తూనే ఉంటామని.. తాము అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17 గొప్పతనాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చుతామని ప్రకటించారు.

తరువాయి 2లో



## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

**మరింత ముదురుతున్న యుద్ధ వాతావరణం**

**అమెరికా, ఇరాన్‌ల మధ్య పరస్పర దాడులు**

**పెళ్లి వేడుకపై అమెరికా క్షిపణి దాడి**

**ఐదుగురు మృతి, 50 మందికి గాయాలు**

**ప్రతీకార దాడులకు దిగిన ఇరాన్ సైన్యం**

**ప్రతీకారం తీర్చుకుంటాం..**

**అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్!**

## కాంగ్రెస్ ప్రభుత్వం
## అన్నిరంగాల్లో విఫలం



**ఎటు చూసినా విధ్వంసం, వికృతం**

**జలద్రోహం చేస్తున్న జలగల పాలన**

**అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో**

**భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు**

**వెయ్యిరోజుల్లో 4.50లక్షల కోట్ల అప్పులు**

**రుణమాఫీ, పెన్షన్లు, ఉద్యోగాలు అన్నీ మోసపూరిత హామీలే**

**కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల పాలనపై బిఆర్ఎస్ ఛార్జ్‌షీట్**

**సిఎం రేవంత్ పాలనపై నిప్పులు కక్కిన కెటిఆర్**

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది.

తరువాయి 2లో

## రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ

ఈరోజు నేను గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారిని మర్యాదపూర్వకంగా కలిశాను. యన సౌమ్య స్వభావం, దేశానికి చేసిన అచంచలమైన సేవ మనకు ఎంతో నేర్పుతాయి. ఆయన మార్గదర్శనం మన దేశం, సమాజం యొక్క ఉన్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి మనకు నూతన శక్తిని, స్ఫూర్తిని ఇస్తుంది.' అని నితిన్ నబిన్ రాసుకొచ్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

వైఎస్ రాజశేఖరరెడ్డి. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన ఆయన.. ప్రజల మనసుల్లో 'వైఎస్సార్'ను చిరస్థాయిగా నిలబెట్టింది. అయితే 2009 సెప్టెంబర్ 2న జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన కన్నుమూశారు. ఆయన మృతికి నేటితో పదిహేడేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా వైఎస్సార్‌ను స్మరించుకుంటూ తెలుగు రాష్ట్రాల్లో నివాళులర్పిస్తున్నారు. ఇటు వైఎస్సార్ వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఆయన అడుగుజాడల్లోనే సంక్షేమానికి పెద్దపీట వేశారు. తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ఏపీకి ముఖ్యమంత్రిగా పేదలు, మహిళలు, రైతులు, విద్యార్థులు, వివిధ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు.

## నాపై చర్యలు తీసుకునే ముందు రేవంత్ సంగతి చూడండి

బీసీకి ఒక న్యాయం ఇతర సామాజిక వర్గాలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. అంతా సద్దుమణిగింది అనుకునే తరుణంలో సురేఖ వ్యాఖ్యల అంతరార్థం ఏటంటనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతున్నది. ఢిల్లీలో రాజీ మంత్రం బెడిసికొట్టడం వల్లే ఆమె ఇలా మాట్లాడుతుందే మోనని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు. మరోవైపు సురేఖపై అధిష్ఠానానికి సీఎం నివేదికను అందజేశారు. సాధ్యమైనంత త్వరగా ఆమె చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. ఈరోజే కొండా సరేఖపై హైకమాండ్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపురావడంతో ఢిల్లీకి వెళ్లిన మంత్రి కొండా సురేఖ.. పలువురు పార్టీ పెద్దలతో భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మంత్రి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సురేఖ మాట్లాడుతూ.. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశానని.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఇంకా మాట్లాడలేదని అన్నారు. అధిష్ఠానం ఏం చేస్తుందో వేచిచూస్తున్నట్లు తెలిపారు. రాజీనామా చేయాలని తనను కోరలేదని చెప్పారు. బీసీ అయిన తనకు ఒక న్యాయం.. ఇతర సామాజికవర్గాలకు మరో న్యాయం పాటిస్తారా అని కొండా సురేఖ ప్రశ్నించారు. కేబినెట్‌లో ఉన్న ఇతర సామాజికవర్గాల నేతలపై పెద్దఎత్తున అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. వాటన్నింటికీ ఏం సమాధానం చెబుతారని.. ఎలాంటి చర్యలు తీసుకుంటారని అడిగారు. అన్ని అంశాలపై ఇప్పటికే ఖర్గే, రాహుల్, ప్రియాంక సహా అధిష్ఠాన పెద్దలందరికీ రాతపూర్వకంగా తెలియజేసినట్లు చెప్పారు. సీఎం రేవంత్‌పై అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పదేళ్లు తానే సీఎం అని రేవంత్ ఎలా చెబుతారని ప్రశ్నించారు. అన్ని విషయాలనూ పరిగణనలోకి తీసుకోవాలని ఖర్గేకు చెప్పినట్లు మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

టెహ్రాన్ : పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. అమెరికా దాడులతో మళ్లీ అనిశ్చితి ఏర్పడింది. మంగళవారం రాత్రి అమెరికా దాడులు చేయడంతో ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇందుకు సంబంధించి ఇరాన్ మీడియాలో పలు కథనాలు వెలువడ్డాయి. ఇరాక్, జోర్డాన్‌పై ఇరాన్ ప్రత్యేక సైనిక దళం ఐఆర్‌జీసీ దాడి చేసింది. కువైత్, బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించాయి. సిరిక్ ప్రాంతంలో అమెరికా దాడి వల్ల ఓ పెళ్లింట విషాదం సంభవించిందని ఇరాన్ మీడియా పేర్కొంది. ఓ చిన్నారి సహా నలుగురు మృతి చెందారని, 50 మంది గాయపడ్డారని తెలిపింది. ఈ ఉదంతంపై ఇరాన్ సుప్రీం లీడర్ మండిపడ్డారు. యూఎస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. యూఎస్‌కు తమ సైన్యం మర్చిపోలేని గుణపాఠం చెబుతుందని ఐఆర్‌జీసీ ప్రతినిధి హుస్సేన్ మొహబి పేర్కొన్నారు. ఈ దాడులు ఎందుకు చేశామా? అని చింతించేలా చేస్తామని హెచ్చరించారు. అయితే, హోర్ముజ్‌లో కమర్షియల్ నౌకలపై ఇరాన్ దాడి చేసే ప్రయత్నం చేయడంతోనే తాము దాడులు చేయాల్సి వచ్చిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకూ దాడులు కొనసాగాయని పేర్కొంది. ఇక తమ భూభాగం వైపు వస్తున్న 13 బాలిస్టిక్ మిసైల్స్‌ను మార్గమధ్యంలోనే ధ్వంసం చేశామని జోర్డాన్ మిలిటరీ పేర్కొంది. మరో మూడు మిసైల్స్ నిర్మానుష్య ప్రాంతంలో కూలిపోయాయని తెలిపింది. ఇరాన్ దాడుల వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పింది. బుధవారం ఉదయం ఇరాన్ ప్రయోగించిన పలు మిసైల్స్‌ను అడ్డుకున్నామని మరో ప్రకటనలో కువైట్ తెలిపింది. బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించినట్టు తెలిసింది. అమెరికా దాడుల్లో చిన్నారి మరణించినట్టు ఇరాన్ మీడియాలో వార్తలు రావడంపై యూఎస్ సెంట్‌కామ్ ప్రతినిధి స్పందించారు. ఇరాన్ దళాల లాగా తాము సామాన్య పౌరులను ఏనాడు టా÷-గ్గ్÷ట్ చేయలేదని స్పష్టం చేశారు. దక్షిణ ఇరాన్‌లోని సిరిక్ కౌంటీలో ఉన్న కుహెస్తక్ నగరంలో ఘోరం జరిగింది. ఒక నివాస గృహంలో జరుగుతున్న పెళ్లి వేడుకపై అమెరికా సేనలు క్షిపణితో దాడి చేశాయి. ఈ భయంకరమైన దాడిలో ఒక చిన్నారి సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని, 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని ఇరాన్ రెడ్ క్రెసెంట్ ప్రకటించింది. ఈ దారుణ ఘటనపై ఇరాన్ తీవ్రస్థాయిలో మండిపడింది. ఇదొక అత్యంత క్రూరమైన నేరమని అభివర్ణించింది. అమెరికా చేసిన ఈ దారుణ కాండకు కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. అమాయకులైన పౌరులపై జరుగుతున్న ఈ దాడులను చూస్తూ అంతర్జాతీయ సమాజం మౌనం వహించడం అత్యంత ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మౌనంగా ఉన్న దేశాలు రేపు తమ వంతు వచ్చినప్పుడు తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని బఘాయి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ళ్లి జరుగుతున్న ఇల్లు అమెరికా క్షిపణి శకలాలు తగలడంతో పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను ఇరాన్ ప్రభుత్వ మీడియా విడుదల చేసింది. ఇల్లంతా శిథిలాల మయంగా మారిన ఆ వీడియోలు అందరినీ కలచివేస్తున్నాయి. అయితే సిరిక్ కౌంటీలో ఏ లక్ష్యాన్ని ఛేదించేందుకు అమెరికా ఈ దాడి చేసిందనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. పెళ్లి వేడుకపై జరిగిన ఈ దాడికి సంబంధించి అమెరికా ప్రభుత్వం గానీ, సైన్యం గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అమాయకుల ప్రాణాలు తీసిన అమెరికాపై ఇరాన్ ఇప్పటికే ప్రతీకార దాడులు ప్రారంభించింది. జోర్డాన్, కువైట్, బహ్రెయిన్, ఇరాక్ దేశాల్లో ఉన్న అమెరికా అనుబంధ సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ బలగాలు క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. హోర్ముజ్ జలసంధి సమీపంలో, దక్షిణ ఇరాన్ పరిసరాల్లో భారీ పేలుళ్లు సంభవించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. కొన్ని నెలలుగా అమెరికా, ఇరాన్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న తాజా పరిస్థితులు పశ్చిమాసియాలో మరింత ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. అమెరికా దాడులకు ఎట్టి పరిస్థితుల్లోనూ దీటుగా బదులిస్తామని ఇరాన్ పదేపదే హెచ్చరిస్తోంది. మరోవైపు ఇరాన్ గనక మరిన్ని దాడులకు పాల్పడితే తీవ్రమైన సైనిక చర్యలు తప్పవని వాషింగ్టన్ కౌంటర్ వార్నింగ్ ఇస్తోంది. ఈ పరిణామాలు భవిష్యత్తులో పెను యుద్ధానికి దారితీసే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఇన్వెస్ట్ తెలంగాణలో రక్షణ ఎక్స్‌పో ప్రారంభించండి

ఎయిర్‌షో నిర్వహణకు అవసరమైన గగనతల అనుమతులు ఇవ్వడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు ఈ ప్రదర్శనలో పాల్గొనేలా సహకరించాలని ఆయనను కోరారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనకు కూడా సహకరించాలన్నారు. భూ, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ప్రదర్శనలో ఏర్పాటు చేయాలని, త్రివిధ దళాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్ కోరారు. హెచ్ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, ఎండీఎల్ తదితర రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, డీఆర్‌డీవో ప్రయోగశాలలు రక్షణ ఎక్స్‌పోలో విస్తృతంగా పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. విదేశీ రక్షణ శాఖ ప్రతినిధులు, ద్వైపాక్షిక రక్షణ ప్రతినిధి బృందాలు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రముఖులతో సమావేశాలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాలు భూసేకరణ చేపట్టిందని రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. రక్షణ శాఖ మొత్తం1,500 ఎకరాలు కోరిందని.. మరో 750 ఎకరాలు సేకరించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో డీఆర్‌డీఎల్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇప్పటికే టీజీఐఐసీ అంగీకరించిందని రక్షణ శాఖ మంత్రికి రేవంత్ రెడ్డి వివరించారు. ఎకరానికి కాకుండా మొత్తం భూమికి సంవత్సరానికి కేవలం రూ.1 నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాలకు ఈ భూమిని కేటాయించనున్నట్లు వివరించారు. అవసరమైతే దానిని మరో రెండుసార్లు లీజు పొడిగించుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, ఎంపీలు ఎం. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్) హర్కార వేణుగోపాల్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

బుధవారం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల దగా పాలనపై హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్‌లో షార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో. పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది. కాంగ్రెస్ అసమర్థత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్ట్రామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేసింది. రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ.20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే.. 70శాతం మంది రైతులకు కుచ్చుటోపీ పెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో దిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు. రైతుబంధు బంద్ అయ్యింది.. రాహుల్ బంధు మొదలైంది. గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే మిమ్మల్ని వదిలిపెట్టం. కాళేశ్వరం మీద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు. కానీ, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెండర్ పేరిట.. జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు. దిల్లీలో రాహుల్ జెన్ జీని వెంటపెట్టుకొని.. ప్రజాస్వామ్యమని కొటేషన్లు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం నిరుద్యోగులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంగిలి విస్తరాకుల దగ్గర కుక్కలు కొట్టుకున్నట్లు.. రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకున్నారు. ప్రజా పాలన కాదు వెయ్యి రోజుల శని పాలన అన్నారు. వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్వచించరు. జల ద్రోహం చేస్తున్న జలగల పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు చంచాగిరి చేస్తూ గురువుగారికి దక్షిణగా కృష్ణా, గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. అందాల పోటీలకు పెట్టిన ఖర్చులో పదో వంతు ఖర్చు చేస్తే కాఫర్ డ్యాం కట్టి నీళ్లు ఇయ్యొచ్చని ఇంజిర్లు చెప్పారు. వారికి బెల్టు ట్రీట్‌మెంట్ ఉంటుందని భయపెట్టారన్నారు. ఎస్ఎల్‌బీసీ కుప్పకూల్చినా, చెక్కు డ్యాంలు కూలినా బీజేపీ, ఎన్‌డీఎస్ఏ నోరు తెరువదు. జీఆర్ఎంబీలో తెలంగాణ ప్రాజెక్టులు రద్దు చేయాలని ఎజెండా పెడితే పారిపోతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు మోచేయి నీళ్లు తాగే అధికారి ఆదిత్య నాద్ దాస్ ను సలహాదా రుగా పెడితే తెలంగాణకు నీళ్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూములను కొల్లగొడుతున్నారు. రూ.50 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని రూ.20 కోట్లతో ముగించారని మండిపడ్డారు. నీళ్లు అడిగితే కోసి రక్తం చల్లమన్నారు. యూరియా అడిగిన రైతులపై లాఠీ చార్జి చేశారు. కాళేశ్వరంపై కక్ష రైతన్నకు శిక్ష, మోటర్లుకు మీటర్లు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు బందు అయింది. రాహుల్ బంధ్ చాలయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగున్నర కోట్ల అప్పు చేశారు. రియల్ ఎస్టేట్ కుప్ప కూలింది. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడున్నది అచ్చ కాంగ్రెస్ కాదు, పచ్చ కాంగ్రెస్ కాదు, లుచ్చ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో అసలైన కాంగ్రెస్ లేదని తెలంగాణ సమాజాం అనుకుంటుందన్నారు. మొదటి నుంచి వారికి కాకుండా మధ్యలో వచ్చిన వారికి అందలం ఎక్కించార న్నారు. పార్టీ కోసం పని చేసిన వారిని విస్మరించారన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్శించారు.

## తెలంగాణ చరిత్రను తుడిచేస్తున్నారు

హనుమకొండ జిల్లా పరకాలలో తెలంగాణ విమోచన దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరకాలలోని అమరధామం వద్ద రామచందర్ రావు అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల ప్రారంభంలో పరకాల అమరధామం వద్ద నివాళు లర్పించే అవకాశం రావడం తనకు గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. 1947లో ఇదే రోజున ఇదే ప్రాంతంలో దక్షిణాది జలియన్ వాలా బాగ్ గా చెప్పుకునే ఘటన చోటుచేసుకుందని రామచందర్ రావు పేర్కొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు గ్రామస్తులు సమావేశమైన సమయంలో రజాకారులు, నిజాం పోలీసులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారని.. ఈ ఘటనలో 22 మంది మరణించగా, పలువురు గాయపడ్డారని తెలిపారు. తెలంగాణ పోరాట చరిత్రలో కీలకమైన ఈ ఘటనను కొన్ని రాజకీయ పార్టీలు ఉద్దేశపూర్వకంగా విస్మరించాయని ఆయన ఆరోపించారు. అమరవీరుల త్యాగాలను చరిత్ర నుంచి ఎవరూ చెరిపివేయలేరని రామచందర్ రావు అన్నారు. త్రివర్ణ పతాకం కోసం వారు ప్రదర్శించిన ధైర్యం, చేసిన త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. నిజాం వ్యతిరేక పోరాటానికి ప్రేరణ ఇచ్చిన వందేమాతరం గీతాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానపరుస్తోందని విమర్శించారు. సెప్టెంబర్ 17న తెలంగాణలోని ప్రతి గ్రామంలో విద్యార్థులు, యువత, ప్రజలు వందేమాతరం గీతాన్ని ఆలపించాలని పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా ఎందుకు నిర్వహించడం లేదని రామచందర్ రావు ప్రశ్నించారు. మజ్లిస్ పార్టీకి భయపడే కారణంగానే ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం లేదని ఆరోపించారు. ఇది కేవలం ఒక రాజకీయ అంశం కాదని.. తెలంగాణ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో పాటు, తెలంగాణ పోరాట చరిత్రకు సంబంధించిన అంశాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చుతామని స్పష్టం చేశారు.

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

టెహ్రాన్ : పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. అమెరికా దాడులతో మళ్లీ అనిశ్చితి ఏర్పడింది. మంగళవారం రాత్రి అమెరికా దాడులు చేయడంతో ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇందుకు సంబంధించి ఇరాన్ మీడియాలో పలు కథనాలు వెలువడ్డాయి. ఇరాక్, జోర్డాన్‌పై ఇరాన్ ప్రత్యేక సైనిక దళం ఐఆర్‌జీసీ దాడి చేసింది. కువైత్, బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించాయి. సిరిక్ ప్రాంతంలో అమెరికా దాడి వల్ల ఓ పెళ్లింట విషాదం సంభవించిందని ఇరాన్ మీడియా పేర్కొంది. ఓ చిన్నారి సహా నలుగురు మృతి చెందారని, 50 మంది గాయపడ్డారని తెలిపింది. ఈ ఉదంతంపై ఇరాన్ సుప్రీం లీడర్ మండిపడ్డారు. యూఎస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. యూఎస్‌కు తమ సైన్యం మర్చిపోలేని గుణపాఠం చెబుతుందని ఐఆర్‌జీసీ ప్రతినిధి హుస్సేన్ మొహబి పేర్కొన్నారు. ఈ దాడులు ఎందుకు చేశామా? అని చింతించేలా చేస్తామని హెచ్చరించారు. అయితే, హోర్ముజ్‌లో కమర్షియల్ నౌకలపై ఇరాన్ దాడి చేసే ప్రయత్నం చేయడంతోనే తాము దాడులు చేయాల్సి వచ్చిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకూ దాడులు కొనసాగాయని పేర్కొంది. ఇక తమ భూభాగం వైపు వస్తున్న 13 బాలిస్టిక్ మిసైల్స్‌ను మార్గమధ్యంలోనే ధ్వంసం చేశామని జోర్డాన్ మిలిటరీ పేర్కొంది. మరో మూడు మిసైల్స్ నిర్మానుష్య ప్రాంతంలో కూలిపోయాయని తెలిపింది. ఇరాన్ దాడుల వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పింది. బుధవారం ఉదయం ఇరాన్ ప్రయోగించిన పలు మిసైల్స్‌ను అడ్డుకున్నామని మరో ప్రకటనలో కువైట్ తెలిపింది. బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించినట్టు తెలిసింది. అమెరికా దాడుల్లో చిన్నారి మరణించినట్టు ఇరాన్ మీడియాలో వార్తలు రావడంపై యూఎస్ సెంట్‌కామ్ ప్రతినిధి స్పందించారు. ఇరాన్ దళాల లాగా తాము సామాన్య పౌరులను ఏనాడు టా÷-గ్గ్÷ట్ చేయలేదని స్పష్టం చేశారు. దక్షిణ ఇరాన్‌లోని సిరిక్ కౌంటీలో ఉన్న కుహెస్తక్ నగరంలో ఘోరం జరిగింది. ఒక నివాస గృహంలో జరుగుతున్న పెళ్లి వేడుకపై అమెరికా సేనలు క్షిపణితో దాడి చేశాయి. ఈ భయంకరమైన దాడిలో ఒక చిన్నారి సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని, 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని ఇరాన్ రెడ్ క్రెసెంట్ ప్రకటించింది. ఈ దారుణ ఘటనపై ఇరాన్ తీవ్రస్థాయిలో మండిపడింది. ఇదొక అత్యంత క్రూరమైన నేరమని అభివర్ణించింది. అమెరికా చేసిన ఈ దారుణ కాండకు కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. అమాయకులైన పౌరులపై జరుగుతున్న ఈ దాడులను చూస్తూ అంతర్జాతీయ సమాజం మౌనం వహించడం అత్యంత ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మౌనంగా ఉన్న దేశాలు రేపు తమ వంతు వచ్చినప్పుడు తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని బఘాయి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ళ్లి జరుగుతున్న ఇల్లు అమెరికా క్షిపణి శకలాలు తగలడంతో పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను ఇరాన్ ప్రభుత్వ మీడియా విడుదల చేసింది. ఇల్లంతా శిథిలాల మయంగా మారిన ఆ వీడియోలు అందరినీ కలచివేస్తున్నాయి. అయితే సిరిక్ కౌంటీలో ఏ లక్ష్యాన్ని ఛేదించేందుకు అమెరికా ఈ దాడి చేసిందనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. పెళ్లి వేడుకపై జరిగిన ఈ దాడికి సంబంధించి అమెరికా ప్రభుత్వం గానీ, సైన్యం గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అమాయకుల ప్రాణాలు తీసిన అమెరికాపై ఇరాన్ ఇప్పటికే ప్రతీకార దాడులు ప్రారంభించింది. జోర్డాన్, కువైట్, బహ్రెయిన్, ఇరాక్ దేశాల్లో ఉన్న అమెరికా అనుబంధ సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ బలగాలు క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. హోర్ముజ్ జలసంధి సమీపంలో, దక్షిణ ఇరాన్ పరిసరాల్లో భారీ పేలుళ్లు సంభవించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. కొన్ని నెలలుగా అమెరికా, ఇరాన్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న తాజా పరిస్థితులు పశ్చిమాసియాలో మరింత ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. అమెరికా దాడులకు ఎట్టి పరిస్థితుల్లోనూ దీటుగా బదులిస్తామని ఇరాన్ పదేపదే హెచ్చరిస్తోంది. మరోవైపు ఇరాన్ గనక మరిన్ని దాడులకు పాల్పడితే తీవ్రమైన సైనిక చర్యలు తప్పవని వాషింగ్టన్ కౌంటర్ వార్నింగ్ ఇస్తోంది. ఈ పరిణామాలు భవిష్యత్తులో పెను యుద్ధానికి దారితీసే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఉక్రెయిన్‌పై దాడిలో జగిత్యాల వాసి మృతి

జగిత్యాల : ఉక్రెయిన్‌పై రష్యా చేసిన భారీ దాడిలో జగిత్యాల జిల్లా హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్‌గౌడ్(42) మృతి చెందాడు. మంగళవారం ఉదయం తాను నివాసం ఉంటున్న గది నుంచి బయటకు వచ్చిన సమయంలోనే ఈ దాడి జరగడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు విడి చాడు. స్వగ్రామంలో సెంట్రింగ్ పని చేసిన సుదర్శన్‌గౌడ్ నాలుగు నెలల క్రితమే ఉపాధి నిమిత్తం ఉక్రెయిన్ వెళ్లాడు. మంగళవారం తెల్లవారుజామున కీవ్ సహా పలు ప్రాంతాలపై క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో 12 మంది ప్రాణాలు కోల్పోయారు.. కాగా సుదర్శన్‌గౌడ్‌తో పాటు ఉక్రెయిన్‌లో ఉంటున్న తాటిపెల్లి గ్రామానికి చెందిన వేణు ద్వారా ఈ ఘటన గురించి మృతుడి కుటుంబసభ్యులకు తెలిసింది.

## పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీరు

శిలాఫలకాన్ని సీఎం ఆవిష్కరించారు. కూటమి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శిలాఫలకం వద్ద సీఎం చంద్రబాబు ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎడమ కాలువ నుంచి అనకాపల్లి జిల్లా వరకూ వచ్చిన గోదావరి జలాలకు ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు చేశారు. పాయకరావుపేట వద్ద పోలవరం ఎడమ కాలువ క్రాస్ రెగ్యులేటర్ నుంచి గోదావరి జలాలను ఉత్తరాంధ్ర జిల్లాలకు విడుదల చేశారు. ఎడమ కాల్వ ద్వారా వదిలే నీటితో నాలుగు జిల్లాల పరిధిలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు ఇచ్చేలా ఏపీ ప్రభుత్వం ప్రణాళిక రచించింది.

## అంతుచిక్కని ప్రకృతి విలయం

నేపాల్ వరదల్లో ఒక్క చిత్వాన్ జిల్లాలోనే అత్యధికంగా అంటే 348 మంది మృతదేహాలను వెలికితీశారు సహాయక బృందాలు. వారితో పాటు మరో 6,541 మందిని ప్రాణాలతో కాపాడి సురక్షిత ప్రదేశాలకు తరలించాయి రెస్క్యూ టీమ్స్. నేపాల్‌లో వరదలతో ఏర్పడిన విధ్వంసానికి సంబంధించిన చేదుజ్ఞాపకాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. మొదట వెయ్యి మంది వరకు గల్లంతైనట్లుగా భావించిన అధికారులు ..ఇప్పుడు వరదల్లో చిక్కుకొని, గల్లంతైన వారిలో చనిపోయిన వారి సంఖ్యే 12 వందలకు చేరుకుంటోంది. 1127 మంది చనిపోయినట్లుగా నేపాల్ పోలీస్ వర్గాలు అధికారికంగా ప్రకటించాయి. ఇక వరదల్లో గల్లంతై, బురదల్లో చిక్కుకుపోయిన వాళ్ల సంఖ్య కూడా 4858 మంది వరకు ఉన్నారని అక్కడి జనాభా లెక్కల ప్రకారం తెలుస్తోంది. మరీ ముఖ్యంగా చిత్వాన్ జిల్లాలోనే అత్యధిక సంఖ్యలో మృతదేహాలను వెలికి తీశారు. గత వారం రోజులకుపైగా కొనసాగుతున్న సహాయకచర్యల్లో భాగంగా ఇప్పటి వరకు 348 మృతదేహాలను వెలికితీశారు. నవల్‌పరాసి ఈస్ట్‌లో 217, నవల్‌పరాసి వెస్ట్‌లో 190, నువాకోట్‌లో 155 మంది ప్రాణాలు కోల్పోయారు. ధాడింగ్, గోర్ఖా, రసువా, తనాహుల జిల్లాల్లో కూడా చనిపోయిన వారి సంఖ్యలో వందల్లోనే ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఇక నేపాల్ వరదల్లో చిక్కుకున్న వారు, గల్లంతైన వారితో పాటు తీవ్రంగా గాయాలపాలైన వాళ్ల కోసం కోసం రెస్క్యూ బృందాలు విస్తృతంగా శ్రమిస్తున్నాయి. 7,912 మంది పోలీసు సిబ్బంది వరదలు సంభవించిన 4 జిల్లాల్లో 6,541 మందిని రెస్క్యూ టీమ్‌లు సురక్షితంగా రక్షించాయి. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో కేవలం 95 మృతదేహాలను మాత్రమే కుటుంబ సభ్యులు గుర్తించి తీసుకెళ్లారని నేపాల్ ప్రధాని బాలెన్ షా తెలిపారు. గుర్తు పట్టలేని విధంగా ఉన్న శవాలకు డీఎన్ఏ నమూనాలు సేకరించి భద్రపరుస్తున్నట్లు పేర్కొన్నారు. నేపాల్‌లో సంభవించిన వరదలు ఆకస్మిక వరదలు మాత్రమే కాదని రాకాసి వరదలుగా చూస్తున్నారు అక్కడి ప్రజలు.

## కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశాం

వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8.21 లక్షల కోట్లకు పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు. కేటీఆర్ హద్దులు మీరి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సంస్కారహీనంగా మాట్లాడితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో కొల్లగొట్టిన భూములు, ఆస్తులపై విచారణ జరుగుతోందని, 22ఏ భూములపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిజమైన ప్రతిపక్ష హోదాకు కేసీఆర్ పూర్తిగా అనర్హుడని విమర్శించారు.

## తెలంగాణ విమానాశ్రాయాలను త్వరగా పూర్తి చేయండి

### కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం రేవంత్ భేటీ

న్యూఢిల్లీ : తెలంగాణలో ఆదిలాబాద్, మామూనురు (వరంగల్) విమానాశ్రయాల పనులు వేగవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో.. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని పౌర విమానయాన శాఖ కార్యాలయం రాజీవ్ గాంధీ భవన్‌లో బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. మామూనురు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను పూర్తి చేసి ఇచ్చామని కేంద్రమంత్రికి.. సీఎం రేవంత్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్, ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) వసతులు ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.ఆదిలాబాద్‌లో రన్ వే ఫైలైజ్‌కు సంబంధించి రక్షణ, పౌర విమానయన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ టెండర్లను రెండు వారాల్లో పిలిచి డిసెంబర్ నాటికి ఖరారు చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ వెల్లడించారు.

# కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ భారీ నిరసన

## పేదల ఆరోగ్యమే లక్ష్యం..

**గ్రామాల్లో ఆదిత్య, అమృత హాస్పిటల్స్ ఉచిత వైద్య సేవలు..**

**- మర్రివానిపల్లిలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం.. వందలాది మందికి వైద్య పరీక్షలు, మందులు**






ఇల్లందకుంట సెప్టెంబర్ 2 (ది క్రైమ్ న్యూస్) : పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా జమ్మికుంటలోని ఆదిత్య హాస్పిటల్, అమృత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండలం మర్రివానిపల్లి గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ భరత్ (న్యూరాలజిస్ట్), డాక్టర్ గ్రీష్మ (గైనకాలజిస్ట్) పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు అవసరమైన వైద్య సలహాలు అందించడంతో పాటు ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను కూడా పూర్తిగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సహకరించిన గ్రామ సర్పంచ్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ కదారి పద్మ--నవీన్, వార్డు కౌన్సిలర్లు జుజాటి శ్రీవాణి, ఎడ్ల చిరంజీవి, ఎరుబాటి నాగరాజు, రౌతు రాజేష్, కోడం సంజీవ్, బైరి రవీందర్, ఏనుగు శోభారాణితో పాటు గ్రామ పెద్దలకు ఆదిత్య, అమృత హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ నిర్వహిస్తామని, వివిధ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలను అందించడంలో ఆదిత్య, అమృత హాస్పిటల్స్ యాజమాన్యం ముందుంటుందని మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు.ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా.. వైద్య సేవలను గ్రామాల ముంగిటకు తీసుకెళ్లే దిశగా ఆదిత్య, అమృత హాస్పిటల్స్ చేస్తున్న సేవలను పలువురు అభినందించారు.

## పాత, కొత్త డేటా సిరీస్‌లను పోల్చడం సరికాదు

### కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, : భారతదేశం సాధించిన 7.8 శాతం జీడీపీ వృద్ధి రేటుపై వస్తున్న విమర్శలను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేతలు, మాజీ ఉన్నతాధికారులను లక్ష్యం చేసుకుంటూ ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. గణాంకాల వాస్తవికతను ప్రశ్నించేవారికి సరైన ఉపాధి లేదని, అందుకే వారు టీవీ చర్చా వేదికలపై కూర్చుని కల్పిత వాదనలను తెరపైకి తెస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇటీవల 2026 ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి సంబంధించి భారత జీడీపీ వృద్ధి రేటు 7.8 శాతంగా నమోదైనట్లు అధికారిక గణాంకాలు వెల్లడించాయి. అయితే, ఈ గణాంకాలపై ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్, మాజీ ఆర్థిక కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ వంటి ప్రముఖులు అనుమానాలు వ్యక్తం చేశారు. వృద్ధి రేటుకు అనుగుణంగా ఉద్యోగ కల్పన, పెట్టుబడులు ఎందుకు పెరగడం లేదని రాజన్ ప్రశ్నించగా, ప్రభుత్వం పాత జీడీపీ అంచనాలను సవరించి తగ్గించడం వల్లే ప్రస్తుత వృద్ధి రేటు అధికంగా కనిపిస్తోందని గార్గ్ విశ్లేషించారు. ఈ విమర్శలపై ఢిల్లీలో జరిగిన ఆటోమోటివ్ కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ వార్షిక సదస్సులో పీయూష్ గోయల్ స్పందించారు. విమర్శకులు పాత గణాంకాల సిరీస్‌ను ప్రస్తుత డేటాతో పోలుస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. "యాపిల్స్‌ను యాపిల్స్‌తోనే పోల్చాలన్న కనీస పరిజ్ఞానం కూడా వారికి లోపించింది" అని ఆయన చురకలంటించారు. తమ పదవీకాలాన్ని పూర్తి చేయలేకపోయిన వారే ఇప్పుడు విమర్శలకు దిగుతున్నారంటూ పరోక్షంగా కొందరు మాజీ అధికారులపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం గణాంకాలను సృష్టించదని, వాస్తవాలను ఎప్పటికీ దాచలేమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రతికూల మనస్తత్వం ఉన్నవారు నిజాలను వక్రీకరిస్తూ ప్రజలలో నిరాశను నింపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, 140 కోట్ల మంది భారతీయుల సమష్టి కృషితోనే ఈ రికార్డు స్థాయి వృద్ధి సాధ్యమైందని ఆయన ఉద్ఘాటించారు. ఇదే సమయంలో, బేస్ ఇయర్ మార్పుపై గణాంకాల మంత్రిత్వ శాఖ కూడా స్పష్టతనిచ్చింది. వృద్ధి రేటును కృత్రిమంగా పెంచే ఉద్దేశంతో పాత గణాంకాలను ఉద్దేశపూర్వకంగా తగ్గించలేదని వివరణ ఇచ్చింది.

**'420 హామీలు -- 420 ఫిట్లు' ఫ్లెక్సీతో ఆందోళన..**

**కాంగ్రెస్ బాకీ కార్డుతో ప్రజల్లోకి ప్రచారం**

**- ఆరు గ్యారెంటీలు పచ్చి మోసం..**

**ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్**



హుజూరాబాద్, సెప్టెంబర్ 2 (ది క్రైమ్ న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తైన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో దాదాపు 3,000 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా "420 హామీలు -- 420 ఫిట్లు" అనే భారీ ఫ్లెక్సీని ప్రదర్శించి నిరసన తెలిపారు. అనంతరం లిలి"కాంగ్రెస్ బాకీ కార్డు"లిలిను ప్రజలకు పంపిణీ చేస్తూ ప్రభుత్వం అమలు చేయని హామీలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు దేవాలయాల్లో దేవుడి సాక్షిగా ప్రమాణాలు చేసి ప్రజలకు గ్యారెంటీ కార్డులు అందజేశారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి నేడు దాదాపు వెయ్యి రోజులు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. "వచ్చే నెల.. 100 రోజులు" అంటూ ప్రజలను నమ్మించి ఇప్పుడు మాట తప్పారని ఆరోపించారు.మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, రైతులకు రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డులు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వంటి హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు. ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్న కౌశిక్ రెడ్డి, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నియోజకవర్గవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శ్రీనివాస్, వాల బాలకిషన్ రావు, పోల్నేని సత్యనారాయణ రావు, నైనేని తిరుపతిరావు, పింగిలి రమేష్ పాల్గొన్నారు.వీణవంక మండలం నుంచి ముసిపట్ల తిరుపతి రెడ్డి, నీల కుమారస్వామి, దాసరపు రాధాకృష్ణ, పాల్గొన్నారు.ఇల్లందకుంట మండలం నుంచి సరిగొమ్ముల వెంకటేష్, కందాల కొమురెల్లి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, దంసాని కుమార్, మోటపోతుల అలయ్య, కంది దిలీప్ రెడ్డి, తిప్పారవేని మొగిలి, మసూద్ అహ్మద్ (రఫీ) పాల్గొన్నారు.కమలాపూర్ మండలం నుంచి నైనేని తిరుపతి రావు, పేరాల సంపత్ రావు, యర్రం ఇంద్రసేన రెడ్డి, మరపెల్లి నవీన్ కుమార్, లండిగె లక్ష్మణ్ రావు, తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, ఎమ్మడిశెట్టి శ్రీనివాస్, పెండ్యాల రవీందర్ రెడ్డి, పోరండ్ల కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు. హుజూరాబాద్ మండలం నుంచి ఏడవెల్లి కొండల్ రెడ్డి, పోల్సాని రామారావు, సంగెం ఇలయ్య, ఎరుమల్ల సురేందర్ రెడ్డి, గుడూరి ప్రతాప్ రెడ్డి, తాటికొండ పుల్లాచారి, కట్కూరి మల్లారెడ్డి, మంతెన శ్రీనివాస్ పాల్గొన్నారు. జమ్మికుంట మండలం నుంచి దొడ్డె మమత, పోల్సాని మనోహర్ రావు, పోల్సాని తిరుపతి రావు, పమ్మిడి లింగారావు, మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు. హుజూరాబాద్ మున్సిపాలిటీ నుంచి గందే శ్రీనివాస్, వర్దినేని రవీందర్ రావు, కొలిపాక శ్రీనివాస్, ప్రతాప తిరుమల్ రెడ్డి, పోరెడ్డి శాంతన్ రెడ్డి, ఎం.డి. అంజదుల్లా ఖాన్ పాల్గొన్నారు.జమ్మికుంట మున్సిపాలిటీ నుంచి ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు, ఎం.డి. ముంతాజ్ అలీ (జావేద్), పోడేటి రామస్వామి, పొనగంటి సంపత్, బచ్చు శివశంకర్, పొనగంటి మల్లయ్య, పొనగంటి రాము, బొడ్డుల రవీందర్, జుగురు సదానందం, దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ నుంచి నీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం అనుమతి

**నిజాంసాగర్ ఉన్న ఆయకట్టు కింద రైతుల పంటలను కాపాడేందుకు నీటిని ప్రతి రైతు ఎంతో జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు**



కామారెడ్డి జిల్లా ది క్రైమ్ న్యూస్ (ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని నిజాంసాగర్ మండల నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి ప్రధాన కాలువ ద్వారా వానాకాలం పంటల సాగుకు నీటిని విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు పాల్గొన్న బాన్సువాడ డివిజన్ అధికారి రవీందర్ రెడ్డి.కామారెడ్డి డిసిసి.అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు.ఈసందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ 2026 వర్షాకాలంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల్లో రాష్ట్రంలో సుమారు 36 శాతం వర్షపాతం లోటు ఉన్నప్పటికీ, భగవంతుని దయతో నిజాంసాగర్ క్యాచ్‌మెంట్ ప్రాంతంలో కురిసిన వర్షాలతో ప్రాజెక్టులో నీటి నిల్వలు పెరిగాయి.ప్రస్తుతం నిజాంసాగర్‌లో సుమారు 13.3 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టుల నీటి నిల్వలపై ప్రభుత్వం నిర్వహించిన సమీక్షలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నిజాంసాగర్ కింద ఉన్న ఆయకట్టు రైతుల పంటలను కాపాడేందుకు నీటిని సద్వినియోగంగా పంపిణీ చేయాలని నిర్ణయించారు.చీఫ్ ఇంజనీర్ల కమిటీ, ఇంజనీరింగ్ అధికారులు ఇచ్చిన సిఫార్సుల ఆధారంగా నిజాంసాగర్ నుంచి నీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రాష్ట్రంలో ప్రాజెక్టుల నుంచి వర్షాకాల పంటలకు నీటిని విడుదల చేస్తున్న మొదటి ప్రాజెక్టుగా నిజాంసాగర్ నిలుస్తోంది. నిజాంసాగర్ కింద సుమారు 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ ఆయకట్టు రైతుల పంటలను కాపాడేందుకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా, ప్రణాళికాబద్ధంగా పంపిణీ చేయాలని నిర్ణయించాం.రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొదట 15 రోజుల పాటు నీటిని విడుదల చేసి, అనంతరం పరిస్థితిని బట్టి వారం లేదా పది రోజులు విరామం ఇచ్చి, మళ్లీ నీటిని విడుదల చేస్తూ చివరి పంట వరకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటాం.ప్రస్తుతం నాలుగు రోజులుగా ఎండలు తీవ్రంగా ఉన్నాయి. ఎల్‌నినో ప్రభావం కూడా కొనసాగుతున్న నేపథ్యంలో సెప్టెంబర్‌లోనూ వర్షపాతం లోటు ఉండే అవకాశం ఉందని వాతావరణ హెచ్చరికలు ఉన్నాయి. అందువల్ల అందుబాటులో ఉన్న నీటిని ప్రతి రైతు ఎంతో జాగ్రత్తగా వినియోగించుకోవాలి. పై ఆయకట్టు రైతులు ఎక్కువ నీటిని వినియోగిస్తే కింది ఆయకట్టు రైతులకు నీరు అందదు. అప్పుడు కాలువల్లో ఎక్కువ క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి వస్తుంది. దీంతో నిజాంసాగర్ నీటి నిల్వలు త్వరగా తగ్గిపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి పై ఆయకట్టు, కింది ఆయకట్టు రైతులు పరస్పరం సహకరించుకుంటూ నీటిని పొదుపుగా వాడుకోవాలి. అందరూ సమన్వయంతో వ్యవహరిస్తే అందరి పంటలను కాపాడుకోవచ్చు.బాన్సువాడ, జుక్కల్, బోధన్ నియోజకవర్గాలతో పాటు నిజాంసాగర్ నీటిపై ఆధారపడిన ఆయకట్టు ప్రాంతాల రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రైతుల పంటలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైనంత మేరకు నీటి సరఫరాను కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటాం. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకుని, అధికారులు--రైతులు సమన్వయంతో పనిచేస్తే ఈ వర్షాకాల పంటలను కాపాడుకోవచ్చు.

## ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గేను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నేత అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర్ టౌన్, సెప్టెంబర్2(ది క్రైమ్ న్యూస్)కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. వి. నరేందర్ రెడ్డి ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖార్గే ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం జాతీయ స్థాయిలో అధిష్టానం చేపడుతున్న పలు కార్యక్రమాలను నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌లో కార్యకర్తల్లో కొత్త జోష్‌ను నింపుతున్నాయని ఆయన ఖార్గే కి వివరించారు.అదేవిధంగా, కరీంనగర్ జిల్లాలో పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు తాము నిర్వహిస్తున్న వివిధ ప్రజా సేవా, రాజకీయ కార్యక్రమాలను, పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా ఆయన ఏఐసీసీ అధ్యక్షుడికి ప్రత్యేకంగా వివరించారు

## కొత్త రుణాలు మంజూరు చేయాలి

**సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల రంగానికి నిర్దేశించిన రుణ లక్ష్యాలను కూడా నిర్ణీత సమయంలో సాధించాలని సూచించారు**

**అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి**



కామారెడ్డి జిల్లా ది క్రైమ్ న్యూస్ (ప్రతినిధి) : కామారెడ్డి కలెక్టరేట్‌లో జూన్ 2026తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డిసిసి), జిల్లా స్థాయి సమీక్షా కమిటీ (డి ఎల్ ఆర్ సి) సమావేశం అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్షిక రుణ ప్రణాళిక పురోగతిని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ సమీక్షించారు.వ్యవసాయ రంగానికి మరింతగా రుణాలు అందించాలని, పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేయడంతో పాటు అర్హులైన రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల రంగానికి నిర్దేశించిన రుణ లక్ష్యాలను కూడా నిర్ణీత సమయంలో సాధించాలని సూచించారు.ఎస్సీ యాక్షన్ ప్లాన్, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం, ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల పథకం, ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాల కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి అర్హులకు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల బ్యాంకు అనుసంధానాన్ని మరింత పెంచడంతో పాటు మంజూరైన రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకర్లకు సూచించారు.బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని రెవెన్యూ కేంద్రాలను గుర్తించి, అవసరమైన ప్రాంతాల్లో కొత్త బ్యాంకు శాఖలు లేదా బ్యాంకింగ్ కరస్పాండెంట్ పాయింట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖాతాదారుల పునఃకేవైసీ కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ శాశ్వత భవన నిర్మాణానికి కనీసం ఒక ఎకరం స్థలం కేటాయించే అంశంపై సమావేశంలో సానుకూలంగా చర్చించారు. సమావేశంలో నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్, భారతీయ రిజర్వ్ బ్యాంకు ప్రతినిధి, వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెయ్యి రోజుల పాలనలో ఏ ఒక్క హామీ నెరవేర్చని రేవంత్ రెడ్డి

**మాయల మరాఠీల పూటకో మాట మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి**

**పరిపాలన చేతకాని దద్దమ్మ పాలన రేవంత్ రెడ్డి పాలన**



కామారెడ్డి జిల్లా ది క్రైమ్ న్యూస్ (ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లో అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం టిఆర్ఎస్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ధర్నా కార్యక్రమం నిర్వహించి కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన ను టిఆర్ఎస్ నాయకులు ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా బాన్సువాడ బిఆర్ఎస్ నియోజకవర్గం బాన్సువాడ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఇన్చార్జి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన దద్దమ్మ పాలనాని మాయల మరాఠీల పూటకో మాట మాట్లాడుతున్నాడని ప్రజలు కాంగ్రెస్కు నమ్మే పరిస్థితి లేదని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో గ్యారెంటీ కార్డులు గెలిస్తే ఇస్తానని గ్యారెంటీ కార్డు ఇంట్లో పెట్టుకోమని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలకోస్తే గ్యారెంటీ కార్డులు ఉన్నవన్నీ నెరవేరుస్తానని హామీ ఇచ్చి ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు ఏ ఒక్క హామీ నెరవేర్చలేక పోతున్నారని ఆయన విమర్శించారు. రైతులకు రైతు భరోసా గాని రైతు బీమా విషయంలో ఆయన మాట్లాడుతూ రైతులకు అన్యాయం చేశారని రైతు బీమా రైతు భరోసా అందించడంలో విఫలమవుతున్నారన్నారు. ఇలాగే మహిళలకు వృద్ధులకు పెన్షన్లు పెంచి ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఇస్తున్నారని ఆయన అన్నారు. విద్యార్థులకు రియంబర్స్మెంట్స్ గాని స్కాలర్షిప్లు గాని సమయానికి అందించకపోవడం వల్ల వాళ్లు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఉద్యోగం రాక పోతే విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన రేవంత్ ఇప్పటివరకు ఏది చేయలేకపోయాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మోరల్ శ్రీనివాస్, దుద్దాల అంజిరెడ్డి, నార్ల రత్నకుమార్, జుబేర్, మోచి గణేష్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఉగ్రవాదంపై పాక్‌కు మరోమారు హెచ్చరిక !

సింధుజలాలపై గొంతు చించుకున్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఉగ్రవాదంపై ఒక్కమాటా మాట్లాడ లేదు. రాజకీయాలకు నదీజలాలను వాడుకోవడాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ. సింధూజలాలు ఆపడం వల్ల పాక్‌లో రైతులు,ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఏకరువు పెట్టారు. ఆపరేషన్ సిందూర్ తరవాత భారత్ సిందూ జలాలను పాక్‌కు నిలిపివేయడంపై కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో ప్రస్తావించారు. అయితే తమదేశం ఉగ్రవాదనికి మద్దతు ఇవ్వదని ఒక్కమాటా చెప్పలేదు. అయితే ఇదే సందర్భంలో మోడీ పాక్‌పై ఎదురుదాడి చేశారు. ప్రధాని మోడీ ఉగ్రవాదంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే దేశాలు, ఉగ్రవాదులకు ఆశ్రయం, మద్దతు ఇచ్చే దేశాలకు అంతర్జాతీయ సమాజం గట్టి సందేశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదం ఎప్పటికీ వ్యూహాత్మక ఆస్తి కాదు అని మోడీ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సమక్షంలోనే చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఓ రకంగా షెహబాజ్‌కు ఇది ఓ హెచ్చరికల లాంటిది. ఎస్‌సీవో దేశాధినేతలను ఉద్దేశించి మోడీ మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని తమ విధానాలను అమలు చేసేందుకు సాధనంగా ఉపయోగించే దేశాలను ఉపేక్షించకూడదన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడం, వారికి మద్దతు ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడే దేశాలకు అంతర్జాతీయ సమాజం నుంచి గట్టి హెచ్చరిక వెళ్లాలని అన్నారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు లేదనే విషయాన్ని మనమంతా ఒకే గొంతుతో చెప్పాలి. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే దేశాలు, ఉగ్రవాదులకు ఆశ్రయం, మద్దతు ఇచ్చే దేశాలకు ఉగ్రవాదం వ్యూహాత్మక ఆస్తి కాదనే బలమైన సందేశం ఇవ్వాలని మోడీ పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికపై మోడీ భారత్ గళాన్ని గట్టిగా వినిపించారు. ఇది ఓ రకంగా చెప్పాలంటే హెహబాజ్‌కు సూటిగా తగిలివుంటుంది. ఉగ్రవాదానికి సంబంధించిన మొత్తం వ్యవస్థను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడం, ఉగ్రవాదుల నియామకం, తీవ్రవాద భావజాలం వైపు మళ్లించడం, వారికి సురక్షిత స్థావరాలు కల్పించడం వంటి అన్ని అంశాలపై దేశాలు కలిసి పనిచేయాలని సూచించారు. 2025లో జరిగిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో మోడీ తాజా వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్.. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని సైనిక చర్య చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉగ్రవాదంపై భారత్ వైఖరిని మోడీ మరోసారి స్పష్టం చేశారు. మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టుల్లో దేశాల మధ్య సహకారం అవసరమని మోడీ అన్నారు. అయితే ఇలాంటి ప్రాజెక్టులు ఇతర దేశాల సార్వభౌమ భూభాగాన్ని గౌరవించేలా ఉండాలని స్పష్టం చేశారు. బిష్కెక్‌లో జరిగిన ఈ సమావేశానికి మోడీ, షెహబాజ్ షరీఫ్‌తో పాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో, కజకిస్థాన్ అధ్యక్షుడు కాసిమ్-జోమార్ట్ టోకయేవ్, ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్, తజికిస్థాన్ అధ్యక్షుడు ఎమోమాలి రహ్మాన్ తదితరులు హాజరయ్యారు.పరస్పర విశ్వాసం, స్నేహం, పొరుగు దేశాలతో సత్సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు వివిధ రంగాల్లో పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యాలు. 2001లో చైనా, రష్యా, కజకిస్థాన్, కిర్గిజిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్ దేశాలతో ఈ సంస్థ ఏర్పడింది. 2017లో భారత్, పాకిస్థాన్ పూర్తిస్థాయి సభ్యదేశాలుగా చేరాయి. 2023లో ఇరాన్, 2024లో బెలారస్ సభ్యదేశాలుగా చేరాయి. ఈ సదస్సు ద్వారా భారత్ ఎప్పటికప్పుడు ఉగ్రవాదంపై హెచ్చరిస్తూనే ఉంది. ఉగ్రవాదం ప్రపంచాన్ని తుడిచిపెట్టే మహమ్మారి అని కూడా హెచ్చరించారు. పాక్ ఇలాంటి నీతలకు లొంగి వైఖరి మార్చుకుం టుందని అనుకోవడం పొరపాటు. అక్కడ ఉగ్రవాదులు ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నారు. అందువల్ల పాక్‌ను ఎన్నిసార్లు హెచ్చరించినా మార్పు రాదు.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు



## అమెరికా, ఇరాన్‌ల మధ్య పరస్పర దాడులు

టెహ్రాన్,సెప్టెంబర్2 : పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. అమెరికా దాడులతో మళ్లీ అనిశ్చితి ఏర్పడింది. మంగళవారం రాత్రి అమెరికా దాడులు చేయడంతో ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇందుకు సంబంధించి ఇరాన్ మీడియాలో పలు కథనాలు వెలువడ్డాయి. ఇరాక్, జోర్డాన్‌పై ఇరాన్ ప్రత్యేక సైనిక దళం ఐఆర్‌జీసీ దాడి చేసింది. కువైత్, బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించాయి. సిరిక్ ప్రాంతంలో అమెరికా దాడి వల్ల ఓ పెళ్లింట విషాదం సంభవించిందని ఇరాన్ మీడియా పేర్కొంది. ఓ చిన్నారి సహా నలుగురు మృతి చెందారని, 50 మంది గాయపడ్డారని తెలిపింది. ఈ ఉదంతంపై ఇరాన్ సుప్రీం లీడర్ మండిపడ్డారు. యూఎస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. యూఎస్‌కు తమ సైన్యం మర్చిపోలేని గుణపాఠం చెబుతుందని ఐఆర్‌జీసీ ప్రతినిధి హుస్సేన్ మొహబి పేర్కొన్నారు. ఈ దాడులు ఎందుకు చేశామా? అని చింతించేలా చేస్తామని హెచ్చరించారు. అయితే, హోర్ముజ్‌లో కమర్షియల్ నౌకలపై ఇరాన్ దాడి చేసే ప్రయత్నం చేయడంతోనే తాము దాడులు చేయాల్సి వచ్చిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకూ దాడులు కొనసాగాయని పేర్కొంది. ఇక తమ భూభాగం వైపు వస్తున్న 13 బాలిస్టిక్ మిసైల్స్‌ను మార్గమధ్యంలోనే ధ్వంసం చేశామని జోర్డాన్ మిలిటరీ పేర్కొంది. మరో మూడు మిసైల్స్ నిర్మానుష్య ప్రాంతంలో కూలిపోయాయని తెలిపింది. ఇరాన్ దాడుల వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పింది. బుధవారం ఉదయం ఇరాన్ ప్రయోగించిన పలు మిసైల్స్‌ను అడ్డుకున్నామని మరో ప్రకటనలో కువైట్ తెలిపింది. బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించినట్టు తెలిసింది. అమెరికా దాడుల్లో చిన్నారి మరణించినట్టు ఇరాన్ మీడియాలో వార్తలు రావడంపై యూఎస్ సెంట్‌కామ్ ప్రతినిధి స్పందించారు. ఇరాన్ దళాల లాగా తాము సామాన్య పౌరులను ఏనాడు టా÷-గ్గ్ం÷ట్ చేయలేదని స్పష్టం చేశారు.

# నేపాల్‌లో మళ్లీ వర్షాలు

## ఉప్పొంగుతున్న మూడు ప్రధాన నదులు

ఖాట్మాండ్,సెప్టెంబర్2 : నేపాల్‌కు మరోసారి వరద ముప్పు పొంచి ఉంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా మూడు ప్రధాన నదులలో నీటి మట్టాలు డేంజర్ మార్క్‌ను దాటాయి. నేపాల్ వరద అంచనా విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో సున్ కోషి, బుధి గండకి, మహాకాళి నదులలో నీటి మట్టాలు హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. దీంతో మధ్య, పశ్చిమ, తూర్పు ప్రాంతాల ప్రజలకు అధికారులు వరద హెచ్చరికలు జారీ చేశారు. లామ్‌జంగ్ జిల్లాలోని మార్స్యాంగ్డి నదిలో కూడా నీటి మట్టం మంగళవారం అర్ధరాత్రి డేంజర్ మార్క్ దాటిందని అధికారులు వెల్లడించారు. ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ సూచించింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో నిరంతరం వర్షాలు కురుస్తుండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. బుధవారం నాటికి నేపాల్, టిబెట్‌లలో కలిపి మరణాల సంఖ్య 1,130కి పెరిగింది. ఇప్పటి వరకు 1,113 మృతదేహాలకు పోస్ట్‌మార్టం.. చట్టపరమైన గుర్తింపు ప్రక్రియలు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. 95 మృతదేహాలను బంధువులకు అప్పగించామన్నారు. గుర్తింపులేని 911 మృతదేహాల వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. ఇప్పటి వరకు 6,541 మందిని రక్షించగా..4,858 మంది గల్లంతయ్యారు. 7,912 మంది సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఉనికి కోసం ఆరాటం

## జగన్‌పై మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి విమర్శలు

కర్నూలు,సెప్టెంబర్2 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కోసం గొడ్డలి పార్టీ ఆరాట పడుతోందని విమర్శించారు. వైసీపీ ఏ రోజు ప్రజల సమస్యలపై ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు. బుధవారం కర్నూలు జిల్లాల్లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు ముందస్తు ఆలోచనతో ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూస్తున్నారని పేర్కొన్నారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో ప్రజా సంక్షేమం కోసం ఏమి చేశారో చెప్పే దమ్ము ఉందా అని బీసీ జనార్దన్ రెడ్డి నిలదీశారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి తో పట్టిసీమను పూర్తి చేసి ఆదుకున్నారని తెలిపారు. పులివెందులకు కూడా నీరు ఇచ్చిన ఘనత చంద్రబాబుదని చెప్పుకొచ్చారు. 36 నీటి ప్రాధాన్య ప్రాజెక్టులకు నీరు ఇస్తున్నామని వెల్లడించారు. ఏపీలో డ్రిప్ ఇరిగేషన్ లేకుండా చేసింది జగన్ మోహన్ రెడ్డినే అని విమర్శించారు. వైసీపీ నేతలు దొంగ దీక్షలు, ధర్నాలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి అన్నారు. ప్రజలకు, రైతులకు ఏ విధంగా నీరు ఇవ్వాలో అధికారులతో తాము సమీక్షలు చేస్తున్నామని తెలిపారు. తలకిందులు చేసిన కూడా గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదన్నారు. కేసీ కెనాల్‌కు నీరు ఎప్పుడు విడుదల చేస్తామో త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు. వైసీపీ లాగా సెట్టింగ్‌లు వేసి తాము డ్రామాలు చేయమని బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు.

# వెయ్యిరోజుల అభివృద్ధిపై చర్చకు రండి

హైదరాబాద్,సెప్టెంబర్2 : కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు సంబంధించి బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి లిస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుకు వాట్సాప్‌లో పంపిస్తున్నట్లు చెప్పారు. ఛార్జ్‌షీట్ కాదు దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌లో అబద్ధాలు మాత్రమే ఉన్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను హరీశ్ రావు, కేటీఆర్, కేసీఆర్‌కు రిపోర్ట్ పంపిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెయ్యి రోజుల పాలనపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను అమలు చేస్తూనే కొత్త పథకాలు కూడా ఇస్తున్నామని చెప్పారు. 'మాకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. అప్పుడే కేటీఆర్‌కు తొందర ఎందుకు' అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ 2014-18 మ్యానిఫెస్టో, కాంగ్రెస్ 2023 మ్యానిఫెస్టోపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. 'మీ పదేళ్ల పాలన, మా రెండున్నరేళ్ల పాలనపై దమ్ముంటే చర్చకు రండి' అంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ చేశారు.

# ఆర్మీ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ

## రంగంలోకి దిగిన మిలిటరీ ఇంటిలిజెన్స్


హైదరాబాద్,సెప్టెంబర్2 : సికింద్రాబాద్ బొల్లారం ప్రాంతంలోని 20 మద్రాస్ ఆర్మీ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఆర్మీ అంతర్గత విచారణతో పాటు హైదరాబాద్ పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. తాజాగా కేంద్ర మిలటరీ ఇంటెలిజెన్స్ కూడా రంగంలోకి దిగింది. ఆయుధాల చోరీ వెనుక బయటి వ్యక్తులతో పాటు లోపలి వ్యక్తుల ప్రమేయం ఉందా అనే కోణంలో విచారణ సాగుతోంది. ఆగస్టు 30 రాత్రి నుంచి 31వ తేదీ తెల్లవారుజాము మధ్య చోరీ జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఆర్మరీలోని ఆయుధాల పె÷-టటెల తాళాలు పగులగొట్టి ఒక ఇన్సాస్ రైఫిల్, నాలుగు ఏకే-47లు, ఆరు పిస్టళ్లు సహా మొత్తం 12 ఆయుధాలను అపహరించినట్లు సమాచారం. వీటితో పాటు 21 మ్యాగజైన్లు, 1,912 రౌండ్ల తూటాలు, నైట్ విజన్ బైనాక్యులర్ కూడా చోరీకి గురైనట్లు తెలుస్తోంది. కట్టుదిట్టమైన భద్రత ఉండే సైనిక స్థావరంలోకి ప్రవేశించి ఆయుధాగారాన్ని గుర్తించడం, తాళాలు పగులగొట్టి ఇంత పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని తరలించడం సాధారణ దొంగలకు సాధ్యం కాదని పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో ఇది 'ఇంటి దొంగల' పనే అయి ఉండొచ్చన్న కోణంలో మల్కాజిగిరి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సెక్యూరిటీ ఎ÷-లాన్, ఆయుధాల నిల్వ ప్రాంతాలపై అవగాహన ఉన్న వ్యక్తుల సహకారం ఉందా అనే అంశాన్ని పరిశీలిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. మిల్కా సింగ్ గ్రౌండ్ సమీపంలోని కెమెరాల్లో తెల్లవారుజామున 3.48 గంటలకు ఓ అనుమానాస్పద బైక్ కనిపించినట్లు సమాచారం. ఆ బైక్‌కు చోరీతో సంబంధం ఉందా అనే కోణంలో ఆరా తీస్తున్నారు. డాగ్ స్క్వాడ్ ఆధారంగా ఓ అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. రెజిమెంట్ ప్రహరీ సమీపంలో ఓ మ్యాగజైన్ కూడా లభించింది. ఇప్పటికే సుమారు 12 మంది అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. సిబ్బంది ప్రమేయం, సంఘవిద్రోహ శక్తుల కుట్ర తదితర కోణాల్లోనూ దర్యాప్తు కొనసాగుతోంది. ఆయుధాల రికవరీతో పాటు భద్రతా వైఫల్యాలపై ఆర్మీ అధికారులు విచారణ జరుపుతున్నారు.

## బిఆర్‌ఎస్ నిరసనలో మల్లారెడ్డి స్టెప్పులు

హైదరాబాద్ :మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎక్కడుంటే అక్కడ హంగామా ఉంటుంది. కార్యక్రమం ఏదైనా తనదైన ఆట పాటలతో అందరిని హుషారెత్తిస్తుంటారు. మరోసారి తనదైన స్టెప్పులతో అందరిని అలరించారు. వివరాల్లోకి వెళ్తే.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటితో వెయ్యి రోజులు పూర్తి చేసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాని, కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు.

# సత్యానిష్ఠే.. ఏకైక మార్గం

'భావనమే' జీవనం. జీవ దేహం కేవలం ఒక ఉపకరణం. ఇంద్రియ గ్రహణం, ప్రజ్ఞ, ఉద్వేగాలు, అభ్యాసం, అస్తిత్వరూపం, నిర్ణయాలు, పట్టుదల, అనుభూతి విస్తృతి.. అన్నీ భావప్రపంచమే. అయితే .. ఈ భావప్రపంచం సత్య, శాంత, స్పష్ట సమర్థతతో, సుసంస్కారంతో సాగాలంటే.. శరీరం సంతులిత సమర్థతతో పనిచేస్తూ ఆరోగ్యంగా ఉండటం అత్యవసరం. కానీ, తగినంత ఆరోగ్యంగా ఉన్నవారిలో కూడా చాలావరకు భావప్రపంచం సమర్థతతో పనిచేయకపోవడం కీలకమైన సమస్య. అందులోనూ అధికారం, ధనం, విద్య (మేధస్సు) ఉన్నవారిలో ఈ దోషం ఉండటం సమాజానికి ప్రబలమైన సమస్య. భావప్రపంచాన్ని సంస్కార బలంతో నడుపగలిగింది సదా 'సత్యనిష్ఠ'. సత్యజీవనం.. విద్య. అసత్య జీవనం.. అవిద్య. దైనందిన మానవ జీవనం సత్యాసత్యాల 'మిశ్రమం'. 'సమానతా భావమయమైన' సరళ జీవనం, సమష్టి శాంతి, నిర్భయత, ఆరోగ్యం, కృషి, పరస్పర ఆదరణ, ఆధ్యాత్మిక సాధన, సంతృప్తి, ఆనందా నుభవం ఇవన్నీ అనివార్యంగా సత్యాన్ని ఆశ్రయించి సాగుతుంటాయి. 'ఆధిక్యతాభావమయమైన' సంపద్గత జీవనం, కాంక్ష , ప్రకృతిశోషణ, ఘర్షణ, హననం, ఆక్రమణ, ప్రాణ నష్టం, భయం ఇవి అసత్యాన్ని ఆశ్ర యించి సాగుతాయి. మానవ 'జీవితాన్ని శాసించవలసిన సత్యాలు.



ఆధ్యాత్మికం

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ భారీ నిరసన

◆ గోదావరిఖనిలో 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన.. మున్సిపల్ కార్యాలయంలో ధర్నా..





**గోదావరిఖని టౌన్ :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ఎన్నికల హామీలను అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వారం రోజులపాటు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం గోదావరిఖనిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన నిర్వహించడంతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి, 1000 రోజులు పూర్తయినా ఒక్కో వర్గానికి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై వ్యక్తిగత విమర్శలు చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోకుండా పాలన సాగిస్తోందని ఆరోపించారు. రామగుండం నియోజకవర్గంలో కూడా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హరీష్ రెడ్డి విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టిస్తూ, కూల్చి వేతల పర్వంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రామగుండం ప్రాంత అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి, ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడతారని వ్యాల హరీష్ రెడ్డి అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మిరియాల రాజిరెడ్డి, కోరుకంటి చందర్, కౌశిక హరి, మూల విజయా రెడ్డి, ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య, మాజీ కోఆప్షన్ తస్లీమ్ భాను, నడిపెల్లి మురళీధర్ రావు, కర్క పద్మజ లతో పాటు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికవర్లో అరుదైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీ

● ప్రాణాపాయ స్థితిలో వచ్చిన మహిళకు విజయవంతంగా చికిత్స



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్2:** మెదడులో రక్తస్రావంతో పాటు అన్యూరిజం కారణంగా ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి వచ్చిన 60 ఏళ్ల మహిళకు కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీని విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉండటమే కాకుండా తన పనులను తానే చేసుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు బుధవారం కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైద్యులు శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం బాదంపల్లికి చెందిన 60 ఏళ్ల కూరగాయల వ్యాపారి కౌసల్య రోజువారీ పనుల్లో భాగంగా ఉదయం లేచి పనులు చేసుకుంటుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం వెంటనే కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రికి తరలించాలని సూచించారు. స్పృహ కోల్పోయిన స్థితిలో మెడికవర్ ఆస్పత్రికి చేరుకున్న కౌసల్యకు వైద్యులు అత్యవసరంగా సీటీ స్కాన్ నిర్వహించగా మెదడులో రక్తస్రావం జరిగినట్లు గుర్తించారు. తదుపరి పరీక్షల్లో మెదడులోని రక్తనాళంలో అన్యూరిజం ఉన్నట్లు నిర్ధారించారు. రక్తనాళం గోడ బలహీనపడటంతో ఒక ప్రాంతంలో బెలూన్లా ఉబ్బిపోయే పరిస్థితినే అన్యూరిజం అంటారని, అది చిట్లినప్పుడు మెదడులో రక్తస్రావం జరిగి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుందని వైద్యులు వివరించారు. కౌసల్యకు అన్యూరిజం రప్చర్ అయ్యే పరిస్థితిలో అత్యంత క్లిష్టంగా మారిందని, ఆలస్యం జరిగితే ప్రాణాలకు ముప్పుతో పాటు తీవ్రమైన న్యూరోలాజికల్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. దీంతో ఎమర్జెన్సీగా శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. కుటుంబ సభ్యులకు పరిస్థితి, శస్త్రచికిత్సలో ఉన్న హెవీ రిస్క్ గురించి వివరించి వారి సమ్మతితో అత్యంత క్లిష్టమైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీ నిర్వహించినట్లు వెల్లడించారు. అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్య బృందం, ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉండటంతో సకాలంలో చికిత్స అందించి రోగి ప్రాణాలను కాపాడగలిగామని వైద్యులు పేర్కొన్నారు. పేషెంట్ కౌసల్య కుమారుడు మహేష్ మాట్లాడుతూ.. తన తల్లి ఉదయం ఒక్కసారిగా కుప్పకూలిపోవడం, పరిస్థితి చూసిన కొందరు ఆమె బతకడం కష్టమని చెప్పడంతో భయాందోళనకు గురయ్యామని పేర్కొన్నారు. అయితే మెడికవర్ వైద్యులు అత్యవసరంగా స్పందించి క్లిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించి తన తల్లిని సాధారణ స్థితికి తీసుకువచ్చారని, ప్రస్తుతం ఆమె తన పనులు తాను చేసుకుంటుండటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆస్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్రెడ్డి, అనెస్థీషియా హెడ్ డాక్టర్ వినయ్, ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్యనారాయణ, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం ముట్టడించిన బిఆర్ఎస్ శ్రేణులు

● 420 అడుగుల ఫ్లెక్సీతో కాంగ్రెస్ 420 మేనిఫెస్టోలోని అబద్ధపు హామీలపై మధిర పురవీధుల్లో భారీ ప్రదర్శన ● ఫ్లెక్సీ ర్యాలీతో కధం తొక్కిన బిఆర్ఎస్ శ్రేణులు





**మధిర ప్రతినిధి :** మధిర మండల తాసిల్దార్ కార్యాలయం బుధవారం నాడు ముట్టడించిన నియోజవర్గ బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క 6 హామీల కార్డు ను ఎన్నికల సమయంలో ఇచ్చి ఇది ప్రతి ఒక్కరూ దాచి పెట్టుకోవాలని చెప్పారని అంతే కాకుండా ?100 స్టాంపు పేపర్ పై హామీ వ్రాయించి ఇచ్చారని ఈ విధంగా మోసం చేయడంలో బట్టి విక్రమార్క ముందున్నారని ప్రజలు మోసపోయారని కాబట్టి ఆ హామీ కార్డును కాంగ్రెస్ బాకీ కార్డుగా పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీ ఎంత బాకీ ఉన్నదో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ప్రజలకు అభిమానులకు వివరించి ప్రతి కాంగ్రెస్ నాయకుల్ని నిలదీసి తమకు రావలసిన బాకీని వసూలు చేసుకోవాలని చెప్పారు. అలాగే పుట్టిన బిడ్డకు ఇవ్వవలసిన కెసిఆర్ కిట్ వద్ద నుండి విద్యార్థులకు ఫీజ్ కార్డులు యువతులకు 2500 విద్యార్థునలకు స్కూటీలు వివాహం అయిన వారికి కెసిఆర్ ఇచ్చిన లక్ష 16 వేల తో పాటుగా తులం బంగారం ఆసరా పెన్షన్ 4000 పెంచుతానని దివ్యాంగులకు 6000 చేస్తానని రైతులకు 15000 ఇస్తానని రైతు కూలీలకు 15000 ఇస్తానని ఆటో వాళ్లకు 10000 ఇస్తానని ఇలా ప్రతి ఒక్క రంగాన్ని ప్రతి ఒక్క వయసు ఉన్న వారిని కాంగ్రెస్ పార్టీ తన అబద్దాలతో మోసం చేసిందని దుయ్యబట్టినారు. కాంగ్రెస్ పార్టీ ఈ విధంగా వంద రోజుల్లో హామీలు అమలు చేస్తాను అని చెప్పి ఈ రోజుకు సరిగ్గా వెయ్యి రోజులైంది అని వీళ్ళు ఇంకా కూడా అబద్దాలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని మీ పప్పులు ఉడకవు అని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి కొండ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షులు కనుమూరి వెంకటేశ్వరరావు, మాజీ ఆత్మ కమిటీ కమిటీ చైర్మన్ రంగశెట్టి కోటేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి, మొండితోక జయకర్ నియోజకవర్గంలోని ఐదు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మగౌరాన్ని దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వం....

- ఓబిసి కుల గణనకు ఒత్తిడి పెంచుతాం - బహుజన ప్రజాస్వామిక వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తాడూరు శ్రీమన్నారాయణ



**పెద్దపల్లి ప్రతినిధి :** దేశవ్యాప్తంగా వచ్చే సంవత్సరం చేపట్టనున్న జన గణనలో ఓబీసీ కులాలను లెక్కించే ప్రక్రియ చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు బీసీ ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలున్నట్లు బహుజన ప్రజాస్వామిక వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తాడూరు శ్రీమన్నారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం పెద్దపల్లి ఆర్కే గార్డెన్లో పాత్రికేయుల సమావేశం ఏర్పరిచి గురువారం ఉద్యమ కార్యచరణ కై కుల సంఘాలు ప్రజా సంఘాలు బీసీ సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పరచినట్లు ఆయన తెలిపారు. సామాజిక న్యాయ సాధనలో భాగంగా ఓ బీసీలను లెక్కించే విధంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు మొదటి విడతలో కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్లైన మురళీ మనోహర్ మరియు డాక్టర్ తిరునగరి శేషులతో కుల గణన లెక్కించకపోవడం వలన ఓబీసీలకు జరిగే నష్టాలపై వీరితో అవగాహన సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు తాడూరి శ్రీమన్నారాయణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి కులానికి కోడ్ ఇచ్చే విధంగా ఉద్యమ కార్యచరణ కార్యాచరణ ఉంటుందని పేర్కొన్నారు. గురువారం జరిగే సమయార్థక సమావేశానికి పెద్దపల్లి జిల్లాకు చెందిన కుల సంఘాల నాయకులు విద్యార్థులు మేధావులు ప్రజాప్రతినిధులు బీసీ సంఘాల నాయకులు బీసీ జేఏసీలకు చెందిన ప్రతినిధులతో పాటు హక్కుల సంఘాలను సైతం ఆహ్వానిస్తున్నట్లు శ్రీమన్నారాయణ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బీసీ సంఘాల ప్రతినిధులు కామిని రాజేశం, డాక్టర్ భాస్కర్ యాదవ్, కట్ట రాజనందం, బొడ్డుపల్లి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా 56వ డివిజన్లో అన్నదాన కార్యక్రమం...



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్2:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కరీంనగర్ నగరంలోని 56వ డివిజన్లో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ అభిమాని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్ల సురేష్, 56వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు జాగిరి సాగర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఇట్టి కార్యక్రమానికి డీసీసీ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు, పేద ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలో కాంగ్రెస్ నాయకులు ముందుకు సాగాలని సూచించారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని ప్రజలకు అన్నదానం చేయడం ద్వారా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నామని నల్ల సురేష్, జాగిరి సాగర్ తెలిపారు. ప్రజా సేవే వైఎస్సార్కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్ పాడిశెట్టి భూమన్న, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు రేగొండ సందీప్, మార్కరాజు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆమీర్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కిమ్ ఫర్హాద్, యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ బుర్ర రాహుల్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామంలో దోమల నివారణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన సర్పంచ్ వేల్పుల వెంకట్రావమ్మ, వెంకటేశ్వర్లు



**మధిర ప్రతినిధి సెప్టెంబర్ 2:** మధిర మండలం సిద్దినేనిగూడెం గ్రామంలో బుధవారం నాడు దోమల బెడదను అరికట్టేందుకు గ్రామ పంచాయతీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. గ్రామ సర్పంచ్ శ్రీమతి వేల్పు వెంకట్రావమ్మ – వేల్పు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామంలోని మురికి కాలవల్లో దోమల నివారణ లిక్విడ్ ను పిచికారీ చేశారు. అలాగే గ్రామంలో ఇళ్ల పరిసరాల్లో, ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉన్న తొట్లను, పాత్రలను గుర్తించి వాటిలోని నీటిని తొలగించి బోర్లించారు. వర్షాకాలంలో దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అందుకే ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రతి ఇంటి వద్ద నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నల్లగొండ తిరుపతి గౌడ్



**మానకొండూర్, సెప్టెంబర్2:** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం కొండపల్కలకు చెందిన నల్లగొండ తిరుపతి గౌడ్ రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నియమితులయ్యారు. నియామక పత్రాన్ని వ్యవస్థాపక అధ్యక్షుడు గట్టు రాంచంద్రావు తిరుపతి గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో రెండవసారి కూడా జిల్లా బాధ్యతలను కట్టబెట్టిన గౌడ కుల బాంధవులకు, రాష్ట్ర అధ్యక్షుడు గుండామల్లేష్ గౌడ్ కు అందరికి ఎల్లప్పుడూ రుణపడి ఉండి , గౌడ కులస్తుల సంక్షేమం, అభ్యున్నతి కోసం ఎల్లప్పుడు కృషి చేస్తానని ధీమా వ్యక్తంచేస్తూ గౌడ సంఘాలకు శుభాకాంక్షలు తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శి మల్యాల రాముల గౌడ్, విద్యా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర నాయకులు గోపగోని నవీన్ గౌడ్, తాళ్లపల్లి సంధ్య గౌడ్, గౌడ సంఘం నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏఐటియుసి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి: మంద సుదర్శన్




**ఇల్లంతకుంట, సెప్టెంబర్2:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పొత్తూరులో బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ మాట్లాడుతూ...... రాష్ట్రంలో దళారులు కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించి రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 6,7,8 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక పంక్షన్ హాల్లో జరిగే ఏఐటియుసి రాష్ట్ర నాలుగవ మహాసభలను విజయవంతం చేసి కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఐ మండల నాయకులు శ్రావనపెల్లి మల్లేశం, మదు, భూంపెల్లి భూంరెడ్డి, గుంటి మొండయ్య, తిరుపతి, కదురు మొండయ్య తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఫారం పాండ్ పనులను ప్రారంభించిన సర్పంచ్



**తిమ్మాపూర్, సెప్టెంబర్2:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలోని మేడి మంజుల వ్యవసాయ భూముల్లో వి బి జి రాంజీ పథకం కింద ఏర్పాటు చేసిన ఫారం పాండ్ పనులను స్థానిక సర్పంచ్ పొన్నం సునీత గౌడ్ బుధవారం ప్రారంభించారు. రైతులకు నీటి వనరులు అందుబాటులోకి తీసుకురావడం, వ్యవసాయానికి మరింత తోడ్పాటునందించడమే లక్ష్యంగా కార్యక్రమం చేపట్టడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కిషోర్, వార్డు సభ్యులు జైపాల్ రెడ్డి, సుదగోని పర్శరాములు గౌడ్, దరిపెల్లి రమ్యశ్రీ, బొజ్జ శ్రీనివాస్, సంధి లక్ష్మి, సుదగోని అనూష, పోతుగంటి రమేష్, సొల్లు విజయనిర్మల తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మరపురాని మహానేత.. వైఎస్సార్



**రామగిరి, సెప్టెంబర్ 02:-** రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని స్వర్గీయ శ్రీపాదరావు స్మారక బస్ షెల్టర్ ప్రాంగణంలో బుధవారం డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు దాసరి శివ పాల్గొన్నారు. పేదలకు రూపాయికి కిలో బియ్యం రైతులకు ఉచిత కరెంటు నిరుపేద విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్స్ మెంట్ ఆరోగ్యశ్రీలో ఖరీదైన వైద్యం ఉచిత అంబులెన్స్ సేవలు జలయజ్ఞం లాంటి అనేక పథకాలతో వైఎస్సార్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని దాసరి శివ గుర్తు చేశారు. యూత్ కాంగ్రెస్ నేత కెక్కర్ల రమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వార్డు సభ్యులు గర్రెపల్లి ప్రశాంత్ గౌడ్, నేదురు సురేష్, అంకతి కుమార్, సీనియర్ నాయకులు బొంతల సదానందం, బొంతల రమేష్, ఇల్లందుల బాపు, ఇల్లందుల కరుణాకర్, కెక్కర్ల తేజ, ఊదరి రవీందర్, కందుకూరి శ్యామ్, దుర్కి కొమురయ్య, బర్పటి కొమురయ్య, గోవిందుల కొమురయ్య, కైలాస కేదారి, ఇస్మాయిల్, సుద్దాల జేమ్స్, గోవిందుల రాజేందర్, ఇల్లందుల సతీష్, బందారపు భూమయ్య, తాళ్లపల్లి కుమార్, నగునూరి కొమురయ్య, తాళ్లపల్లి అంజయ్య, బుగ్గ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పందిగూడ పవిత్రమైనదే... నిన్ను పందితో పోల్చలేం

● బాకీలు తీరుస్తవా....? చెప్పుదెబ్బలు తింటవా...? మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**మానకొండూర్, సెప్టెంబర్2:** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో కాంగ్రెస్ 1000రోజుల దాకా పాలనను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆద్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో నాయకులు బుదవారం నిరసనను చేపట్టారు. రెండున్నరేండ్లు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి నెరవేర్చకపోవడంతో హామీల బాకీలు తీరుస్తావా.... చెప్పుతో కొట్టమంటావా...అంటూ నాయకులు నినాదాలు చేశారు.అనంతరం రసమయి మాట్లాడుతూ.....6గ్యారెంటీలు 420హామీలంటూ గ్యారెంటీ కార్డును ఇంటింటికి తిరిగి ఇచ్చి 100రోజుల్లో హామీలు నెరవేవేరుస్తామని లేకపోతే చెప్పుతో కొట్టమని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, 1000రోజులౌతున్నా హామీలు అమలుకు చేయకపోగా అబద్దాలతో కాలమెల్లదీస్తున్న కాంగ్రెస్ పాలనపై నిరసన చెపట్టడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిన భాద్యత ముఖ్యమంత్రిపై ఉందని,పందిగూడ పవిత్రమైన దేవతా స్వరూపమని రేవంత్ రెడ్డిని పందితోటే కాదు ఏ జంతువుతోకూడా పోల్చలేమని ఎద్దేవా చేస్తూ బాకీలు తీరుస్తావా..చెప్పు దెబ్బలు తింటావా అంటూ ప్రశ్నించారు.హామీలు అమలుకాక ప్రభుత్వంపై ప్రజలు తిరస్కరణకు గురైనట్లు సర్వేల్లో వెల్లడికాగా,తెలంగాణను సాధించి పదేండ్లలో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్గా తీర్చిదిద్దిన మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పై అసభ్య పదాలను ఉపయోగించిన సందర్భంగా వారంరోజుల పాటు రోజుకో అంశంపై నిరసనలు కొనసాగుతాయన్నారు. ఇగ ఎమ్మెల్యే కవ్వంపల్లి మనుషుల ప్రాణాలు తీయడమే తప్ప ప్రాణాలు కాపాడే పరిస్థితి లేదని, నియోజకవర్గంలో అధ్వానంగా మారిన రోడ్లను ఎమ్మెల్యే పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపిస్తూ ఇచ్చిన హామీలు నెరవెర్చాలని లేదంటే రానున్న రోజుల్లో కాంగ్రెస్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా 420 హామీలతో ఏర్పాటు చేసిన 100మీటర్ల ఫ్లెక్సీని ఆవిష్కరించి నినాదాలు చేశారు.బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు, అన్ని మండలాల అధ్యక్షులు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్,రావుల రమేష్, మహిపాల్ రెడ్డి,గంప వెంకన్న,గంట మహిపాల్,



రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, కార్పోరేటర్ కాల్వ మల్లేశం, సిరిసిల్ల జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు,శాతరాజు యాదగిరి, ఉల్లెంగుల ఏకానందం, పిట్టల మధు,ఎరుకల శ్రీనివాస్ గౌడ్, పున్నం మల్లయ్య, గోపగోని నవీన్ గౌడ్, వంతడ్పుల సంపత్, పాశం అశోక్ రెడ్డి,గుర్రం కిరణ్ గౌడ్,ఉమారాణి అన్ని మండలాల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో నిరసనలో పాల్గొన్నారు.

# రాత్రి వేళల్లో అనవసరంగా రోడ్లపై తిరిగే యువకులపై కఠిన చర్యలు

● గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ● రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆపరేషన్ చబుత్రా నిర్వహణ

**గోదావరిఖని క్రైమ్ :** రాత్రి వేళల్లో అనవసరంగా రోడ్లపై తిరిగే యువకులపై కఠిన చర్యలు ఉంటాయని గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్, ఎన్టీపీసీ, రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో, ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, కృష్ణకుమార్ ఆధ్వర్యంలో ఆపరేషన్ చబుత్రా నిర్వహించారు. పోలీస్ సిబ్బంది గస్తీ నిర్వహిస్తూ రాత్రి సమయాల్లో ప్రధాన రోడ్లు, చౌరస్తాల వద్ద గుంపులుగా తిరుగుతూ ఇబ్బంది సృష్టిస్తున్న వారిని, మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న యువకులను, అనుమానాస్పద సంచారం ఉన్నవారిని తనిఖీ చేశారు. ఈ తనిఖీ ప్రక్రియలో మొత్తం 30 మంది యువకులను వారి ద్విచక్ర వాహనాలతో సహా అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు పూర్తి చేసి, ఈ–పెట్టీ కేసులు నమోదు చేసి అవసరమైన కౌన్సెలింగ్ అందించారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలకు పాల్పడితే చట్టపరమైన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రశాంత వాతావరణం, భద్రత కల్పించే లక్ష్యంతో ఈ తనిఖీలు విస్తృతంగా చేపట్టినట్లు చెప్పారు. గంజాయి విక్రయలు, బెల్ట్ షాపులు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా రెండు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు వివరించారు. ప్రజలు రాత్రి, పగలు తేడా లేకుండా స్వేచ్ఛగా బతికేలా బలమైన పోలీసింగ్ అందిస్తామని భరోసా ఇచ్చారు. రాత్రి 10 గంటల తర్వాత యువకులు రోడ్లపై విన్యాసాలు చేయడం లేదా గుంపులుగా సంచరిస్తే వాహనాలు స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల వ్యవహార శైలిని గమనిస్తూ, రాత్రి వేళల్లో అనవసరంగా బయటికి పంపకుండా జాగ్రత్త వహించాలని కోరారు. చెడు అలవాట్లకు బానిసై రాత్రి వేళల్లో తిరగడం వల్ల ప్రమాదాలకు గురికావచ్చని హెచ్చరించారు. ఈ ఆపరేషన్ చబుత్రాలో గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, అఫ్జలోద్దీన్, రామగుండం సీఐ కృష్ణకుమార్, ఎస్ఐలు మనోహర్, రామగుండం ఎస్ఐ సంధ్య, అంతర్గం ఎస్ఐ వెంకట స్వామి తో పాటు పోలీస్ స్టేషన్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు....





**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్2** జనసేన పార్టీ అదినేత ఎపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఘనంగా నిర్వహించారు నగరంలోని స్థానిక తెలంగాణ చౌక్ లో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కందుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన కేక్ ను కట్ చేసి, పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం సంబురాలు జరిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని,నిండు నూరేళ్ళు ఆయు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని , మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు.వారి సిద్ధాంతాలు ముందుకు తీసుకెల్లి ప్రజాసేవ, స్వచ్ఛంద కార్యక్రమాల్లో ముందుంటామని తెలిపారు..ఈ కార్యక్రమానికి ముందు నగరంలో ని 45వ డివిజన్ లో జనసేన కంటెస్టడ్ కార్పోరేటర్ జంగ మహేశ్ ఆధ్వర్యంలోనిర్వహించిన ఉచీత ఆరోగ్య శిబిరాన్ని కందుల రాజిరెడ్డి,కాస రాజు పటేల్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జంగ మహేశ్ మాట్లాడుతూ గత 20సం లో వైద్య వృత్తిలో ఉంటు ప్రజా సేవ, స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతున్నాని,గత మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తనకు జనసేన టికేట్ ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, పవన్ కళ్యాణ్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం నగరంలోని ఆయుష్ బ్లడ్ బ్యాంకు లో గాలిపెల్లి కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరాన్ని కి ముఖ్య అతిథిలుగా కందుల రాజిరెడ్డి, కాస రాజు పటేల్, ఉత్తర తెలంగాణా మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ మిడిదొడ్డి కపిల్ మాదవ్ లు హాజరై రక్త దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఎపి డిప్యూటీ సీఎం భవిష్యత్తులో సీఎం గా చూస్తామని అబీలాశించారు. వారి సిద్ధాంతాలు బావ జాలాన్ని ప్రజల్లో కీ తీసుకెళ్ళుతామని తెలిపారు ఈ కార్యక్రమాల్లో నాయకులు పొన్నాల తిరుపతి,వీర్ల శ్రీనివాస్ రావు, గాలి పెల్లి కుమార్, జంగ మహేశ్,అంబల సృజన్ కుమార్, పాతూరి వేణుగోపాల్ రెడ్డి, భీం రెడ్డి, మహాదేవుని రాజకుమార్, అనిల్, సుజాత, శిరీష, సంతోష్, లక్ష్మణ్, వినయ్, శ్రీనివాస్, సూరి, తదితరులు పాల్గొన్నారు

# ఎలాంటి టెండర్ లేకుండానే క్యాంటీన్ నిర్వహణ

● ఖని సిమ్స్ మెడికల్ కళాశాలలో నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్ర కాంట్రాక్టర్కు అప్పగింత ● అసలు మెడికల్ కళాశాల ప్రభుత్వానిద లేక ముఖ్యధికారిదా ● స్థానిక నిరుద్యోగులకు అవకాశం ఇవ్వాలని డిమాండ్

**గోదావరిఖని ప్రతినిధి :** సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఖని సిమ్స్) మెడికల్ కళాశాలలో క్యాంటీన్ నిర్వహణను ఎలాంటి టెండర్ ప్రక్రియ లేకుండానే ఓ కాంట్రాక్టర్కు అప్పగించడంపై అనేక అనుమానాలు, ఆరోపణలు వ్యక్తమవుతున్నాయని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ తెలిపారు. కళాశాల ప్రారంభమై సుమారు నాలుగు సంవత్సరాలు గడిచినా క్యాంటీన్ నిర్వహణ కోసం స్థానిక నిరుద్యోగులకు అవకాశం కల్పించలేదని, తాజాగా సుమారు పది రోజుల క్రితం కళాశాల నిర్మాణ పనులు చేపట్టిన ఓ కాంట్రాక్టర్కు క్యాంటీన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్లు ఆయన ఆరోపించారు. క్యాంటీన్ నిర్వహణ కోసం గతంలో ఎలాంటి బహిరంగ టెండర్లు పిలవకపోవడం, స్థానిక నిరుద్యోగులకు సమాచారం ఇవ్వకుండానే క్యాంటీన్ ప్రారంభించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ వ్యవహారంలో 10 లక్షలు చేతులు మారినట్లు ప్రచారం జరుగుతోందని, ఈ ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. స్థానిక నిరుద్యోగ యువత క్యాంటీన్ నిర్వహణ కోసం నాలుగు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నప్పటికీ వారికి అవకాశం ఇవ్వకుండా ఇతర ప్రాంతానికి చెందిన ఆంధ్ర కాంట్రాక్టర్కు బాధ్యతలు అప్పగించడం అన్యాయమని వారు అగ్రహం వ్యక్తం చేసారు ప్రస్తుతం క్యాంటీన్లో విద్యార్థుల కోసం టీ, కాఫీ, స్నాక్స్ తదితర వస్తువులు విక్రయిస్తున్నారని, ప్రభుత్వ ఆధీనంలోని వైద్య కళాశాలలో క్యాంటీన్ నిర్వహణకు సంబంధించిన టెండర్, నిబంధనలు, ఆదాయ వనరులు, ఒప్పంద వివరాలను బహిరంగపరచాలని డిమాండ్ చేసారు. ఎలాంటి టెండర్ లేకుండా క్యాంటీన్ నిర్వహణ అప్పగించడానికి కారణాలు ఏమిటి, ఐదు సంవత్సరాల నిర్వహణకు ఒప్పందం కుదిరిందా, కుదిరితే ఏ నిబంధనల ప్రకారం కుదిరింది, ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఎంత, అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా క్యాంటీన్ నిర్వహణ జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే వెంటనే ప్రస్తుత నిర్వహణను నిలిపివేసి, పారదర్శకమైన టెండర్ ప్రక్రియ నిర్వహించి స్థానిక నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని కోరారు. అలాగే క్యాంటీన్ కేటాయింపుపై వచ్చిన 10 లక్షల ఆరోపణలపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణకు ఆదేశించాలని, వైద్య విద్యా శాఖ మంత్రి , డి ఎం ఈ అధికారులు కూడా స్పందించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అన్ని వ్యవహారాలు నిబంధనల ప్రకారం, పారదర్శకంగా జరగాలని, అధికారులు తమ ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకోకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని మద్దెల దినేష్ డిమాండ్ చేసారు. ఇట్టి విషయం పై డి ఎం ఈ, వైద్య శాఖ మంత్రి వర్యులు కి కూడా ఫిర్యాదు చేశామని వారు తెలిపారు.




## ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సంస్థ భద్రతలో కీలక పాత్ర

- బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి - ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి ఐడెంటిటీ కార్డులు, హాస్పిటల్ బుక్స్ అందజేత- ఆర్జీ- త్రీ జియం సుంకర మధుసూదన్





**రామగిరి, సెప్టెంబర్ 02:-** బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని రామగుండం–త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. సింగరేణి రామగుండం–త్రీ ఏరియాలో విధులు నిర్వహిస్తున్న వి.పి.వర్గీస్ సెక్యూరిటీ సర్వీస్ కంపెనీకి చెందిన 120మంది ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి బుధవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం–త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ పాల్గొని ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి ఐడెంటిటీ కార్డులు, హాస్పిటల్ బుక్స్ ను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సంస్థ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్నారని, తమ విధులను అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, సంస్థ ఆస్తులను కాపాడాలని, అనుక్షణం అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు.ఐడెంటి కార్డుల ద్వారా సిబ్బందికి అధికారిక గుర్తింపు లభించడం, హాస్పిటల్ బుక్స్ ద్వారా వైద్య సేవలను వినియోగించుకునే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం. రామచంద్రారెడ్డి, ఎస్వోటు జీఎం యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్, డివై పి ఎం ఎన్. వంశీధర్, సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామి, వి పి వర్గీస్ కాంట్రాక్టర్ శ్రీనివాసరావు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల పిట్ కార్యదర్శులు శ్రీనివాసరాజు, గోపతిరమేష్, కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు మబ్బు శంకర్, బి.కిరణ్ రెడ్డి, ఆకుల వెంకన్నతో పాటు ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలి

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య



**పెద్దపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తలపెట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్దపల్లి పట్టణంలోని 21వ వార్డ్ శాంతి నగర్ లో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య వార్డ్ ప్రజలకు మొక్కలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు తమ తమ ఇండ్లలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని రానున్న భావితరాల వారికి బంగారు భవిష్యత్తు ఇవ్వాలని రెండు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మున్సిపల్ కార్యాలయంలో అధికారికంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. కావున ప్రతి ఒక్క గౌరవ కౌన్సిలర్లు మీ యొక్క వార్డులలో చెట్లని ప్రతి ఒక్క ఇంటికి అందించి వాటిని సంరక్షించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ కుమార్, నర్సరీ ఇంచార్జ్ సదానందం, మెప్మా ఆర్పీ అజిత, నర్సరీ సిబ్బంది మరియు వార్డ్ మహిళలు పాల్గొన్నారు.

### రత్నాపూర్ గ్రామంలో తనయుని జ్ఞాపకార్థం విగ్రహం ఏర్పాటు



**రామగిరి, సెప్టెంబర్ 02:-**రత్నాపూర్ గ్రామానికి చెందిన రైతు జక్కుల ఆశాలు పెద్ద కుమారుడు జక్కుల సతీష్ గత ఏడాది అనారోగ్యంతో మృతి చెందాడు. కుమారుడి మృతితో తీవ్ర మనోవేదనకు గురైన కుటుంబ సభ్యులు, అతని జ్ఞాపకాలను పదిలంగా ఉంచుకునేందుకు తమ పంట పొలంలో సుమారు రూ.రెండు లక్షల వ్యయంతో సతీష్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.బుధవారం సతీష్ సంవత్సరికం సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, బంధువుల సమక్షంలో విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్ను తలచుకుని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. కుమారుడిపై తమకున్న ప్రేమ, అనుబంధానికి గుర్తుగా విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, సందవేన కుమార్, బోగి సతీష్, మేకల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలి

రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని టౌన్ :** రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం ఇంజనీరింగ్ విభాగం అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని జరుగుతున్నప్పుడు క్షేత్ర స్థాయిలో ఇంజినీర్లు పర్యవేక్షించాలని అన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకున్న పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని అన్నారు. పని దక్కించుకున్న కాంట్రాక్టర్ ప్రారశీభించకుండా జాప్యం చేస్తే నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శాంతి స్వరూప్ తో ఎ. ఇ. లు మీర్, మనోజ్ ,అన్వేష్ , సౌమ్య నరేష్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ, హెచ్ఐవీ నివారణపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి

● క్షయ లక్షణాలను గుర్తించి, అనుమానితులకు సకాలంలో పరీక్షలు నిర్వహించాలి ● హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవడంలో ఎలాంటి సిగ్గు, సంకోచం వద్దు ● అధిక ప్రమాద వర్గాలను గుర్తించి పరీక్షలు, కౌన్సెలింగ్ నిర్వహించాలి ● జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి :** జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం, హెచ్ఐవీ నివారణపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో క్షయ వ్యాధి నియంత్రణకు చేపడుతున్న కార్యక్రమాలు, వ్యాధి లక్షణాల గుర్తింపు, పరీక్షలు, చికిత్స తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, క్షయ నిర్మూలన లక్ష్యంగా ప్రతి గ్రామంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. క్షయ వ్యాధి ప్రధాన లక్షణాలు, వాటిని గుర్తించే విధానం, అవసరమైన పరీక్షలు, వ్యాధి నిర్ధారణ అయిన వారికి అందించే చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని సకాలంలో గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని, వ్యాధి నిర్ధారణ అయిన ప్రతి ఒక్కరికి పూర్తి స్థాయిలో చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పెద్దపల్లి జిల్లా హెచ్ఐవీ పరంగా అధిక ప్రమాదం ఉన్న జిల్లాగా ఉన్నందున హెచ్ఐవీ నివారణ, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవడంలో ఎవరూ సిగ్గుపడాల్సిన అవసరం లేదని, ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధిని గుర్తించి సకాలంలో వైద్య సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. మత్తు పదార్థాలను ఇంజెక్షన్ ద్వారా తీసుకునే సమయంలో ఒకే సూది, సిరంజిని పలువురు ఉపయోగించే వారు, ఒకేసారి ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది భాగస్వాములతో



లైంగిక సంబంధాలు కలిగి ఉన్నవారు హెచ్ఐవీ పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అధిక ప్రమాద వర్గాలను గుర్తించి వారికి గోప్యతతో పరీక్షలు, కౌన్సెలింగ్, అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో హెచ్ఐవీ వ్యాధి వ్యాప్తి, నివారణ, పరీక్షలు, చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. హెచ్ఐవీపై ఉన్న అపోహలు, భయాలను తొలగించేలా శాస్త్రీయ అవగాహన కల్పించాలని, ప్రజలు స్వచ్ఛందంగా పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. క్షయ, హెచ్ఐవీ నివారణ కార్యక్రమాల్లో సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పవిత్ర, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో హిందూ మహిళలే టార్గెట్‌గా లవ్ జిహాద్

● దోషులపై కాంగ్రెస్ ప్రభుత్వం కపటప్రేమ.. ● విద్యార్థినిలు, యువతులకు భద్రత కరువు ● నర్సు రేప్ ఘటన నిందితుడిని ఎంకౌంటర్ చేయాలి ● జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహిళా సురక్షావేధిక ఆధ్వర్యంలో ధర్నా

**పెద్దపల్లి ప్రతినిధి :** రాష్ట్రంలో హిందూ మహిళలే టార్గెటుగా లవ్ జిహాద్ మూకలు రెచ్చిపోతున్నాయని, విద్యార్థినిలు, యువతులకు భద్రత కరువయ్యిందని మహిళా సురక్షా వేధిక ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తెలంగాణాలో హిందూ మహిళలపై చోటుచేసుకున్న వరుస లవ్ జిహాద్ సంఘటనల నేపధ్యంలో బుధవారం మహిళా సురక్షా వేధిక ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ, హిందూ మహిళలను ప్రేమపేరుతో లోబరుచుకొని, బ్లాక్ మెయిల్ చేయడం, మతం మార్చడం, చిత్రహింసలకు గురిచేయడం వంటి ఘటనలు నిత్యం చోటుచేసుకుంటున్నా నిందితులపై కఠిన చర్యలను తీసుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి ముస్లీములకు ఆయుధంగా మారిందని, దీనివల్ల రోజుకో దారుణ ఘటన వెలుగులోకి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తుక్కుగూడ నర్సుపై జరిగిన అత్యాచారం హత్య కేసును నీరుగార్చే పనిలో ఉన్నారని, దోషిని బహిరంగంగా ఎంకౌంటర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఐటి కంపెనీల్లో సైతం ఉద్యోగినిలపై లైంగిక వేధింపులు, ఇల్లందులో బీటెక్ విద్యార్థినిపై మతమార్పిడి వేధింపులు, గోల్నాకాలో మహిళకు చెందిన ప్రయివేటు వీడియోలను చూపించి బెదిరింపులు, మాదాపూరులో మహిళా ఆత్మహత్య తదితర ఘటనపై సత్వర విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు.



హిందూ అమ్మాయిలు లవ్ జిహాద్ బారిన పడకుండా ఉండాలని, స్వధర్మం గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం ఇంకా బుజ్జగింపు విధానాలను వీడకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ధర్నా అనంతరం కలెక్టరేటు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ ఆందోళనలో ఠాకూర్ తారబాయి, కందుల సంధ్యారాణి, నిర్మల, భారతి, రాయకం ఝాన్సీ, రంగు వాణి, బండి మమత, అట్ల రజిత, బెజ్జంకి దిలీప్, కావేటి రాజగోపాల్, ఉయ్యాంకార్ సాయి కుమార్, రామగిరి అఖిల్, పూసల శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుగ్యాల జన్మదిన వేడుకలు.... యువతకు స్ఫూర్తి ప్రదాత దుగ్యాల ప్రదీప్ కుమార్

**పెద్దపల్లి ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జి దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి రూరల్ మండలంలోని దేవునిపల్లి గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నంబులాద్రి నరసింహస్వామి దేవాలయంలో పూజ, అర్చన కార్యక్రమలు నిర్వహించారు. పట్టణంలోని జండా చౌరస్తా వద్ద భారీ కేకు కట్ చేసి బాణాసంచా పేల్చి స్వీట్ల పంపిణీ, అన్నదానం, మాత శిశు ఆసుపత్రిలో పండ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు పెద్దపల్లి మండల అధ్యక్షులు సర్పంచ్ వేల్పుల రమేష్, పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ పెంజర్ల రాకేష్, మాట్లాడుతూ ప్రదీప్ కుమార్ నిరంతర మార్గదర్శిగా జాతీయ భావంతో విద్యార్థి దశ నుండే విద్యారంగ సమస్యలపై పోరాడి విద్యార్థి నాయకుడిగా 1997లో తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలం కావాలని రైతుల కోసం విద్యార్థుల కోసం తెలంగాణలోని బాసర నుండి శ్రీశైలం వరకు తెలంగాణ సస్యశ్యామలం యాత్ర చేసి తెలంగాణ ప్రజల మన్ననలు అందుకున్న అసలైన తెలంగాణ ఉద్యమ నాయకుడు ప్రదీప్ అన్న అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో విద్యార్థి నాయకుడిగా యువ నాయకునిగా ఎంతో మంది సాధారణ కార్యకర్తలను అసాధారణ నాయకులుగా తీర్చిదిద్దిన మార్గదర్శి యువతకు స్ఫూర్తి ప్రదాత దుగ్యాల ప్రదీప్ అన్న వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షునిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శిగా నియమించబడి నిరంతరం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రదీప్ అన్నగారు ఇక ముందు ఎన్నో పదవులు చేపట్టి ఆ పదవులకు వన్నె తెచ్చేలా మరియు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి అసెంబ్లీ ఎమ్మెల్యేగా ప్రదీప్ అన్న గెలవాలని దేవుని ఆశీస్సులు అన్నగారికి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తంగెడ రాజేశ్వర్ రావు, మేకల శ్రీనివాస్ పోల్సనీ సంపత్ రావు కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, వొల్లె తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, రాజం మహంత కృష్ణ మండల






అధ్యక్షులు సంపత్, శ్రీనువాస్, జాపతి రాజేష్, బొడ్డు పెల్లి అంజి, బోలవేణ సురేందర్, సుబ్బు మల్లయ్య, శీలరపు మహేష్, ముంజ రాజేంద్రప్రసాద్, మామిడి ఉమేష్, పడాల శ్రీధర్, అంజిబాబు తాళ్ళ లక్ష్మన్ కుక్క అంజి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అబద్ధపు హామీలను ప్రజలకు తెలియజేస్తాం...

● 420 హామీల మొదటి ముద్దాయి దుద్దిళ్ల శ్రీధరే... ● మానిఫెస్టో చూసి రాష్ట్రమంతా నవ్వుతున్నారు... ● అబద్ధాలతో మంథని పరువు తీస్తున్న దుద్దిళ్ల ● తండ్రి ఆశయాలంటే అక్రమ కేసులు పెట్టించడమా? ● ఆరు గ్యారెంటీలు అమలు చేసినంకనే ఓట్లకు రావాలె ● మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**పెద్దపల్లి ప్రతినిధి :** అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసాలను ప్రజలకు తెలియజేస్తామని, రాష్ట్రంలో 420హామీలపై ఎక్కడైనా కేసులు పెట్టాల్సి వస్తే దానిలో మొదటి ముద్దాయి దుద్దిళ్ల శ్రీధరేనని, ఆయనపై కేసు నమోదు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వేయి రోజులు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో 420 హామీల ఫ్లెక్సీ ప్రదర్శన తో నిరసన కార్యక్రమం చేపట్టి, బాకీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి వేయి రోజులు గడిచినా ఒక్క హామీ నెరవేర్చని చరిత్ర కాంగ్రెస్ పార్టీదని దుయ్యబట్టారు. చదువుకున్న వ్యక్తి అని తండ్రి కొడుకుల రూపాలు చూసి నియోజకవర్గ ప్రజలు ఎనిమిదిసార్లు ఓట్లు వేస్తే మంథని ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలను దుద్దిళ్ల కుటుంబం మోసం చేసిందని విమర్శించారు. గొప్పగా మానిఫెస్టో రాసిన దుద్దిళ్ల శ్రీధర్ ఆ మానిఫెస్టోను మర్చిపోయాడని, హామీలు అమలు చేయాలని ప్రశ్నించిన వారిపై పోలీసులతో కేసులు పెట్టిస్తున్నారని అన్నారు. ఇప్పటికే పోలీసులకు చెప్పామని అన్నాతమ్ముళ్లు చెప్పినట్లు వింటే అబాసుపాలు అవుతారని,అయినా కేసులు పెట్టి కోర్టులో చివాట్లు తింటున్నారని ఆయన తెలిపారు. తొమ్మిదిన్నర ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం దగా పడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అద్దం పట్టేలా మానిఫెస్టో రూపొందించామని దుద్దిళ్ల శ్రీధర్ గొప్పలు చెప్పుకున్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని హామీలు అమలు చేసి తెలంగాణను బంగారు బాటలో నడిపిస్తామని చెప్పిన మాటలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ప్రతీసారి తండ్రి ఆశయాల కోసం రాజకీయాల్లోకి వచ్చానని చెప్తున్న దుద్దిళ్ల శ్రీధర్ అసలు తండ్రి ఆశయాలేంటో చెప్పడం లేదన్నారు. సొంత గ్రామమైన ధన్వాడ ప్రభుత్వ పాఠశాలలో బెంచీలు, ఫ్యాన్లు సౌకర్యాలు లేక ప్రైవేటు స్కూళ్లకు పంపిస్తున్నారని, కనీసం పాఠశాలలో కనీస వసతులు కల్పించాలని, ఒక బెంచీ వేయించాలని దుద్దిళ్ల కుటుంబం ఏనాడు ఆలోచన చేయాలేదన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టించి జైలు పాలు చేయడమేనా మీ తండ్రి ఆశయాలని ఆయన విమర్శించారు. 420హామీలు కాకుండా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి ఏ ఒక్కటైనా అమలు చేశారా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి మహిళలకు 2500, 500లకే గ్యాస్ సిలిండర్లు ఇస్తామని, పింఛన్లు పెంచుతామని చెప్పారని, రైతుభరోసా, రైతు కూలీలకు 12వేలు, క్వింటాల్ వడ్లకు బోనస్, గృహజ్యోతి అని చెప్పి ఏ ఒక్కటి అమలు చేయకుండా మోసం చేశారని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితంగా ఉంటాడని, మంత్రులు ఇక్కడికి వచ్చి మరీ గొప్పలు చెప్పారని, ముఖ్యమంత్రి ఏం చెప్పాలన్నా దుద్దిళ్ల శ్రీధర్ ద్వారానే చెప్పుకుంటామని పొగిడారని, కానీ అందరు ఎమ్మెల్యేలు నియోజకవర్గానికి 3వేల ఇందిరమ్మ ఇండ్లు తెస్తే మంథని ఎమ్మెల్యే మంత్రి అయి ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడై 3వేల ఇండ్లు తెచ్చాడని ఆయన ఎద్దేవా చేశారు. అంటే మంత్రి పదవిని అడ్డు పెట్టుకుని తమ్ముడికి హైదరాబాద్‌లో నాలుగు ఆఫీసులు పెట్టించి వేల కోట్లు సంపాదించుకోవడానికేనా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో ఏటీఎం కార్డులు చూపించి యువతను, విద్యార్థులను మోసం చేసిన ఘనత దుద్దిళ్లదేనని అన్నారు. ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఏది అని అడిగితే కేసులు పెట్టించాడని ఆయన గుర్తు చేశారు. దేశంలో చదువుకున్న సన్నాసి ఎవరైనా ఉన్నారంటే అది దుద్దిళ్ల శ్రీధరేనని ఆయన విమర్శించారు. మంథని ప్రజలు ఎనిమిదిసార్లు ఓట్లు వేసి గెలిపిస్తే మంథనికి అపకీర్తి తీసుకువస్తున్నారని, మానిపెస్టో రాసింది మంథని ఎమ్మెల్యేనా అని రాష్ట్ర ప్రజలంతా నవ్వుకుంటున్నారని అన్నారు. అబద్దాలతో ఇంకా మంథని ప్రజలను మోసం చేస్తూనే ఉన్నాడని, హామీలు అమలు చేయకపోగా విదేశాలకు పోయి సిపాయి మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని ఇబ్బందులు పెట్టినా మానిఫెస్టోను ప్రజలకు చూపిస్తామని అన్నారు. మంథని అభివృద్ధి, భవిష్యత్ గురించి ఏనాడు ఆలోచన చేయడం లేదని, రోడ్ల విస్తరణ పేరుతో వ్యాపారాలను రోడ్డున పడేశాడని వాపోయారు. కూల్చివేతల్లో టౌన్‌లో ఒక న్యాయం రోడ్డు మీద వాళ్లకు ఒక న్యాయం చేస్తున్నారని, పట్టణంలో రోడ్ల విస్తరణ సమయంలో పరిహారం ఇచ్చారని, ఇక్కడ ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. వ్యాపారులు సైతం పరిహారం కోసం ప్రశ్నించకుండా ఉంటున్నారని, కేవలం దుద్దిళ్ల శ్రీధర్ , కాంగ్రెస్ పార్టీ అంటే భయపడుతున్నారని ఆయన అన్నారు. అధికారులు, పోలీసులను వాడుకుని ఎలా భయపెడుతున్నాడో ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలన్నారు. నియోజకవర్గాన్ని అబాసుపాలు చేసిన దుద్దిళ్ల శ్రీధర్ అంబేద్కర్ చౌరస్తాలో ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని, ఆరు గ్యారెంటీలు అమలు చేసిన తర్వాతనే ఓట్లు అడుగాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మోసకారి కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన 420 హామీలపై ప్రజలకు 'బాకీ కార్డులు' పంపిణీ.. 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన





**మిర్యాలగూడ, :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి నిరసన చేపట్టారు. అనంతరం ధర్నా నిర్వహించి, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ 'బాకీ కార్డులను' ప్రజలకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను 420 అడుగుల ఫ్లెక్సీపై ముద్రించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, ఉద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలను హామీల పేరుతో మోసం చేసిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, ఎండి. యూసుఫ్, దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఎండి. ఇలియాస్ ఖాన్, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, అంగోతు హతిరాం నాయక్, ఎండి. మగ్దూం పాషా, ఎండి. మాజీద్, ధనావత్ బాలాజీ నాయక్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, కుర్ర సేవ్యా నాయక్, చౌగాని బిక్షం గౌడ్, కుందూరు వీరకోటి రెడ్డి, అమరావతి సైదులు యాదవ్, చిర్ర మల్లయ్య యాదవ్, పాలుట్ల బాబయ్యతో పాటు వార్డు కౌన్సిలర్లు, ఇన్‌చార్జ్‌లు, దీ=ూ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ కమిటీ నాయకులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే చెల్లించాలి

విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం

ఏబీవీపీ వినతిపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ..




**సంగారెడ్డి జిల్లా పఠాన్ చేరు:** విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అవసరమైతే అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన స్పష్టం చేశారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో అందకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన స్కాలర్‌షిప్‌ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదని పేర్కొన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని, విద్యార్థుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం నుంచి సమాధానం కోరుతామని తెలిపారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు అశోక్, మేరాజ్ ఖాన్, చెన్నారెడ్డి, శ్రీకాంత్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది బదిలీలను తాత్కాలికంగా వాయిదా వేయాలని విజ్ఞప్తి



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి :** విద్యా సంవత్సరం మధ్యలో ఉన్నందున సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ సిబ్బంది బదిలీలను తాత్కాలికంగా వాయిదా వేయాలని సైబరాబాద్ పోలీస్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. పిల్లల పాఠశాల ఫీజులు, ప్రవేశాలు ఇప్పటికే పూర్తయిన నేపథ్యంలో ఈ సమయంలో బదిలీలు చేపడితే పోలీస్ సిబ్బంది ఆర్థికంగా, కుటుంబపరంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని కమిటీ సభ్యులు వివరించారు. ముఖ్యంగా పిల్లల విద్యకు ఇబ్బంది కలగకుండా బదిలీలను కొంతకాలం వాయిదా వేయాలని కోరారు. అలాగే త్వరలో జరగనున్న గణేష్ ఉత్సవాల సందర్భంగా భారీ బందోబస్తు విధులు నిర్వహించాల్సి ఉన్నందున, ప్రస్తుతం సిబ్బంది బదిలీలను నిలిపివేయడం ద్వారా విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ విజ్ఞప్తిపై పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ సానుకూలంగా స్పందిస్తూ, కమిటీ చేసిన విజ్ఞప్తిని సానుభూతితో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీపీ (అడ్మిన్) టి. అన్నపూర్ణ, ఐపీఎస్, ట్రెజరర్ జి. మల్లేశం, ఎస్ఐ, డైరెక్టర్లు ఎ. రాజేందర్, పీసీ, బి. బలవంత రెడ్డి, హెచ్‌సీ, సి. మల్లేశం, హెచ్‌సీ, పి. అశోక్, ఏఆర్‌పీసీ, జె. రాజిని, ఏఆర్‌డబ్ల్యూపీసీ, డి. పద్మలత తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం.. ప్రజాసంక్షేమమే ఆయనకు నిజమైన నివాళి

● మాదాపూర్‌లో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి :** దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో పేదలు, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ తీసుకున్న అనేక చారిత్రాత్మక నిర్ణయాలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకుని వారి జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ఆయన పాలన సాగించారని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, రైతు రుణాల ఉపశమనం వంటి కీలక నిర్ణయాలు తీసుకుని వ్యవసాయ రంగానికి అండగా నిలిచారని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ, 108 అత్యవసర సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రజోపయోగ కార్యక్రమాల ద్వారా పేద కుటుంబాలకు విద్య, వైద్యాన్ని మరింత చేరువ చేశారని తెలిపారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పెద్ద ఎత్తున చేపట్టడంతో పాటు మహిళా సాధికారత, సామాజిక భద్రతకు వైఎస్సార్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. ఆయన అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగిన వైఎస్సార్ పాలనను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ స్ఫూర్తిగా తీసుకుంటుందని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రుల నేతృత్వంలో ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అందించిన ప్రజాసేవా స్ఫూర్తి భావితరాలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తుందని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం కోసం పనిచేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్



పార్టీ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, నాయకులు సయ్యద్ గౌస్, సేవాలాల్ అధ్యక్షుడు నర్సింగ్ రావు, డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్, కున్యా నాయక్, భరత్ గౌడ్, రవీందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కట్ల శేఖర్ రెడ్డి, హున్యా నాయక్, కావూరి ప్రసాద్, పట్వారీ శశిధర్, మన్నేపల్లి సాంబశివ రావు, రాజేష్, రాములు గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, శివకుమార్, మారెళ్ల శ్రీనివాస్, రామస్వామి, అంతి రెడ్డి, జగన్, గోపాల్ నాయక్, నర్సింహ, లక్ష్మణ్, జావేద్, వెంకటేష్, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, నాయకులు శశిరేఖ, శ్రీజ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జయ, ఎన్ఎస్‌యూఐ చందానగర్ డివిజన్ అధ్యక్షుడు చంద్రమౌళి, శ్యామ్ నాయక్, పాండు నాయక్, సర్దార్, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, మరియా రాజు, ప్రేమ్, విజయ్ తదితరులు పాల్గొని వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు.

# మైనారిటీ మహిళలకు రూ.50 వేల ఆర్థిక చేయూత

● ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన కింద శేరిలింగంపల్లి నియోజకవర్గ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి :** మైనారిటీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం కొంగరకలాన్‌లోని రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ చీఫ్ విప్, శాసన మండలి సభ్యుడు పట్నం మహేందర్ రెడ్డి, శాసన మండలి సభ్యుడు దయానంద్ గుప్తా, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, శంకర్, అదనపు కలెక్టర్ కిరణ్మయి, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, యాదవ కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ తదితరులతో కలిసి గాంధీ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వశక్తితో ఎదగడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన కింద అర్హులైన మైనారిటీ మహిళలకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున 100 శాతం సబ్సిడీతో ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన 278 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1.39 కోట్ల విలువైన చెక్కులు అందజేసినట్లు వెల్లడించారు. ఈ సహాయంతో మహిళలు చిన్నతరహా వ్యాపారాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టి కుటుంబ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని గాంధీ తెలిపారు. మైనారిటీ మహిళలకు ఆర్థికంగా అండగా నిలవడంతో వారి కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. తుర్క కాషా



మైనారిటీలకు పనిముట్ల పంపిణీ తుర్క కాషా మైనారిటీలకు రాళ్ల కోత పనుల్లో ఉపయోగపడే జనరేటర్లు, పనిముట్ల కిట్లను కూడా పంపిణీ చేశారు. రాళ్ల కోత పనుల్లో ఎక్కువ శ్రమ, సమయం వెచ్చించాల్సి వచ్చేదని, ఆదాయం కూడా పరిమితంగా ఉండేదని గాంధీ తెలిపారు. జనరేటర్లు, పనిముట్ల కిట్లతో సమయం ఆదా కావడంతో పాటు శ్రమ తగ్గి, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసుకునే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. తద్వారా తుర్క కాషా కుటుంబాలు ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి ఈ పరికరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రూ.50 వేల ఆర్థిక సహాయం అందుకోవడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తమకు ఆర్థికంగా అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ఐఆర్-2026పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష

**సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ తెలిపారు**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి:** కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)-2026 ప్రక్రియను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ తెలిపారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్-2026 పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఓటర్లకు నోటీసుల జనరేషన్, నోటీసుల జారీ, విచారణల పురోగతిని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు తుది ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, అదే సమయంలో అర్హత లేని, మరణించిన లేదా ఇతర కారణాలతో తొలగించాల్సిన పేర్లను నిబంధనల ప్రకారం పరిశీలిస్తున్నామని అదనపు కలెక్టర్ విక్టర్ తెలిపారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పారదర్శకంగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఓటర్ల నమోదు, తొలగింపు, వివరాల సవరణకు సంబంధించిన ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 5, 6 మరియు 12, 13 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.కొత్తగా అర్హత పొందిన వారు ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని, అర్హత లేని లేదా మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపునకు ఫారం-7, ఓటరు పేరు, చిరునామా తదితర వివరాల్లో మార్పులు, సవరణలకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాలని అదనపు కలెక్టర్ విక్టర్ కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, ప్రొ. డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### నేడు కాంగ్రెస్ సంబురాలకై పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పిలుపు



**మానకొండూర్, సెప్టెంబర్2:** కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలన ముఖ్యమంత్రి నేతృత్వంలో విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా నేడు నియోజకవర్గ వ్యాప్తంగా సంబురాలు నిర్వహించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిస్తూ ఒక ప్రకటనను విడుదల చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుల ఆధ్వర్యంలో నేడు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే కోరారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న వారి వివరాలను ప్రజలకు తెలియజేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించిస్తూ అన్ని మండలాల్లో కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

## డిఫాల్ట్ రైస్ మిల్లర్ల బకాయిలను నెల రోజుల్లో వసూలు చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి :** డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వం పొందాల్సిన బకాయిలను రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం పూర్తిస్థాయిలో వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు సంబంధించిన ఆస్తులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సదరు రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధాన్యం విలువను రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం రికవరీ చేయాలని సూచించారు.డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లకు సంబంధించి తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు సమన్వయంతో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సంబంధిత రైస్ మిల్లర్ల ఆస్తుల వివరాలను పూర్తిస్థాయిలో గుర్తించి, బకాయిల రికవరీకి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించి, డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి మొత్తం బకాయి మొత్తాన్ని నెల రోజుల్లోగా పూర్తిగా వసూలు చేయాలని స్పష్టం చేశారు. బకాయిల వసూళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత గడువులో చర్యలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.డిఫాల్ట్ రైస్ మిల్లర్ల ఆస్తుల గుర్తింపు, రికార్డుల పరిశీలన, బకాయిల నిర్ధారణ తదితర అంశాల్లో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్దేశించిన గడువులో బకాయిల వసూళ్లు పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు బి. గంగయ్య, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

### పేద ముస్లిం మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ




**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్2:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ పేద మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం ఈరోజు కరీంనగర్ నగరంలోని ముస్లిం షాదీఖానాలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కరీంనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు గంగుల కమలాకర్ , జిల్లా మైనార్టీ అధ్యక్షులు ముహమ్మద్ తాజుద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరై పేద ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీఓ, డీఆర్ఓ ఇంచార్జ్ జిల్లా మైనార్టీ శాఖ అధికారి పాల్గొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ద్వారా పేద ముస్లిం మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు అవకాశం కలుగుతుందని కార్యక్రమంలో పేర్కొన్నారు.

## ప్రతి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తాం

**ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం: తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి :** మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధికి అండగా ఉంటామని, ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తానని మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు. బుధవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ, శ్రీ సాయి నగర్ కాలనీలకు చెందిన ప్రజలు కాలనీల్లో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై శ్రీకాంత్‌ను ఆయన నివాసంలో కలిశారు. కాలనీల సమస్యలను ఆయనకు వివరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఆయా కాలనీల్లో పర్యటించి సమస్యలను స్వయంగా పరిశీలిస్తామని తెలిపారు. ప్రజల నిత్యజీవితంలో ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. పెరుగుతున్న జనాభా, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, మౌలిక వసతులు, అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధి చెందేలా, ప్రజలు సౌకర్యవంతమైన జీవనం సాగించేలా అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీకి చెందిన దేవేందర్ రావు, మాధవరం గోపాల్ రావు, మురళి, లక్ష్మీనారాయణ, శ్రీ సాయినగర్ కాలనీకి చెందిన కరిముల్లా, శ్రీకాంత్ చౌదరి, వెంకట రమణ, ప్రశాంత్ రెడ్డి, రాజారెడ్డి, ప్రకాష్ రెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**సెప్టెంబర్ 4లోగా 3,408 ఇళ్ల ప్రతిపాదనలు పంపాలి కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి**



**కామారెడ్డి జిల్లా :** కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి మండల స్థాయి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. మండల స్థాయి అధికారులు తమకు కేటాయించిన 3,408 ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రతిపాదనలను సెప్టెంబర్ 4వ తేదీలోగా సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే రెండో విడతలో మంజూరైన 1,704 గృహాలకు వెంటనే మార్కౌట్ ఇవ్వడంతో పాటు, లబ్ధిదారులు నిర్మాణ పనులను ప్రారంభించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల మొదటి దశలో మంజూరైన ఇళ్లలో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను ప్రత్యేకంగా పర్యవేక్షించి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేలా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ ఎన్.వై. గిరి సూచించారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పథకం ద్వారా అందుతున్న సహాయాన్ని సకాలంలో అందిస్తూ, అర్హులైన ప్రతి లబ్ధిదారుని సొంతింటి కలను సాకారం చేసే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ (గృహములు), ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గోదావరిఖని 1టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి**

**సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు**



**గోదావరిఖని క్రైమ్ :** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి సూచించారు. గోదావరిఖని వి.టి.సి.లో సింగరేణి సూపర్‌వైజర్లు, ఉద్యోగులకు సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సోషల్ మీడియా వినియోగం, సమాజంలో ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై దుష్ప్రభావాలు తదితర అంశాలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతజూ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింక్‌లను నమ్మవద్దని సూచించారు. ఎవరితోనూ ఓటీపీ, బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం లేదా క్రెడిట్ కార్డు వివరాలు, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని తెలిపారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, తప్పుడు సమాచారం, అభ్యంతరకరమైన లేదా ఇతరులకు ఇబ్బంది కలిగించే పోస్టులను షేర్ చేయకుండా జాగ్రత్త వహించాలని వివరించారు. అదేవిధంగా వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవితంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వి.టి.సి. ఇన్‌చార్జి మాధవరెడ్డి, పోలీస్ సిబ్బంది, సింగరేణి సంస్థకు చెందిన సుమారు 100 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

### కుషాయిగూడలో మహిళ అదృశ్యం



**మేడ్చల్, సెప్టెంబర్ 02:** కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన అక్కినేని ఫణీంద్ర (36) ప్రైవేట్ ఉద్యోగి. ఆరు సంవత్సరాల క్రితం మనీదీపిక (30)ను వివాహం చేసుకున్నాడు. వీరికి ఓ కుమారుడు ఉన్నాడు. సెప్టెంబర్ 1న రాత్రి 10 గంటల సమయంలో ఫణీంద్ర తన భార్య, తల్లితో కలిసి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించాడు. సెప్టెంబర్ 2న ఉదయం 6 గంటలకు నిద్రలేచి చూడగా భార్య ఇంట్లో కనిపించలేదు. ఇంట్లో, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. ఆమె సెల్‌ఫోన్‌కు పలుమార్లు కాల్ చేసినా రింగ్ అవుతున్నప్పటికీ ఫోన్ ఎత్తలేదు. బంధువులు, తెలిసిన వారి వద్ద కూడా ఆరా తీసినా సమాచారం లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మనీదీపిక ఎత్తు సుమారు 5.3 అడుగులు, తెలుపు రంగు, తెలుగు, ఇంగ్లిష్ భాషలు మాట్లాడగలదని పోలీసులు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అదృశ్యమైన మహిళ ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రపంచకప్ కోసం రోహిత్ అనుభవం జట్టుకు ఎంతో అవసరం

## కోహ్లీ ప్రపంచంలోనే బెస్ట్ ఛేజర్, అల్టిమేట్ ఫినిషర్

### దక్షిణాఫ్రికా మాజీ క్రికెట్ దిగ్గజం జాంటీ రోడ్స్



భారత క్రికెట్ జట్టులో సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ప్రాముఖ్యతను దక్షిణాఫ్రికా మాజీ క్రికెట్ దిగ్గజం జాంటీ రోడ్స్ నొక్కిచెప్పాడు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టును సిద్ధం చేస్తున్న తరుణంలో రోహిత్ శర్మ అపారమైన అనుభవం టీమిండియాకు ఒక భారీ ఆస్తి అని అభిప్రాయపడ్డాడు. అదే సమయంలో విరాట్ కోహ్లీలోని గెలుపు తపన, దూకుడును ఒకప్పటి ఆస్ట్రేలియా జట్టుతో పోల్చి ప్రశంసలు కురిపించాడు. జియోస్టార్‌తో మాట్లాడుతూ జాంటీ రోడ్స్ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. “2027 ప్రపంచకప్ కోసం భారత జట్టు ప్రణాళికలు రచిస్తున్నప్పుడు, రోహిత్ శర్మ లాంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు జట్టులో ఉండటం అమూల్యమైనది. మనం తరచుగా ఆటగాళ్ల ప్రతిభ, వారి ప్రదర్శనల గురించే చర్చిస్తాం. కానీ, ప్రపంచకప్ లాంటి అత్యంత ఒత్తిడితో కూడిన టోర్నీల్లో మానసిక బలం అనేది చాలా కీలకం. ఈ విషయాన్ని సెలక్షన్‌లో అంతగా పట్టించుకోం” అని రోడ్స్ పేర్కొన్నాడు. తాను నాలుగు ప్రపంచకప్‌లు ఆడినా రెండు సెమీఫైనల్స్ దాటలేకపోయానని, ఆ టోర్నీల్లో ఒత్తిడి ఏ స్థాయిలో ఉంటుందో తనకు బాగా తెలుసని గుర్తుచేశాడు. ఇలాంటి పరిస్థితుల్లో రోహిత్ లాంటి ఆటగాడి అనుభవం జట్టుకు ఎంతో మేలు చేస్తుందని వివరించాడు. ఇప్పటివరకు 288 వన్డేల్లో 34 సెంచరీలు, 62 అర్ధ సెంచరీలతో దాదాపు 12 వేల పరుగులు చేసిన రోహిత్, 2019 ప్రపంచకప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రోహిత్ గురించి మాట్లాడుతూనే, జాంటీ రోడ్స్ విరాట్ కోహ్లీపై కూడా ప్రశంసల వర్షం కురిపించాడు. కోహ్లీలోని గెలుపు కసిని, దూకుడును ఒకప్పటి ఆస్ట్రేలియా జట్టుతో పోల్చాడు. “ఒకప్పుడు ప్రపంచకప్‌లను ఆస్ట్రేలియా ఎలా శాసించిందో మనం చూశాం. గెలవాలనే వారి తపన, దూకుడు అమోఘం. సరిగ్గా అలాంటి గెలుపు ఆకలి విరాట్ కోహ్లీలో కనిపిస్తుంది. జట్టును గెలిపించాలనే సంకల్పం అతనిలో బలంగా ఉంటుంది” అని రోడ్స్ అన్నాడు. ప్రపంచంలోనే బెస్ట్ ఛేజర్‌గా, టీమిండియాకు అల్టిమేట్ ఫినిషర్‌గా కోహ్లీ నిలిచాడని కొనియాడాడు. “ఛేజింగ్‌లో కోహ్లీ స్థిరంగా రాణించడం, జట్టును విజయతీరాలకు చేర్చాలనే అతని పట్టుదలను తెలియజేస్తుంది. అతను పోటీని, పోరాటాన్ని ఇష్టపడతాడు. కెప్టెన్‌గా ఉన్నా లేకపోయినా, భారత్ గెలవాలనే అతని డ్రైవ్ మాత్రం మారదు” అని జాంటీ రోడ్స్ స్పష్టం చేశాడు. 314 వన్డేల్లో 54 సెంచరీలతో దాదాపు 15 వేల పరుగులు చేసిన కోహ్లీ గణాంకాలే అతని సత్తాను తెలియజేస్తాయని అన్నాడు.

స్పోర్ట్స్



## టాస్ వేయడానికే రోజంతా పడుతుంది

### పాక్‌ను ట్రోల్ చేసిన పీటర్సన్!

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో వరుసగా 2 మ్యాచ్‌లు ఓడిపోయిన పాకిస్థాన్ జట్టు తీవ్ర ఒత్తిడిలో కూరుకుపోయింది. మూడో టెస్టుకు ముందే మహమ్మద్ రిజ్వాన్, ఇమామ్ ఉల్ హక్, సల్మాన్ అఘాలతో సహా ఏడుగురు ఆటగాళ్లను స్వదేశానికి పంపివేస్తూ పీసీబీ తీసుకున్న నిర్ణయం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సీనియర్లను ఇంటికి పంపి వారి స్థానంలో ఐదుగురు అరంగేట్రం చేయని కొత్త ఆటగాళ్లను ఎంపిక చేయడంపై సోషల్ మీడియాలో నెటిజన్లు, మాజీ క్రికెటర్లు పెద్ద ఎత్తున వ్యంగ్యాస్త్రాలు విసురుతున్నారు. ఈ పరిణామాలపై ఇంగ్లాండ్ మాజీ సారథి కెవిన్ పీటర్సన్ తనదైన శైలిలో స్పందించాడు. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్‌పై హాస్యభరితమైన కామెంట్లు చేశారు. “ప్రతి మ్యాచ్‌కి ముందు జరిగే విలేకరుల సమావేశంలో జట్లలో జరిగిన మార్పుల గురించి వ్యాఖ్యాతలు కెప్టెన్లను అడుగుతారు. ఇప్పుడు నా ఫ్రెండ్ బాబర్‌కు అది చాలా సుదీర్ఘమైన సమావేశం కానుంది. ఈ లెక్కన టాస్ వేసే ఘట్టం మ్యాచ్‌కి ఒక రోజు ముందే ప్రారంభించాలేమో” అంటూ సామాజిక మాధ్యమాల వేదికగా ఎద్దేవా చేశారు. మరోవైపు పాకిస్థాన్ మాజీ కెప్టెన్, వ్యాఖ్యాత రమీజ్ రాజా కూడా తన సొంత క్రికెట్ బోర్డుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాడు. “క్రికెట్ చరిత్రలో సిరీస్ మధ్యలో ఒక జట్టు ఇలా ఏడుగురు ఆటగాళ్లను, కోచ్‌లను మార్చడం నేను ఎప్పుడూ చూడలేదు. పాకిస్థాన్ నిజంగా ఒక కొత్త ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇది ఫుట్‌బాల్ మ్యాచ్‌లా ఉంది.. సీజన్ మధ్యలోనే మేనేజర్‌ను తీసేసినట్లు చేస్తున్నారు. మరో పది రోజులు ఆగి సిరీస్ ముగిసాక ఈ నిర్ణయం తీసుకుంటే బాగుండేది” అని రమీజ్ రజా పేర్కొన్నాడు. ఇంగ్లాండ్‌తో మూడో టెస్టుకు ముందు పాక్ జట్టులో మహమ్మద్ ఇమ్రాన్ జూనియర్, సాద్ బైగ్, రాజావుల్లా, అరాఫత్ మిన్హాస్, ఇమ్రాన్ రంధావా వంటి ఐదుగురు అన్ క్యాప్డ్ ఆటగాళ్లను ఎంపిక చేశారు. వీరికి తోడు హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్‌లను తొలగించి వారి స్థానంలో మైక్ హెస్సన్, యాష్లే నాఫ్కేలను నియమించారు. ఎన్నో వివాదాలు, ట్రోల్స్ మధ్య సెప్టెంబర్ 9న బర్మింగ్‌హామ్ వేదికగా జరగనున్న ఆఖరి టెస్టులో బాబర్ సేన ఎలాంటి ప్రదర్శన చేస్తుందో చూడాలి.

## బంతికి ఉమ్మి రాయడంపై నిషేధం తొలగింపు

ఐపీఎల్ 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభంకానుంది. ఈ క్రమంలో ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా బీసీసీఐ ఓ నిర్ణయం తీసుకుంది. బంతికి ఉమ్మి రాయడంపై ఉన్న నిషేధాన్ని తొలగించింది. గురువారం ముంబయిలో ఐపీఎల్ కెప్టెన్ల సమావేశం జరిగింది. మెజారిటీ కెప్టెన్‌లు బంతికి లాలజలం రాయడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలనే ప్రతిపాదనకు అంగీకరించారు. దీంతో బీసీసీఐ తాజా నిర్ణయం తీసుకుంది. బంతిని రివర్స్ స్వింగ్ చేసే క్రమంలో పేసర్లు ఉమ్మిని బంతికి రాస్తుంటారు. ప్రధానంగా టెస్టు క్రికెట్లో దీని ప్రభావం ఎక్కువ. కానీ, కరోనా సమయంలో ఐసీసీ బంతిపై ఉమ్మి రాయడాన్ని నిషేధించింది. తర్వాత ఐపీఎల్‌లోనూ దీన్ని అమలు చేశారు. భారత స్టార్ పేసర్ మహ్మద్ షమి, టిమ్ సౌథీతో పాటు చాలా మంది పేసర్లు ఈ మధ్య ఉమ్మిపై నిషేధాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఐపీఎల్‌లో నిషేధం ఎత్తివేయడం వల్ల ఐసీసీ కూడా ఆ దిశగా చర్యలు తీసుకోక తప్పకపోవచ్చు. కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో సలైవా వాడటంపై నిషేధం విధించారని, ఇప్పుడు పరిస్థితులు మెరుగు పడిన నేపథ్యంలో తిరిగి ఆ వెసులుబాటును కల్పించాలని పలువురు క్రికెటర్లు కోరుతున్నారు. భారత్ వెటరన్ మహ్మద్ షమీ, సౌతాఫ్రికా మాజీ పేసర్ వెర్నన్ ఫిలాండర్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ టిమ్ సౌతీ ఈ వెసులుబాటును కలిపించాలని ఐసీసీని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్లో ఈ వెసులుబాటును కల్పించడం, చాలామంది బౌలర్లు ఊరట కలిగించనుంది. నిజానికి టెస్టుల్లో ఈ వెసులుబాటు వల్ల ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. అయితే వైట్ బాల్ క్రికెట్లో కూడా ఎంతో కొంత ప్రయోజనం ఉంటుందనే నేపథ్యంలోనే ఐపీఎల్ యాజమాన్యం ఈ నిర్ణయం వైపు మొగ్గు చూపిందనే టాక్ నడుస్తోంది. ఇప్పటివరకు డీఆరెస్ అంటే డెసిషన్ రివ్యూ సిస్టమ్ ను కేవలం ఔట్, నాటౌట్ , నోబాల్, వైడ్ బాల్ వరకే లీగ్ లో వాడేవారు.

## సీఎస్‌కేను మరో రెండేళ్లు నిషేధించండి!

### చెన్నై జట్టు అభిమానుల డిమాండ్

చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) ఫ్రాంచైజీని మరో రెండేళ్ల పాటు నిషేధించాలని ఆ జట్టు అభిమానులే డిమాండ్ చేస్తున్నారు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ.. టికెట్ల విషయంలో అభిమానులను దారుణంగా మోసం చేసిందని ఆరోపిస్తున్నారు. టికెట్లను అధిక ధరలకు విక్రయించడమే కాకుండా.. సగం టికెట్లను మాత్రమే ఆన్‌లైన్‌లో పెట్టారని మండిపడుతున్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మార్చి 23(ఆదివారం)న చెపాక్ మైదానం వేదికగా ముంబై ఇండియన్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ల అమ్మకాలు బుధవారమే ప్రారంభమయ్యాయి. చెన్నై చెపాక్ స్టేడియానికి 40 వేల సీటింగ్ కెపాసిటీ ఉండగా.. ఇందులో 35వేలకు పైగా టికెట్లను ఆన్‌లైన్ ద్వారా విక్రయించాలి. అయితే ఆన్‌లైన్‌లో రిలీజ్ చేసిన క్షణాల్లోనే టికెట్లన్నీ అయిపోయాయి. టికెట్ల కోసం గంటలకొద్దీ ఆన్‌లైన్ వేదికగా వేచి ఉన్నా.. దొరకలేదని, అసలు టికెట్లు ఆన్‌లైన్ ద్వారా అమ్మడం లేదని సీఎస్‌కే ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. స్టేడియంలోని సగం టికెట్లను తెలిసిన వారికే ఇస్తున్నారని, మరికొన్ని బ్లాక్‌లో అమ్ముతున్నారని ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. 40 వేల టికెట్లు మాత్రమే ఉండగా.. ఈ మ్యాచ్ కోసం రెండు లక్షల యాభై వేల మంది వేచి చూసినట్లు గణంకాలు చెబుతున్నాయి. చెన్నైలో ధోనీకి ఫుల్ క్రేజ్ ఉండటంతో పాటు ముంబై ఇండియన్స్ తరఫున రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ బరిలోకి దిగుతుండటం కూడా టికెట్లను డిమాండ్‌ను అమాంతం పెంచినట్లు తెలుస్తోంది. చెపాక్ స్టేడియంలో కనీస టికెట్ ధరనే రూ. 1400గా ఉండగా.. బ్లాక్‌లో ఒక్కో టికెట్‌ను 10 రెట్లు పెంచి అమ్ముతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే చెన్నై సూపర్ కింగ్స్‌ను మరో రెండేళ్ల పాటు నిషేధం విధించాలని సోషల్ మీడియా వేదికగా ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. గతంలో స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో పాటు రాజస్థాన్ రాయల్స్‌పై రెండేళ్ల పాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే.





## తేలిపోనున్న రోహిత్ భవితవ్యం..

### బీసీసీఐ కీలక సమావేశం

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) అత్యున్నత స్థాయి సమావేశానికి సిద్ధమైంది. గురువారం ముంబైలోని బీసీసీఐ హెడ్ క్వార్టర్స్‌లో ఈ మీటింగ్ నిర్వహించనుంది. ఈ సమావేశానికి సంబంధించిన ఎజెండాను అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. ఐర్లాండ్, ఇంగ్లండ్, శ్రీలంక పర్యటనల్లో భారత జట్టు ప్రదర్శనపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, బీసీసీఐ సీఓఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ హాజరుకానున్నారు. టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వర్చువల్‌గా పాల్గొననున్నాడు. సీసీ టీ20 ప్రపంచ కప్ విజయానంతరం.. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో భారత్ జట్టు దారుణంగా విఫలమైంది. వరుసగా 6 టీ20 మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించలేకపోయింది. ఈ ఫలితాలపై బీసీసీఐ అప్పట్లోనే ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వైఫల్యాలపై ఖచ్చితంగా సమీక్ష చేస్తామని సెక్రటరీ దేవజిత్ సైకియా అప్పట్లోనే మీడియాకు తెలిపారు. కానీ అనివార్య కారణాల వల్ల ఈ సమావేశం ఇప్పటి వరకు జరగలేదు. భారత జట్టు ప్రదర్శనతో పాటు భవిష్యత్తు ప్రణాళికలపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నారు. టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ భవితవ్యంపై బీసీసీఐ, సెలెక్షన్ కమిటీల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. వన్డే ప్రపంచకప్ 2027 వనకు రోహిత్ శర్మ జట్టులో కొనసాగడం కష్టమని వార్తలు వచ్చాయి. రోహిత్ రిటైర్మెంట్ అంటూ కూడా పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ వార్తలను బీసీసీఐ ఖండించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే రోహిత్ శర్మ భవితవ్యంపై కూడా ఈ సమావేశంలో చర్చించినున్నట్లు తెలుస్తోంది. జట్టులో కొనసాగించాలా? వద్దా? అనేదానిపై బీసీసీఐ, మేనేజ్‌మెంట్ ఏకాభిప్రాయానికి రానుంది. ఈ సమావేశం అనంతరం రోహిత్ భవితవ్యంపై స్పష్టత రానుంది. అప్‌కమింగ్ న్యూజిలాండ్ పర్యటనలో అనుసరించాల్సి వ్యూహాలపై కూడా చర్చ జరగనుంది. అంతేకాకుండా జట్టు వేధిస్తున్న ఆటగాళ్ల గాయాల బెడద గురించి సుదీర్ఘంగా చర్చించనున్నారు. ముఖ్యంగా సీఓఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్‌ను వివరణ కోరనున్నారు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం పొడగింపుతో పాటు, భారత జట్టు నిర్వహణలో వీవీఎస్ లక్ష్మణ్‌కు మరిన్ని కీలక బాధ్యతలు అప్పగించే అంశంపై కూడా చర్చలు జరగవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సెప్టెంబర్ 18న బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) కంటే ముందే ఈ ఉన్నత స్థాయి భేటీ జరుగుతుండటంతో.. ఇక్కడ తీసుకునే నిర్ణయాలు భారత క్రికెట్ భవిష్యత్తును నిర్దేశిస్తాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పాక్ క్రికెట్‌ను కుదిపేస్తున్న వివాదాలు

ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న పాకిస్థాన్ క్రికెట్ జట్టులో చోటుచేసుకున్న ఊహించని మార్పుల సంచలనం చల్లారకముందే పీసీబీకి మరో పెద్ద షాక్ తగిలింది. పాకిస్థాన్ క్రికెట్ సెలక్షన్ కమిటీలో సభ్యుడిగా ఉన్న ఆ జట్టు మాజీ కెప్టెన్ మిస్బా ఉల్ హక్ .. తన పదవికి రాజీనామా చేశాడు. లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ చేతిలో 194 పరుగుల తేడాతో ఘోర పరాజయం పాలైన తర్వాత పీసీబీ తీసుకున్న నిర్ణయాలు క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ క్రమంలోనే మిస్బా బోర్డుకు తన నిర్ణయాన్ని వెల్లడించాడు. మూడో టెస్టుకు ముందు మహమ్మద్ రిజ్వాన్, ఇమామ్ ఉల్ హక్, సల్మాన్ అఘా వంటి ఏడుగురు ప్రధాన ఆటగాళ్లను జట్టు నుంచి తప్పించడం, అలాగే ప్రధాన కోచ్ సర్ఫరాజ్ అహ్మద్‌ను తొలగించడం వంటి నిర్ణయాల్లో మిస్బాను బోర్డు సంప్రదించలేదని తెలుస్తోంది. జాతీయ ఎంపిక కమిటీలో కీలక సభ్యుడిగా ఉన్నప్పటికీ, తన అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంపై అతడు తీవ్ర అసంతృప్తి చెందాడు. ఈ క్రమంలోనే సెలెక్టర్ పదవితో పాటు లాహోర్‌లోని నేషనల్ క్రికెట్ అకాడమీ బ్యాటింగ్ కన్సల్టెంట్ బాధ్యతల నుంచి కూడా తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఇంగ్లాండ్‌తో సిరీస్ 0–2తో చేజారడం, మూడో టెస్టులో ఘోర పరాభవం నుంచి తప్పించుకునేందుకు పీసీబీ ఏకంగా ఐదుగురు సరికొత్త అన్ క్యాప్డ్ ఆటగాళ్లను జట్టులోకి తీసుకుంది. అరాఫత్ మిన్హాస్, మహమ్మద్ ఇమ్రాన్ జూనియర్, సాద్ బైగ్, మహమ్మద్ ఇమ్రాన్ రంధావా, రాజావుల్లా వంటి యువ ఆటగాళ్లను జట్టులో చేర్చింది. పరిమిత ఓవర్ల జట్టు కోచ్‌గా ఉన్న మైక్ హెస్సన్‌ను టెస్ట్ జట్టుకు కూడా హెడ్ కోచ్‌గా



నియమించింది. అయితే గత 20 టెస్టుల్లో 15 ఓటములతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న పాకిస్థాన్ జట్టులో ఈ మార్పులు ఎలాంటి ఫలితాన్ని ఇస్తాయో వేచి చూడాలి. పాకిస్థాన్ క్రికెట్ బోర్డులో మిస్బా ఉల్ హక్ చాలా ఏళ్లుగా భాగంగా ఉన్నాడు. 2019లో అతడు ఒకే సమయంలో హెడ్ కోచ్, చీఫ్ సెలెక్టర్‌గా వ్యవహరించాడు. ఆ తర్వాత 2020లో చీఫ్ సెలెక్టర్ పదవికి, 2021లో హెడ్ కోచ్ బాధ్యతలకు స్వస్తి చెప్పాడు. తిరిగి 2023లో సలహాదారుగా, 2024 మార్చిలో నాలుగో సభ్యుడిగా సెలక్షన్ కమిటీలో చేరాడు. ఇటీవల ముల్తాన్‌లో జరిగిన జాతీయ ఛాంపియన్స్ కప్‌లో పాకిస్థాన్ గోల్డ్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించి విజేతగా నిలిపారు. కానీ ప్రస్తుత సంక్షోభ పరిణామాల నేపథ్యంలో మిస్బా.. పీసీబీకి పూర్తిగా దూరమయ్యాడు.

# విశ్వజి

# వానాకాలంలో పచ్చళ్లు పాడవకుండా ఉండాలంటే ఏం చేయాలి?..





## ఈ టిప్స్ పాటిస్తే

### ఎన్నాళ్లయినా ఫ్రెష్‌గా..

ఎండాకాలం అయిపోయి వర్షాకాలం వచ్చేస్తోంది. అయితే సాధారణంగా ఎండాకాలంలో ఆవకాయ, మాగాయ, నిమ్మకాయ అనేక రకాల పచ్చళ్లను తయారుచేసి పెట్టుకుంటారు. వర్షాకాలంలో వేడి వేడి అన్నంలో కాస్త నెయ్యి, ఓ ముక్క ఊరగాయ వేసుకుని తింటే ఆ రుచే వేరు. అయితే వానాకాలంలో చాలామందికి అతిపెద్ద సమస్య ఊరగాయలు పాడైపోవడం, బూజు పట్టడం. గాలిలో తేమ అధికంగా ఉండటం, వాతావరణం చల్లబడటం వంటి కారణాలతో ఊరగాయలు త్వరగా చెడిపోయే ప్రమాదం ఉంటది. ఊరగాయ పెట్టడం ఎంత కళో..దాన్ని ఎక్కువ కాలం ఫ్రెష్ గా, రుచిగా కాపాడుకోవడం కూడా అంతే నైపుణ్యం. ఈ వర్షాకాలంలో మన ఊరగాయలను పాడవకుండా, వాటి అద్భుతమైన రుచిని నెలల తరబడి ఎలా ఆస్వాదించాలో ఇక్కడ చూడండి. గాజు జాడీలు ఊరగాయలను నిల్వ చేయడానికి ప్లాస్టిక్ లేదా స్టీల్ డబ్బాల కన్నా గాజు జాడీలే ఉత్తమం. ఇవి రసాయన ప్రతిచర్యలకు లోనుకావు. ఊరగాయ రుచిని, స్వచ్ఛతను కాపాడతాయి. జాడీని ఉపయోగించే ముందు వేడినీళ్లతో శుభ్రంగా కడిగి, పూర్తిగా ఆరబెట్టాలి. అందులో ఏమాత్రం తడి ఉండకూడదు. ఊరగాయను జాడీలో వేసిన తర్వాత పైన తప్పకుండా ఆవనూనె లేదా నువ్వుల నూనె పొరలా వేయాలి. ఈ నూనె పొర ఒక రక్షణ కవచంలా పనిచేసి గాలి, తేమ లోపలికి చేరకుండా అడ్డుకుంటుంది. ప్రతిసారీ ఊరగాయ తీసినప్పుడు నూనె పొర సరిగ్గా ఉందో లేదో గమనించండి. శుభ్రమైన చెంచా తరచుగా మనం చేసే పొరపాటు ఏంటంటే.. ఊరగాయ లేదా పచ్చడిని జాడీలో నుంచి తీయడానికి తడి లేదా మనం అన్నం తిన్న చెంచాను ఉపయోగిస్తుంటాం. అయితే ఇట్ల చేయడం వల్ల ఊరగాయలోకి తేమ, ఇతర పదార్థాలు చేరి త్వరగా చెడిపోతుంది, బూజు పడుతుంది. కాబట్టి ఊరగాయను తీయడానికి ఎల్లప్పుడూ పొడిగా, శుభ్రంగా ఉన్న చెంచానే వాడండి. అలాగే ఉపయోగించిన తర్వాత జాడీ మూతను గాలి చొరబడకుండా గట్టిగా మూసివేయడం మర్చిపోకండి. వెనిగర్ లేదా సిట్రిక్ యాసిడ్ వర్షాకాలంలో ఊరగాయలను కాపాడుకోవడానికి వెనిగర్ లేదా సిట్రిక్ యాసిడ్ ఒక అద్భుతమైన ఉపాయం. ఇవి సహజసిద్ధమైన పరిరక్షకాలుగా పనిచేస్తాయి. ఊరగాయ కలిపేటప్పుడు లేదా కలిపిన తర్వాత ఒకటి లేదా రెండు చెంచాల వైట్ వెనిగర్ లేదా ఆపిల్ సైడర్ వెనిగర్ కలపండి. ఇది ఊరగాయ లెవల్ ని తగ్గించి, బ్యాక్టీరియా, ఫంగస్ వంటి పెరుగుదలను అరికడుతుంది. సిట్రిక్ యాసిడ్ కూడా ఇదే విధంగా పనిచేస్తుంది. ఇది పొడి రూపంలో మార్కెట్లో సులభంగా దొరుకుతుంది. చిటికెడు సిట్రిక్ యాసిడ్ కలిపితే సరిపోతుంది. ఈ రెండూ ఊరగాయను సురక్షితంగా ఉంచడమే కాకుండా దాని సహజమైన రుచిని కూడా కాపాడతాయి. ఎండలో ఆరబెట్టడం ఊరగాయ పర్ఫెక్ట్ గా రావాలన్నా, ఎక్కువ కాలం నిల్వ ఉండాలన్నా అందులో వాడే ముడి పదార్థాలు (కాయలు, ముక్కలు), మసాలా దినుసులు పూర్తిగా పొడిగా ఉండాలి. తేమ అన్నది ఉండకూడదు. ముఖ్యంగా వర్షాకాలంలో ఇది కొంచెం కష్టమైన పనే అయినా, ఎండ తగిలినప్పుడు ఒకటి రెండు రోజులు ఎండబెట్టడం తప్పనిసరి. ఊరగాయలో తేమ ఎంత తక్కువగా ఉంటే, అది అంత ఎక్కువ కాలం మన్నుతుంది. ప్రియుడితో పత్తాపారం కోసం..తల్లి ఫుడ్ లో నిద్రమాత్రలు కలుపుతున్న 15 ఏళ్ల కూతురు..చివరికి షాకింగ్! నిరంతర పర్యవేక్షణ ఊరగాయ జాడీని ప్రతి వారం లేదా పదిహేను రోజులకోసారి తనిఖీ చేస్తూ ఉండాలి. పైన ఏమైనా చిన్నపాటి బూజు ఏమాత్రం కనిపించినా, వెంటనే ఆ భాగాన్ని జాగ్రత్తగా తీసివేసి, అవసరమైతే కొద్దిగా నూనె కలపండి. ఊరగాయ రంగు, వాసనలో ఏమైనా తేడా ఉంటే గమనించండి. ఈ చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే చాలు, వర్షాకాలంలో కూడా మీ ఊరగాయలు నెలల తరబడి తాజాగా, రుచిగా ఉంటాయి.



## ప్రతిరోజూ ఈ గడ్డి జ్యూస్ తాగితే అద్భుతమైన ఫలితాలు మీసొంతం..

### సూపర్ పవర్స్ పక్కా

కాలం మారుతున్న కొద్దీ మనుషులు కూడా మారుతున్నారు. ప్రతిరోజూ ఎదో ఒక వైరస్, ఎదో ఒక ప్రమాదం పొంచిఉండే అవకాశం ఉండడంతో మనుషులందరూ ఆరోగ్యంపై ఎక్కువగా ద్రుష్టి సారిస్తున్నారు. అందులో భాగంగానే చాలా మంది లేత గోధుమ గడ్డిని జ్యూస్ మాదిరిగా చేసుకొని తాగుతున్నారు. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో చాలా రకాల పోషక విలువలు దాగి ఉన్నాయి. ఇవి మనిషిని ఆరోగ్యంగా ఉండడంతో పాటు అనేక రకాల ప్రయోజనాలను చేకూరుస్తాయి. ఇందులో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అందుకే చాలా మంది వీటి జ్యూస్ తాగేందుకు ఇష్టపడుతున్నారు. అయితే ఈ జ్యూస్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? దీని తాగడం వలన ఎలాంటి ఫలితాలు వస్తాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. కావలసిన పదార్థాలు: గోధుమ గడ్డి: ఒక కప్పు నీరు: అర కప్పు నిమ్మరసం: ఒక టీస్పూన్ తేనె: ఒక టీస్పూన్ “నోట్లో మెత్తగా కరిగిపోయేలా..మైసూర్ పాక్ ని ఇంట్లోనే ఈజీగా ఇలా చేసుకోండి..స్వీట్ షాపుని మించిన టేస్ట్” తయారుచేయు విధానం: గోధుమ గడ్డిని చిన్న ముక్కలుగా కత్తిరించుకోవాలి. మిక్సీ జార్‌లో గోధుమ గడ్డి, నీరు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వడకట్టి, జ్యూస్‌ను వేరు చేయాలి. రుచి కోసం నిమ్మరసం, తేనె కలుపుకోవచ్చు. తాజాగా తయారుచేసిన జ్యూస్‌ను వెంటనే తాగాలి. ఎలా తాగాలి: గోధుమ గడ్డి జ్యూస్‌ను ఉదయం ఖాళీ కడుపుతో తాగడం మంచిది. రోజుకు 30-60 మి.లీ. జ్యూస్ తాగవచ్చు. మొదట్లో తక్కువ మోతాదులో ప్రారంభించి, నెమ్మదిగా పెంచుకోవచ్చు. గోధుమ గడ్డి జ్యూస్ కొందరికి వికారం కలిగిస్తుంది. దీనిని నివారించడానికి, నిమ్మరసం లేదా అల్లం రసం కలుపుకోవచ్చు. ప్రయోజనాలు: “రాయలసీమ స్పెషల్ వంకాయ అలసందల పులుసు..ఎలా చేసుకోవాలంటే” రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలోని విషపదార్థాలను తొలగిస్తుంది. రక్తహీనతను నివారిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. చర్మం, జుట్టు ఆరోగ్యానికి మంచిది. శరీరానికి శక్తిని అందిస్తుంది. క్యాన్సర్ కణాలతో పోరాడుతుంది. కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గమనిక: గోధుమ గడ్డి జ్యూస్ తాగడం వల్ల కొందరికి వికారం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు రావచ్చు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు గోధుమ గడ్డి జ్యూస్ తాగే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, వైద్యుడిని సంప్రదించిన తర్వాతే గోధుమ గడ్డి జ్యూస్ తాగాలి.

# ప్రతిరోజూ ఒక్క గ్లాస్ ఈ జ్యూస్ తాగితే 50 ఏళ్ళు వచ్చినా 25 ఏళ్ల మాదిరిగా కనిపిస్తారు



మనందరికీ బీట్‌రూట్ తెలిసిందే. ఇది సమృద్ధిగా పోషకాలు, విటమిన్స్ కలిగిన ఒక దుంప జాతికి చెందిన కూరగాయ. దీని కూర తినడం లేదా, దీని రసం తాగడం వలన శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఈ బీట్‌రూట్ రసంలో అనేక నైట్రేట్లు, యాంటీ యాక్సిడెంట్లు, విటమిన్స్ ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సిన శక్తిని అందించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మ సౌందర్యానికి కూడా చాలా బాగా పని చేస్తాయి. అయితే ప్రతిరోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగడం వలన ఎలాంటి ఫలితాలు వస్తాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. బీట్‌రూట్ జ్యూస్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు: గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం: “నోట్లో మెత్తగా కరిగిపోయేలా..మైసూర్ పాక్ ని ఇంట్లోనే ఈజీగా ఇలా చేసుకోండి..స్వీట్ షాపుని మించిన టేస్ట్” బీట్‌రూట్‌లో ఉన్న నైట్రేట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా గుండె జబ్బులు, స్ట్రోక్ వంటివి వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మెదడు ఆరోగ్యం: బీట్‌రూట్‌లోని నైట్రేట్లు మెదడుకు ఆక్సిజన్ సరఫరాను పెంచి జ్ఞాపకశక్తిని, మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఈ రసం చిత్తవైకల్యం, అల్జీమర్స్ వంటి జ్ఞాన సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఫ్రీ రాడికల్స్ నుండి రక్షణ: బీట్‌రూట్‌లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ %జ%లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి రక్షణ కల్పిస్తుంది. అలాగే వృద్ధాప్య ప్రభావాలను నియంత్రించి, అకాల వృద్ధాప్యాన్ని నివారించడంలో సహాయపడుతుంది. దీని కారణంగా యవ్వనంగా, ఆరోగ్యంగా, అందంగా కనిపిస్తుంటాము. “రాయలసీమ స్పెషల్ వంకాయ అలసందల పులుసు..ఎలా చేసుకోవాలంటే” చర్మ ఆరోగ్యం బీట్‌రూట్ రసం చర్మానికి మెరుపును ఇస్తుంది. వయసు పెరిగినా.. ఈ రసం చర్మాన్ని యవ్వనంగా ఉంచడానికి సహాయపడుతుంది. వేక్ ఫారెస్ట్ విశ్వవిద్యాలయ పరిశోధకులు చేసిన ఒక అధ్యయనంలో 55 సంవత్సరాలు.. అంతకంటే పైగా వయస్సు గల 26 మంది వ్యక్తులు ప్రతిరోజూ బీట్‌రూట్ రసం తాగడం ద్వారా మెదడు కనెక్టివిటీ మెరుగుపడిందని కనుగొన్నారు. శక్తిని పెంచడం: బీట్‌రూట్ రసం శరీర అలసట, కండరాల బలహీనతను తొలగించి శక్తిని పెంచుతుంది. ఇది కండరాలకు ఆక్సిజన్ ప్రవాహాన్ని మెరుగుపరిచి ఓర్పు పెంచుతుంది. ఈ రసం కాలేయాన్ని డీటాక్స్ చేస్తుంది. బీటాలైన్‌లు, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో ఇది కాలేయం నుండి విషాన్ని తొలగించడం, కొవ్వు కాలేయం నివారించడం, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే బీట్‌రూట్ రసం తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ కలిగి ఉంటుంది. ఇది కడుపును నిండుగా ఉంచుతుంది. ఇది జీవక్రియను పెంచి, బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

# మార్కెట్

## మరింత ఆకర్షణీయంగా..

### వాట్సాప్ స్టేటస్ కోసం నాలుగు సరికొత్త ఫీచర్లు




ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అధిక శాతం మంది ఉపయోగిస్తున్న ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్‌లలో వాట్సాప్ మొదటి స్థానంలో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అధిక శాతం మంది ఉపయోగిస్తున్న ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్‌లలో వాట్సాప్ మొదటి స్థానంలో ఉంది. ఈ యాప్‌ను ప్రస్తుతం ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా నిర్వహిస్తోంది. ఇప్పటికే ఎన్నో ఆకట్టుకునే ఫీచర్లను వాట్సాప్‌లో అందిస్తున్నారు. అనేక కొత్త ఫీచర్లను కూడా అందుబాటులోకి తెస్తున్నారు. ఇప్పటికే స్టేటస్‌కు పాటల్ని జోడించడం, నచ్చిన వ్యక్తులను ‘మెన్షన్’ చేసే సదుపాయం తీసుకొచ్చిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ త్వరలో మరో నాలుగు సరికొత్త స్టేటస్ ఫీచర్లను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ విషయాన్ని మెటా తన అధికారిక బ్లాగ్‌లో ప్రకటించింది. నచ్చిన లేఅవుట్, మోర్ విత్ మ్యూజిక్, ఫొటో స్టిక్కర్స్, యాడ్ యువర్స్.. ఈ నాలుగు స్టేటస్ ఫీచర్లను యూజర్లకు త్వరలో పరిచయం చేయనున్నట్లు వెల్లడించింది. కొత్త ఫీచర్లు ఇవే.. వాట్సాప్ యాప్‌లోనే కొల్లేజ్‌ను సృష్టించే సౌకర్యాన్ని అందిస్తోంది. నచ్చిన లేఅవుట్‌తో కొల్లేజ్‌ను రూపొందించవచ్చు. ఎడిటింగ్ టూల్స్ సాయంతో స్టేటస్‌లను మరింత ఆకర్షణీయంగా తయారు చేసుకోవచ్చు. యూజర్లు గరిష్ఠంగా ఆరు ఫొటోలను ఎంచుకొని, వాటిని వివిధ లేఅవుట్‌లలో కొల్లేజ్‌గా రూపొందించుకోవచ్చు. ఇక రెండోది.. వాట్సప్ స్టేటస్‌లకు మ్యూజిక్ యాడ్ చేసే సదుపాయాన్ని మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ తాజాగా తీసుకొచ్చింది. ఈ ‘మోర్ విత్ మ్యూజిక్’ ఫీచర్‌తో యూజర్లు ఒక పాటను నేరుగా వారి స్టేటస్‌గా పోస్ట్ చేయొచ్చు. ఫొటోలను స్టిక్కర్లుగా మార్చుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. దీని సాయంతో ఫొటోను స్టిక్కర్‌గా మార్చేసి స్టేటస్‌లో పోస్ట్ చేయొచ్చు. మీకు నచ్చిన విధంగా స్టైలింగ్ చేస్తూ ప్రత్యేకతను చాటొచ్చు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌ల్లో ఇప్పటికే విజయవంతమైన ఇంటరాక్టివ్ టూల్ ‘యాడ్ యువర్స్’ ఫీచర్ త్వరలో వాట్సప్‌లోకి వచ్చేస్తోంది. దీనివల్ల యూజర్లు తమ ఫ్రెండ్స్‌ను స్టేటస్ సంభాషణలో చేర్చొచ్చు. ఈ కొత్త ఫీచర్లతో వాట్సప్ స్టేటస్ మరింత ఆకర్షణీయంగా మారనుంది.

# గోల్డ్ లోన్లు తీసుకునేవారికి ఊరట!






### రూ.2 లక్షలలోపు రుణగ్రహీతలకు మినహాయింపునివ్వండి

### ఆర్బీఐ నూతన మార్గదర్శకాలపై ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచన

న్యూఢిల్లీ : బంగారు రుణాలపై రిజర్వుబ్యాంక్ ప్రతిపాదించిన కొత్త మార్గదర్శకాలపై ఆర్థిక మంత్రిత్వ శాఖ పలు సూచనలు చేసింది. బంగారం తాకట్టుపై రూ.2 లక్షల లోపు తీసుకునే రుణ గ్రహీతలకు ఈ మార్గదర్శకాల నుంచి మినహాయింపు నివ్వాలని సూచించింది. సెంట్రల్ బ్యాంక్ రూపొందించిన ఈ మార్గదర్శకాలపై దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు అభ్యంతరాలు వ్యక్తంచేయడంతో చివరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ముఖ్యంగా తమిళనాడుకు చెందిన అన్ని రాజకీయ పార్టీలు ఈ ముసాయిదా మార్గదర్శకాలు చిన్నస్థాయి రుణ గ్రహీతలకు రుణాలు తీసుకోవడం కష్టతరంకానున్నదని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన నేపథ్యంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ సూచన చేసింది. గత నెలలో ఆర్బీఐ పసిడి రుణాలపై ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో పసిడి తనఖా పెట్టుకొని ఇచ్చే రుణ విలువ, ఈ పసిడి విలువలో 75 శాతం కంటే మించరాదని పేర్కొంది. దీనివల్ల చిన్న, సన్నకారు రైతులకు రుణాలు లభించడం కష్టతరంకానున్నదని తమిళనాడు రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యాంక్ జారీ చేసిన ముసాయిదాను ఆర్థిక సేవల విభాగం పరిశీలించింది. చిన్న బంగారు రుణ గ్రహీతల అవసరాలపై ప్రభావం పడకుండా ఉండే కొత్త మార్గదర్శకాలను జారీ చేయాలని ఆర్బీఐకి సూచించింది. ఈ నూతన నిబంధనలు వచ్చే ఏడాది జనవరి 1 నుంచి అమలులోకి రానున్నాయి. గత నెలలో జారీ చేసిన ముసాయిదా మార్గదర్శకాలపై భారీగా అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. దీంతో సెంట్రల్ బ్యాంక్ ప్రత్యేక దృష్టి సారించింది. పలువురు రాజకీయ పార్టీలు, ఆర్థిక విశ్లేషకుల నుంచి అభ్యంతరాలను స్వీకరించిన ఆర్బీఐ..తుది మార్గదర్శకాలను మార్చివేయాలను కుంటున్నది.

## అపోలో 8 వేల కోట్ల పెట్టుబడి

హైదరాబాద్ : ప్రముఖ ఆసుపత్రుల నిర్వహణ సంస్థ అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికిగాను రూ.390 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.254 కోట్లతో పోలిస్తే 54 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.4,944 కోట్ల నుంచి రూ.5,592 కోట్లకు ఎగబాకినట్టు వెల్లడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి రూ.21,794 కోట్ల ఆదాయంపై రూ.1,446 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసుకున్నది. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ చైర్మన్ ప్రతాప్ సీ రెడ్డి మాట్లాడుతూ..వచ్చే ఐదేండ్లలో రూ.8 వేల కోట్ల పెట్టుబడితో మరో 4,300 పడకలను ఏర్పాటు చేయబోతున్నట్లు, దీంట్లో తొలి దశలో 2 వేల పడకల అడ్వాన్స్ స్టేజ్‌లో ఉన్నాయన్నారు. దీంతోపాటు హైదరాబాద్, పుణె, కోల్‌కతా, బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లలో ఏర్పాటు చేస్తున్న కేర్ టచ్‌పాయింట్లు, నూతన ఆసుపత్రులు ఈ ఏడాది అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. రోగులకు ప్రపంచస్థాయి చికిత్స అందించాలనే ఉద్దేశంతో నూతన మెడికట్ పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. మరోవైపు, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.5 ముఖ విలువ కలిగిన ప్రతీ షేరుకు రూ.10 తుది డివిడెండ్‌ను కంపెనీ ప్రకటించింది.

# ఆంధ్రప్రదేశ్

## అనంతపురంలో భారీ సౌర విద్యుత్ ప్రాజెక్ట్

### 400 మెగావాట్ల పవన-సౌర హైబ్రిడ్ పునరుత్పాదకత

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో, బ్రూక్‌ఫీల్డ్, యాక్సిస్ ఎనర్జీల సంయుక్త సంస్థ అయిన ఎవ్రెన్ అభివృద్ధి చేస్తున్న 552 మెగావాట్ పీక్ యుటిలిటీ-స్కేల్ సౌర విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) కాంట్రాక్టును యాక్సిస్ ఎనర్జీ దక్కించుకుంది. రాబోయే 18 నెలల్లో ఈ ప్రాజెక్టును ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇది యాక్సిస్ ఎనర్జీ యొక్క స్వచ్ఛ ఇంధన ప్రాజెక్టుల విస్తరణలో ఒక ముఖ్యమైన భాగంగా నిలవడంతో పాటుగా ఎవ్రెన్‌తో దాని వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ సోలార్ ప్రాజెక్టు 400 మెగావాట్ల పవన-సౌర హైబ్రిడ్ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులో భాగంగా ఉంది. ఇందులో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ( ను అనుసంధానించి, రాష్ట్ర విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానం చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ యొక్క గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను తీర్చటానికి అనుగుణంగా రూపొందించబడిన ఈ ప్రాజెక్ట్, గరిష్ట వినియోగ సమయాల్లో పునరుత్పాదక విద్యుత్‌ను అందిస్తుంది. ఇది గ్రిడ్ విశ్వసనీయతను పెంచుతూ, రాష్ట్ర స్వచ్ఛ ఇంధన లక్ష్యాలకు మద్దతు ఇస్తుంది. ఈ ప్రాజెక్ట్‌లోని 640.5 మెగావాట్ల పవన విద్యుత్ విభాగానికి సంబంధించిన ఈపీసీ పనులను కూడా యాక్సిస్ ఎనర్జీ చేపడుతోంది, ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా యాక్సిస్ ఎనర్జీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మురళీ సూరపనేని మాట్లాడుతూ, "బీబీబీ ప్రాజెక్ట్‌లోని సౌర విద్యుత్ విభాగానికి సంబంధించి ఈపీసీ కాంట్రాక్టును దక్కించుకోవడం యాక్సిస్ ఎనర్జీకి ఒక ముఖ్యమైన మైలురాయి. ఇది ఎవ్రెన్‌తో మా దీర్ఘకాల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ ప్రతిష్ఠాత్మక హైబ్రిడ్ ప్రాజెక్టులో పవన, సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏకకాలంలో అమలు చేయడం ద్వారా సమగ్ర పునరుత్పాదక ఇంధన పరిష్కారాన్ని అందించే అరుదైన అవకాశం మాకు లభించింది. అత్యుత్తమ ఇంజినీరింగ్ నైపుణ్యం, సమర్థవంతమైన కార్యకలాపాల నిర్వహణతో పాటు ప్రపంచస్థాయి ప్రాజెక్టు అమలు సామర్థ్యాలను సమన్వయం చేసి, ఈ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడానికి కట్టుబడి ఉన్నాం. విశ్వసనీయమైన, విస్తరించదగిన, సుస్థిరమైన స్వచ్ఛ ఇంధన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా భారతదేశ ఇంధన పరివర్తనకు మద్దతు ఇవ్వాలనే మా నిరంతర నిబద్ధతను ఈ ప్రాజెక్ట్ ప్రతిబింబిస్తుంది" అని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఎస్పిడీసీఎల్)తో దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పీపీఏలు) మద్దతుగా ఉన్నాయి. పవన, సౌర విద్యుత్ ఉత్పత్తితో పాటు బ్యాటరీ నిల్వ వ్యవస్థను సమగ్రంగా అనుసంధానించడం వల్ల పునరుత్పాదక విద్యుత్‌ను మరింత విశ్వసనీయంగా వినియోగించుకోవచ్చు. అలాగే, విద్యుత్ ఉత్పత్తిలో ఉండే హెచ్చుతగ్గులను నిర్వహించడంతో పాటు, గరిష్ఠ డిమాండ్ సమయంలో విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ఇది దోహదపడుతుంది.

## ఆపత్కాలంలో వెన్నంటి నిలిచిన మిత్రదేశం

### భారత్‌కు నేపాల్ ప్రధాని బాలేన్ షా కృతజ్ఞతలు!

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 2 : నేపాల్‌లో సంభవించిన భయంకర వరద విపత్తు సమయంలో తక్షణమే స్పందించి అండగా నిలిచినందుకు భారత ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి నేపాల్ ప్రధానమంత్రి బాలేన్ షా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నేపాల్ పార్లమెంట్‌లో ప్రసంగించిన ఆయన, ప్రకృతి ప్రకోపంతో దేశం అతలాకుతలమైన కష్టకాలంలో భారత్ నిజమైన ఆపద్బాంధవుడిలా ఆదుకుందని కొనియాడారు. సహాయక చర్యల కోసం ప్రత్యేక రెస్క్యూ బృందాలు, అత్యవసర ఔషధాలు, ఆహార సామగ్రిని సరిహద్దుల గుండా యుద్ధప్రాతిపదికన పంపి వేలాది మంది ప్రాణాలను కాపాడటంలో భారత్ కీలక పాత్ర పోషించిందని ప్రశంసించారు. ఆపదలో నిస్వార్థంగా ఆదుకున్న భారతదేశాన్ని నేపాల్ ప్రజలు ఎన్నటికీ మరచిపోలేరని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. భవిష్యత్తులో భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు, వ్యూహాత్మక బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని ప్రధాని బాలేన్ షా స్పష్టం చేశారు. నేపాల్ చరిత్రలోనే కనివినీ ఎరుగని రీతిలో వచ్చిన ఆకస్మిక వరదలు అపార ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. నదులు ఉప్పొంగి గ్రామాలు తుడిచిపెట్టుకుపోవడంతో సహాయక చర్యలు చేపట్టడం స్థానిక యంత్రాంగానికి పెను సవాలుగా మారింది. ఆ సమయంలో భారత జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాలు), భారత సైన్యానికి చెందిన ప్రత్యేక విమానాలు రంగంలోకి దిగాయి. మారుమూల ప్రాంతాల్లో చిక్కుకుపోయిన బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో భారత బలగాలు విశేష సేవలందించాయని నేపాల్ ప్రధాని సభలో వివరించారు. విపత్తుల నిర్వహణలో రెండు దేశాల పరస్పర సహకారం ఎంతో ప్రాముఖ్యమైనదని బాలేన్ షా ఉద్ఘాటించారు. హిమాలయ పర్వత ప్రాంతాల్లో వాతావరణ మార్పుల ముప్పును ఉమ్మడిగా ఎదుర్కొనేందుకు సరిహద్దు దేశాల మధ్య నిరంతర సమన్వయం అవసరమని సూచించారు. నదుల నీటి ప్రవాహాల పర్యవేక్షణ, ఉపగ్రహ ఆధారిత ముందస్తు హెచ్చరికల వ్యవస్థల ఏర్పాటులో భారత సాంకేతిక నైపుణ్యం నేపాల్‌కు ఎంతగానో దోహదపడుతుందని ఆయన తెలిపారు. కేవలం సహాయక చర్యలకే కాకుండా, త్వరలో చేపట్టబోయే పునర్నిర్మాణ పనుల్లో కూడా భారత్ సహకారాన్ని కోరతామని నేపాల్ ప్రధాని పేర్కొన్నారు. వాణిజ్యం, కనెక్టివిటీ, సరిహద్దు మౌలిక సదుపాయాలు, జలవిద్యుత్ రంగాల్లో రెండు దేశాల మధ్య బంధాన్ని సరికొత్త స్థాయికి విస్తరించాలని పిలుపునిచ్చారు. ప్రాంతీయ శాంతి, ఇరు దేశాల ప్రజల శ్రేయస్సు కోసం ప్రధాని మోదీతో కలిసి పనిచేయడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని బాలేన్ షా పునరుద్ఘాటించారు.

## మోదీ అనుకుంటే ప్రపంచపటం నుంచి పాక్‌ను తుడిచేయగలరు

మహారాష్ట్ర,సెప్టెంబర్ 2 : షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు గ్రూప్ ఫొటో నుంచి భారత ప్రధాని మోదీ చిత్రాన్ని పాకిస్థాన్ ప్రధాని కార్యాలయం ఎడిట్ చేసి తొలగించడంపై మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కార్యాలయం చేసిన ఈ చిల్లర చేష్టలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఏక్ నాథ్ షిండే... పాకిస్థాన్ చేసిన పని అత్యంత దురదృష్టకరమని మండిపడ్డారు. వారు ఫొటో నుంచి మాత్రమే మోదీ చిత్రాన్ని తొలగించగలరని... కానీ మోదీ అనుకుంటే ప్రపంచపటం నుంచి పాకిస్థాన్‌ను లేకుండా చేయగలరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. గతంలో పహల్గామ్‌లో ఉగ్రవాదులు ఘోరానికి ఒడిగట్టినప్పుడు, మోదీ నాయకత్వంలో మన భారత సాయుధ బలగాలు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను, 11 ఎయిర్‌బేస్ క్యాంపులను ధ్వంసం చేసి వారిని మోకాళ్లపై నిలబెట్టాయని గుర్తుచేశారు. ఇటువంటి చవకబారు ట్రిక్కులతో భారత్‌తో కానీ, ప్రధాని మోదీతో కానీ ఆడుకోవాలని చూడవద్దని పాకిస్థాన్‌కు ఆయన హితవు పలికారు. కేవలం ఫొటో నుంచి మోదీని కట్ చేసినంత మాత్రాన దేశంలోనూ, అంతర్జాతీయ వేదికలపైనా ఆయనకు ఉన్న గుర్తింపు, స్థాయి ఎంతమాత్రం తగ్గబోవని ఏక్ నాథ్ షిండే స్పష్టం చేశారు.

# అనకాపల్లి మరో రంగారెడ్డి అవుతుంది..

### రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామన్న హామీని నెరవేర్చాం

### సింహాచలం, అరసవల్లికి నీటిని తరలిస్తాం

### ఉత్తరాంధ్రను ఉన్నతాంధ్రగా మార్చడమే లక్ష్యం

### అనకాపల్లి బహిరంగ సభలో సిఎం చంద్రబాబు



అనకాపల్లి,సెప్టెంబర్ 2 : ఉత్తరాంధ్ర దశాబ్దాల కలను సాకారం చేస్తూ, పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు అనకాపల్లి గడ్డపై అడుగుపెట్టాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం సాధించిన ఈ చారిత్రక ఘట్టానికి గుర్తుగా అనకాపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామని, దాని ఫలితమే ఈ జలయజ్ఞమని అన్నారు.గత ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని, ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించారని చంద్రబాబు గుర్తుచేశారు. "ఆ దీవెనల ఫలితమే నేడు అనకాపల్లికి గోదావరమ్మను తీసుకురావడం. మొన్న వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కృష్ణమ్మను మార్కాపురానికి తరలించాం. ఈరోజు పోలవరం ఎడమ కాలవ ద్వారా గోదావరిని అనకాపల్లికి తీసుకొచ్చాం. ఇది ఒక చారిత్రక ఘట్టం" అని ఆయన అన్నారు. హెలికాప్టర్‌లో వస్తున్నప్పుడు తూర్పు కనుమలు, అడవులు, వాగులను దాటుకుని తరలివస్తున్న గోదావరి జలాలను చూసి ఎంతో సంతృప్తి కలిగిందని తెలిపారు. "అనకాపల్లి బెల్లం ఎంత తీయగా ఉంటుందో, ఈ రోజు అంతే తీయగా ఎప్పటికీ గుర్తుండిపోతుంది" అని సీఎం వ్యాఖ్యానించారు. ఈ జల ప్రవాహం ఇక్కడితో ఆగదని, వచ్చే ఏడాది సింహాద్రి అప్పన్న చెంతకు, ఆ తర్వాత అరసవల్లి సూర్యనారాయణ స్వామి పాదాల చెంతకు గోదావరి జలాలను తీసుకెళ్లి వంశధార నదికి అనుసంధానం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "గలగల గోదావరి, బిరబిరా కృష్ణమ్మ అని పాటల్లో విన్నాం. ఇప్పుడు దానిని నిజం చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంది. ఈ జల విజయం ప్రజల విజయం," అని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ఈ ప్రాజెక్టును అనుసంధానించి 12 ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రూ. 3,200 కోట్లు ఖర్చు చేస్తామని, 2028 నాటికి వాటిని జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "2019 నాటికి మేము పోలవరం పనులను 72% పూర్తి చేశాం. కానీ తర్వాత వచ్చిన గడ్డలి పార్టీ నిర్లక్ష్యంతో డయాఫ్రం వాల్ కొట్టుకుపోయి ప్రాజెక్టు గోదావరి పాలయ్యే పరిస్థితికి వచ్చింది. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు రూ. 500 కోట్లు కూడా ఖర్చు పెట్టని ఆ నాయకుడు, తన నివాసం కోసం రుషికొండలో ప్యాలెస్‌కు రూ. 500 కోట్లు ఖర్చు పెట్టారు. ఆ డబ్బుతో నాలుగైదు ప్రాజెక్టులు పూర్తయ్యేవి" అని ఆయన ఆరోపించారు. విశాఖకు డేటా సెంటర్ వస్తే నీరు, విద్యుత్ కొరత వస్తుందని ఇప్పుడు పేటీఎం బ్యాచ్‌తో ప్రచారం చేయిస్తున్నారని, కానీ ఐదు డేటా సెంటర్లకు అవసరమైన దానికంటే వందల రెట్లు ఎక్కువ నీటిని ఇచ్చే శక్తి తమకుందని స్పష్టం చేశారు. భోగాపురం, వెలిగొండలాగే ఈ ప్రాజెక్టు క్రెడిట్‌ను కూడా దొంగిలించేందుకు గత పాలకులు ప్రయత్నిస్తారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సాగునీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు. జలం ఉంటేనే జీవం, జీవితం," అని చంద్రబాబు అన్నారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా మొత్తం 4 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు అందుతుందని, పరిశ్రమలకు 23 టీఎంసీల నీటిని కేటాయిస్తామని వివరించారు. అదానీ డేటా సెంటర్, ఆర్సెలార్ మిత్తల్, గ్రీన్ హైడ్రోజన్, సెమీ కండక్టర్, ఫార్మా వంటి పరిశ్రమలతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయని అన్నారు. "ఒకప్పుడు హైదరాబాద్ పక్కన రంగారెడ్డి ఎలా అభివృద్ధి చెందిందో, రేపు అనకాపల్లి మరో రంగారెడ్డి అవుతుంది. ఉత్తరాంధ్ర నుండి వలసలు పోవడం కాదు, ఉత్తరాంధ్రకే వలసలు వస్తారు. ఉత్తరాంధ్ర ఉత్తమాంధ్రగా, ఉన్నతాంధ్రగా మారుతుంది. ఇది ఖాయం, రాసిపెట్టుకోండి" అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పట్టిసీమ, పురుషోత్తపట్నం ద్వారా నదుల అనుసంధానం చేశానని, ఇప్పుడు అనకాపల్లికి నీరు తెచ్చానని, రాబోయే మూడేళ్లలో రూ. 35,000 కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. "పాలకులం కాదు, మీకు సేవకులం. పదవి అంటే పెత్తనం కాదు, జవాబుదారితనం. మాకు అహంకారం లేదు, అంకితభావం ఉంది" అని అన్నారు. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర విజన్ 2047'తో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెడదామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఉబర్‌లో 3,300 మంది ఉద్యోగుల తొలగింపు

### కంపెనీ పునర్వ్యవస్థీకరణే కారణమన్న సీఈవో

### 30 వేలకు పడిపోనున్న ఉద్యోగుల సంఖ్య

న్యూఢిల్లీ : ప్రముఖ అంతర్జాతీయ క్యాబ్ సేవల దిగ్గజం 'ఉబర్ టెక్నాలజీస్' తన ఉద్యోగులకు భారీ షాక్ ఇచ్చింది. సంస్థ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా సుమారు 3,300 మంది సిబ్బందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇది కంపెనీ మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 10 శాతానికి సమానం. ఈ మేరకు సంస్థ సీఈవో దారా ఖోస్రోషాహి ఉద్యోగులకు ఈ-మెయిల్ ద్వారా అధికారిక సమాచారం అందించారు. సంస్థలో నిర్వహణ స్థాయిలను తగ్గించి, పనితీరును మరింత మెరుగుపరిచేందుకు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సీఈవో వెల్లడించారు. ఇటీవలి కాలంలో అనవసరమైన విభాగాలు, అదనపు మేనేజ్‌మెంట్ స్థాయిలు పెరిగాయని, ప్రస్తుత పరిస్థితుల్లో వాటి అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. రైడ్ షేరింగ్, డెలివరీ, రోబోట్యాక్సీ వంటి కీలక వ్యాపార విభాగాల్లో పెట్టుబడులను సమీక్షించనున్నట్లు వివరించారు. ఈ లేఆఫ్‌ల ప్రభావం 20 శాతం మంది మేనేజర్లతో పాటు, ఇతర స్థాయిల సిబ్బందిపై కూడా ఉంటుందని కంపెనీ పేర్కొంది. ఉద్యోగుల తొలగింపుతో పాటు, ఉబర్ తన రిమోట్ వర్క్ విధానానికి దాదాపు స్వస్తి పలికింది. భవిష్యత్తులో కేవలం ఒక శాతం మంది ఉద్యోగులకు మాత్రమే ఇంటి నుండి పనిచేసే అనుమతి ఉంటుందని, మిగిలిన వారంతా తప్పనిసరిగా కార్యాలయాల నుంచే విధులు నిర్వహించాలని ఆదేశించింది. ఈ లేఆఫ్‌ల అనంతరం ఉబర్ మొత్తం ఉద్యోగుల సంఖ్య 30 వేలకు పరిమితం కానుంది. తద్వారా సంస్థ సిబ్బంది సంఖ్య తిరిగి 2021 నాటి స్థాయికి చేరుకోనుంది.

## 373 పాయింట్లు పతనమైన సెన్సెక్స్

### 141.35 పాయింట్లు తగ్గిన నిఫ్టీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 2 : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లోనూ నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం, బాండ్ ఈల్డ్స్ ఎగబాకడంతో ద్రవ్యోల్బణంపై ఆందోళనలు పెరిగాయి. దీంతో ఇన్వెస్టర్లలో రిస్క్ తీసుకునే ఆసక్తి తగ్గింది. బుధవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 373.93 పాయింట్లు నష్టపోయి 76,570.35 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 141.35 పాయింట్లు తగ్గి 23,914.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 24,000 స్థాయి కంటే దిగువన ఉన్నంతకాలం మార్కెట్‌లో బేరిష్ (అమ్మకాల ఒత్తిడి) ధోరణి కొనసాగే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ధరలు పెరిగినప్పుడు షేర్లను విక్రయించే 'సెల్ ఆన్ రైజ్' వ్యూహం అనుకూలంగా ఉండొచ్చని పేర్కొన్నారు. నిఫ్టీ మరింత పడితే 23,700-23,730 స్థాయికి చేరే అవకాశం ఉందని ఓ విశ్లేషకుడు అంచనా వేశారు. క్రూడాయిల్ ధరలు పెరగడం వల్ల ద్రవ్యోల్బణం మళ్లీ పెరిగే అవకాశం ఉందన్న ఆందోళన మార్కెట్‌పై ప్రభావం చూపింది. కంపెనీల ఉత్పత్తి వ్యయాలు పెరిగే అవకాశాలు కూడా ఇన్వెస్టర్లను అప్రమత్తంగా మార్చాయి. మరోవైపు బాండ్ ఈల్డ్స్ పెరగడంతో ఈక్విటీలతో పోలిస్తే బాండ్లపై ఆసక్తి పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. నిఫ్టీలో ఐషర్ మోటార్స్, విప్రో ఇండియా, బజాజ్ ఆటో షేర్లు ఎక్కువగా నష్టపోయిన వాటిలో నిలిచాయి. ఆటో రంగం అత్యధికంగా దెబ్బతింది. నిఫ్టీ ఆటో సూచీ 2 శాతానికి పైగా పడిపోయింది. నిఫ్టీ ఐటీ, నిఫ్టీ మీడియా సూచీలు కూడా బలహీనంగా ముగిశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.53 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.33 శాతం నష్టపోయాయి. అయితే నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ మార్కెట్ ట్రెండ్‌కు భిన్నంగా మెరుగ్గా రాణించింది. అధిక చమురు ధరలు, పెరుగుతున్న బాండ్ ఈల్డ్స్ వల్ల ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావాన్ని ఇన్వెస్టర్లు అంచనా వేస్తున్నారని మార్కెట్ నిపుణులు తెలిపారు. దీంతో సమీప కాలంలో మార్కెట్‌లో అప్రమత్తమైన ధోరణి కొనసాగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## చంద్రబాబు విజన్ తో ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు

### రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

అనకాపల్లి,సెప్టెంబర్ 2 : ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కలను సాకారం చేస్తూ గోదావరి జలాలు ఈ ప్రాంతాన్ని తాకాయని, ఇది ముఖ్యమంత్రి, అపర భగీరథుడు చంద్రబాబు దార్శనికత వల్లే సాధ్యమైందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కొనియాడారు. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్రకు నీరు చేరడం రాష్ట్ర జలవనరుల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని ఆయన అభివర్ణించారు. బుధవారం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వద్ద సీఎం చంద్రబాబు గోదావరి జలాలకు హారతి పట్టడం తెలిసిందే. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నిమ్మల రామానాయుడు మాట్లాడారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కాకముందే, పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా ఉత్తరాంధ్రకు నీరందించాలన్న చంద్రబాబు ముందుచూపు వల్లే ఈరోజు ఈ ప్రాంత ప్రజల దాహం తీరుతోందని మంత్రి అన్నారు. "2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, 2026 నాటికి లెఫ్ట్ మెయిన్ కెనాల్ పూర్తి చేస్తామని మాట ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం గడువులోగా పూర్తి చేసి ఈ ప్రాంతానికి గోదావరి జలాలను తీసుకొచ్చాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ రెండేళ్ల కాలంలోనే ఏలేరు, పంప, తాండవ, శారద, వరాహ వంటి ఐదు ప్రధాన నదులను, తొమ్మిది జాతీయ రహదారులను దాటుతూ కెనాల్ నిర్మాణంలో ఉన్న క్లిష్టమైన పనులను పూర్తి చేశామని తెలిపారు. కొమ్మరిలోవ వద్ద 100 మీటర్ల లోతైన కొండను తవ్వి కాలువను తీసుకురావడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంపై మంత్రి నిమ్మల తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మంచి చేసే కూటమి ప్రభుత్వానికి, రాష్ట్రాన్ని ముంచేసిన "గొడ్డలి పార్టీ"కి మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించాలని కోరుతూ మూడు కీలక విషయాలను ప్రస్తావించారు. "మొదటిది, గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం లెఫ్ట్ మెయిన్ కెనాల్‌పై కనీసం ఒక్క తట్ట మట్టి పని చేయలేదు, అరబస్తా సిమెంట్ వాడలేదు, ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. అలాంటి పార్టీకి ఉత్తరాంధ్ర గురించి మాట్లాడే హక్కు లేదు" అని ఆరోపించారు. "రెండోది, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ అసెంబ్లీలో పట్టిసీమను 'వట్టిసీమ' అని, పురుషోత్తపట్నం పనికిరాదని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే ఆ పంపులను పీకేస్తానని హెచ్చరించారు. కానీ ఈరోజు అవే పట్టిసీమ పంపులు కృష్ణా డెల్టా ఆయకట్టును ఆదుకుంటున్నాయి. సూపర్ ఎల్ నినో సంవత్సరంలో కూడా 32 టీఎంసీల నీటిని అందించాం. అదేవిధంగా, ఆయన పీకేస్తానన్న పురుషోత్తపట్నం లిఫ్ట్ ద్వారానే నేడు ఉత్తరాంధ్రకు నీళ్లు వస్తున్నాయి. ఇది చంద్రబాబు ముందుచూపునకు, గొడ్డలి పార్టీ విధ్వంసకర పాలనకు మధ్య ఉన్న తేడా" అని మంత్రి విమర్శించారు. "మూడవది, 2019 నాటికి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తి చేశారు. ఆయన అధికారంలో కొనసాగి ఉంటే 2021కే ప్రాజెక్ట్ పూర్తయ్యేది. కానీ వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం, డయాఫ్రం వాల్ ధ్వంసం వంటి చర్యల వల్ల ప్రాజెక్టును నాశనం చేశారు.

## నదుల అనపుసంధానమే అంతిమ లక్ష్యం

### ప్రతి ఎకరాకు నీళ్ళిచ్చి తెలుగుతల్లి రుణం తీర్చుకుంటా

### ముఖయమంత్రి చంద్రబాబు వెల్లడి

అనకాపల్లి,సెప్టెంబర్ 2 : ఏపీలో అన్ని నదులను అనుసంధానం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చి తెలుగుతల్లి రుణం తీర్చుకుంటామని పేర్కొన్నారు. బుధవారం ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను విడుదల చేసి సీఎం జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఉత్తరాంధ్రకు గోదారమ్మను తీసుకువచ్చామని తెలిపారు. నదులు, వాగులు, వంకలు దాటుకుని గోదారమ్మ వచ్చిందని ప్రస్తావించారు. వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా కృష్ణమ్మను తరలించి.. కరువు పీడిత మార్కాపురానికి నీళ్లిచ్చామని ఉద్ఘాటించారు. నల్లమల కొండలను చీల్చుకుని కృష్ణమ్మ వచ్చిందని అన్నారు. ఎన్నో సమస్యలను అధిగమించి గోదావరి జలాలు తీసుకువచ్చామని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ కోసం రూ.4 వేల కోట్ల ఖర్చు చేశామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రం సుభిక్షంగా మారేలా చేస్తామని తెలిపారు. ఈ జల విజయం.. ప్రజల విజయమని చెప్పుకొచ్చారు. ఆధునిక దేవాలయాలు.. సాగునీటి ప్రాజెక్టులు అని అభివర్ణించారు. నీరు ఉంటేనే భద్రత, భవిష్యత్తుపై ఓ భరోసా కల్పిస్తుందని తెలిపారు. నీరు ఉంటేనే పరిశ్రమలు.. తద్వారా ఉపాధి అవకాశాలు వస్తాయని వివరించారు. 2014లో తాము అధికారంలోకి వచ్చాక పోలవరంపై దృష్టిపెట్టామని అన్నారు. 2019 నాటికి 72 శాతం పోలవరం పనులు పూర్తిచేశామని స్పష్టం చేశారు. ప్రతి సోమవారం.. పోలవరాన్ని పర్యవేక్షించేలా మార్చామని వెల్లడించారు. 2019లో గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చిందని.. పోలవరానికి శాపమైందని ఆవేదన వ్యక్తం చేశారు. గొడ్డలి పార్టీ నిర్లక్ష్యం వల్ల డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని ధ్వజమెత్తారు. పోలవరం నిర్వాసితులకు గొడ్డలి పార్టీ పైసా కూడా ఇవ్వలేదని సీఎం చంద్రబాబు ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. పోలవరానికి శాపవిముక్త కలిగిందని వ్యాఖ్యానించారు. 2028 నాటికి మొత్తం 12 ప్రాజెక్టులు పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చాయని ఉద్ఘాటించారు. ఉత్తరాంధ్రకు ఎన్నో పరిశ్రమలు తీసుకువస్తున్నామని వివరించారు. ఉత్తరాంధ్రకు కంపెనీలు వస్తుంటే.. గొడ్డలి పార్టీకి అసూయగా ఉందని దుయ్యబట్టారు. భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వస్తారని అన్నారు. ఇకపై ఉత్తరాంధ్ర.. ఉత్తమ ఆంధ్రగా మారుతుందని నొక్కిచెప్పారు. పారిశ్రామికంగా అనకాపల్లి అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా అభివృద్ధి చేస్తామని అభిప్రాయపడ్డారు. వైసీపీ హయాంలో ఉత్తరాంధ్ర వణికిపోయిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గొడ్డలి పార్టీ హయాంలో ఎక్కడచూసినా అరాచకాలేనని సీఎం చంద్రబాబు అన్నారు. ఉత్తరంధ్ర ప్రాజెక్టలకు రూ.500 కోట్లు కూడా ఖర్చు చేయలేదు.. కానీ ఆ నాయకుడి విలాసాలకు రుషికొండపై రూ.500 కోట్లతో భవనం కట్టారని ధ్వజమెత్తారు. మూడు రాజధానులు అంటూ మాయమాటలు చెప్పారని ఆగ్రహించారు. ఇప్పుడు మావిగన్ అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. విధ్వంసమే వైసీపీ విధానమని ఎద్దేవా చేశారు. గొడ్డలి పార్టీ అన్నింటిలోనూ క్రెడిట్ చోరీకి యత్నిస్తోందని ధ్వజమెత్తారు. తాము పోలవరం పూర్తిచేస్తే.. తామే కట్టామంటారేమో? అని వ్యంగ్యంగా మాట్లాడారు. అమరావతి నిర్మాణం పూర్తయితే.. తమ ఘనతే అంటారేమో? అని ఎద్దేవా చేశారు. వైసీపీ ఫేక్ రాజకీయం అలాగే ఉంటుందని సీఎం చంద్రబాబు సెటైర్లు గుప్పించారు.




## యాక్సిడెంట్ అయ్యింది.. కోలుకుంటున్నా

### ఇన్స్టాలో పోస్ట్ పెట్టిన నటి రష్మిక మందన్నా

సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే...నటి రష్మిక మందన్నా ఈ మధ్య ఎక్కువగా కనిపించడం లేదు. ఆమెపై ఎలాంటి వార్తలు వినిపించలేదు. ఈక్రమంలో తాజాగా రష్మిక మంధన్నానే ముందుకు వచ్చి అసలు విషయాన్ని వెల్లడించింది. గత నెల రోజులుగా నేను యాక్టివ్‌గా లేను. గత నెలలో నాకు యాక్సిడెంట్ అయ్యింది ఇప్పుడు కోలుకున్నాను అంటూ తన ఇన్స్టాలో పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం వైద్యుల సూచన మేరకు ఇంట్లోనే ఉంటున్నానని, త్వరలోనే మళ్లీ షూటింగ్స్ కు హాజరవుతానని రష్మిక తెలిపింది. అంతేకగాక జీవితం చాలా విలువైనది. జాగ్రత్తగా ఉండండి. రేపనేది ఉంటుందో లేదో తెలీదు. హ్యాపీగా జీవించండిస అంటూ తన పోస్ట్‌లో రాసుకొచ్చింది. ఇప్పుడీ పోస్టు సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతుంది. ఇదిలాఉండగా అసలు ప్రమాదం ఎలా జరగింది, షూటింగ్‌లో అయిందా లేక ట్రావెలింగ్‌లో ఏమైనా అయిందా అనే విషయాన్ని చెప్పలేదు. రష్మిక స్పీడుగా కోలుకోవాలని ఆమె అభిమానులు ప్రార్దిస్తున్నారు. ఇక రష్మిక నటించిన పుష్ప2, కుబేర సినిమాలు ఈ డిసెంబర్‌లో విడుదలవనుండగా సల్మాన్‌ఖాన్‌తో చేస్తున్న బాలీవుడ్ చిత్రం సికిందర్ వచ్చే సంవత్సరం రంజాన్‌కు రిలీజ్ కానుంది. ఇవిగాక రెయిన్ బో, ది గర్ల్‌ఫ్రెండ్ అనే రెండు తెలుగులో చిత్రాల్లో ప్రస్తుతం రష్మిక నటిస్తోంది.



## కృష్ణదేవరాయలుగా కిచ్చా సుదీప్

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఆయన నటిస్తున్న తాజా చారిత్రాత్మక చిత్రం 'దేవరాయ'టైటిల్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో సుదీప్ ప్రసిద్ధ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల పాత్రలో కనిపించనున్నారు. 'కన్నడ రాజ్య రామ రమణ.. మూడు రాయరా గండ.. ఆంధ్ర భోజ.. శ్రీకృష్ణదేవ రాయ' అనే పవర్‌ఫుల్ బిరుదులతో ఈ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో సుదీప్ కిచ్చా 'దేవరాయ'గా వెండితెరపై అలరించనున్నారు. ఈ పాన్-ఇండియా మూవీని అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తుండగా, సినిమాను 2027 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సుదీప్ పుట్టినరోజు కానుకగా విడుదలైన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు.

## ఓటిటిలోకి పళ్ల బురుసు

సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం పళ్ళబురుసు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు పరిమితమైంది. ఇప్పుడీ సినిమా నెలరోజుల్లోపే సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఉదయ్ చౌహాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలంగాణ గ్రామీణ కథగా రూపొందింది. కథేంటంటే..: తెలంగాణలోని ఓ పల్లెటూరిలో ఉండే ఒంటరి వృద్ధుడు శంభు (సుధాకర్ రెడ్డి). పంటినొప్పితో ఆస్పత్రికి వెళ్లగా.. డాక్టర్ చికిత్స చేసి, కొన్ని మందులు రాసిస్తుంది. అలాగే పళ్ళు నొప్పి రాకుండా ఉండేందుకు వేపపుల్లతో కాకుండా టూత్ బ్రష్ వాడాలని చెబుతుంది. దీంతో ఆ పళ్ళ బురుసు (టూత్ బ్రష్) కొనిమ్మని తన కొడుకు తిరుపతి (మురళీధర్ గౌడ్)ని అడుగుతాడు. కానీ, ఆ కొడుకు వ్యక్తిగత సమస్యల్లో పడి తన తండ్రి మాటని నిర్లక్ష్యం చేస్తాడు. అది శంభుకి కోపాన్ని తెప్పిస్తుంది. సరిగ్గా అదే సమయంలో అతని కొడుకు తనని ఆహ్వానించకుండా మనవరాలి పెళ్లి జరిపించడంతో అవమాన భారంతో రగిలిపోతాడు. దీంతో పళ్ళ బురుసు కొనివ్వలేదన్న సాకుతో కొడుకుపై కేసు పెట్టేందుకు పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతాడు శంభు. ఇక అక్కడి నుంచి ఆ వివాదం జిల్లా కోర్టుకు చేరుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనేది కథ.






## రజనీ అభిమానులకు పండగ

అక్టోబర్ 15న జైలర్-2 విడుదల సూర్ స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'జైలర్ 2'. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా 'జైలర్' సాధించిన ఘన విజయం తర్వాత సీక్వెల్‌పై అంచనాలు మరింత పెరిగాయి. అయితే గత కొద్ది రోజులుగా సినిమా విడుదలపై సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. 'జైలర్ 2'కు సంబంధించి ఇటీవల చిత్రబృందం నుంచి పెద్దగా ప్రమోషనల్ అప్‌డేట్స్ రావడం లేదు. దీంతో సినిమా అనుకున్న తేదీకి విడుదల కాకపో వచ్చనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగింది. రిలీజ్ డేట్ మారే అవకాశం ఉందంటూ అభిమానుల్లో కూడా కొంత గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చి ఈ ప్రచారానికి చెక్ పెట్టారు. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారమే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. 2026 అక్టోబర్ 15న 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని చిత్రబృందం మరోసారి స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో సినిమా వాయిదా పడుతుందనే వార్తలకు తెరపడినట్లైంది. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రావడంతో రజినీకాంత్ అభిమానుల్లో సందడి మొదలైంది. దసరా సీజన్‌కు దగ్గరగా ఈ సినిమా థియేటర్లలోకి వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్‌పై ట్రేడ్ వర్గాల్లోనూ అంచనా మొదలైంది. ఇప్పటికే 'జైలర్ 2' నుంచి విడుదలైన 'అలా బొలేలో' పాటకు మంచి స్పందన వచ్చింది. రజినీకాంత్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా పాటను రూపొందించడంతో అభిమానుల్లో ఉత్సాహం పెరిగింది.



## సంకల్ప సాధకుడు పవన్

### తమ్ముడికి అన్న చిరు బర్త్‌డే విషెస్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి ఆయనకు సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కల్యాణ్‌ను 'సంకల్ప సాధకుడు' అంటూ సంబోధిస్తూ చిరంజీవి రాసిన భావోద్వేగ లేఖ నెట్టింట ప్రస్తుతం వైరల్‌గా మారింది. తమ్ముడు పవన్‌లో చిన్నప్పటి నుంచే నిబద్ధత, ప్రజలకు మంచి చేయాలనే తపన తాను చూస్తున్నానని చిరంజీవి పేర్కొన్నారు. కుటుంబంపై ఎంత ప్రేమ చూపిస్తారో, తనను నమ్మిన ప్రజల పట్ల కూడా పవన్ అంతే వాత్సల్యం చూపుతారని కొనియాడారు. ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాల అభివృద్ధి, గిరిజన ప్రాంతాల అభ్యున్నతి, పర్యావరణ పరిరక్షణ కోసం పవన్ అంకితభావంతో పనిచేస్తున్న తీరు తనలో ఎంతో గర్వాన్ని కలిగిస్తోందని చిరు తెలిపారు. పిఠాపురం ప్రజలకు ఒక ప్రజాప్రతినిధిలా కాకుండా కుటుంబ సభ్యుడిగా అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. పవన్ కల్యాణ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ, ప్రజలందరూ మెచ్చే నాయకుడిగా తన లక్ష్యాలను సాధించాలని శ్రీ ఆంజనేయ స్వామిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొంటూ 'ఇట్లు మీ అన్నయ్య చిరంజీవి' అంటూ ఆప్యాయంగా బర్త్‌డే విషెస్ అందజేశారు.



## సల్మాన్ సికిందర్‌లో కాజల్ అగర్వాల్

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ 'సికందర్'. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తెలిసిందే. తాజాగా ఈ మూవీలో మరో భామ కూడా చేరిపోయింది. ఇంతకీ ఎవరా బ్యూటీ అనుకుంటున్నారా..? టాలీవుడ్ కలువ కండ్ల సుందరి కాజల్ అగర్వాల్ మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నట్టు వచ్చిన వార్తలు నిజమయ్యాయి. సికిందర్ టీంలోకి కాజల్‌కు స్వాగతం పలుకుతూ.. సెట్స్‌లో జాయిన్ అయిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. మరి మురుగదాస్ ఈ ఇద్దరు భామలను ఎలాంటి పాత్రల్లో చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో సికిందర్ ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ సమాచారం. ఓ వైపు ఎమోషన్స్‌ను హైలెట్ చేస్తూనే.. మరోవైపు హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌తో సికిందర్ సాగనుందట. ఈ చిత్రంలో పాపులర్ యాక్టర్ సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.

Printed, Published & Owned by Dr. JBL, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S), RNI NO. APTEL/2006/19056